Vol I
No 1

23rd March, 1967
(Thursday)
2nd Chaitra, 1889 S. E

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

CONTENTS

PAGES.

Point of Order:

re: Governor's Address. 97

Condolence Motions:

re: Demise of Sri G. Venkata Reddi Naidu, former M.L.A. (adopted). . 111

re: Demise of Sri Parvatha Gurraju former M.L.A., (adopted.) .. 115

Announcements:

re: Panel of Chairman. . 118

re: Programme of Election to the post of Deputy Speaker. .. 118

re: Time limit for the receipt of amendments to the Motion of Thanks on the Governor's Address. .. 118

Papers laid on the Table:

Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Ordinance, 1967. .. 118

Business of the House. .. 118

Motion on Address by by the Governor: (Discussion-not concluded). .. 119

Vote on Account (Budget) for the year, 1967-68. (Presentation.) .. 128

Motion on Address by the Governor: (Discussion not concluded.) .. 135

Appendix 171

PRINTED BY DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, AT GOVERNMENT TELUGU PRESS, AMBERPET, HYDERABAD-13.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Third day of the First Session of
The Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 23rd March, 1967.

The House met at Half-Past Eight of the Clock.

[Mr. Speaker in the Chair]

POINT OF ORDER

re : GOVERNOR'S ADDRESS

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):—అధ్యక్షా, నేనొక పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేయబోతున్నాను. ఇప్పుడు సెషన్ కమెన్స్ కాలేదు గనుక అసెంబ్లీ సమావేశం కావడానికి వీలులేదని నా పాయింట్. అసెంబ్లీ సమావేశం ఎప్పుడు ప్రారంభం అవుతుందంటే-గవర్నరుగారి అడ్రెస్‌తో ప్రారంభం అవుతుంది. గవర్నరుగారి అడ్రెసు మొన్ననే యిచ్చారు. అంతేగాక, గవర్నరుగారు అడ్రెసు స్వయంగా యివ్వలేదు. గవర్నరుగారు తమ అడ్రెసు పంపిస్తే తాము చదివారు. ఈ విషయం తాము జాగ్రత్తగా గమనించాలి. వారు గనుక ఏదయినా మెసేజ్ పంపితే తమరు చదవవచ్చు. కాని గవర్నరు గారి స్పీచ్, వారే యివ్వవలసివుండగా, తమరు చదవడం ప్రొపైటీ కాదు. వారు కోరడానికికూడా అధికారం లేదు. అందుకు సంబంధించిన వేరే రూలింగ్ కూడా తమకు చదివి వినిపించడానికి నావద్ద సిద్ధంగా వున్నది.

Mr. Speaker :—The hon. Member may raise the point when the motion of thanks to the Address by Governor is moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: —అది నిజమే. , కాని యిందులో ఒక చిక్కు వున్నది. అసలు సెషన్ ప్రారంభం అయితేకదా ఆ పాయింట్ వచ్చేది.

Mr. Speaker:—The session has already begun. Once the Governor has summoned the House the session has already begun. Even oaths have been taken.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అయితే గవర్నరుగారు ప్రసంగంపై అభినందన తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు అబ్జెక్టు చేయవచ్చునా ?

Mr. Speaker:—When the motion is moved the point of order may be raised. The point raised is that since there is no valid address by the Governor, it does not amount to an address by the Governor, and so the question of Motion of Thanks does not arise. Is that correct ?

ముఖ్యమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి):—నా సబ్మిషన్ ఏమంటే—ఆ రోజున వావిలాల గోపాలకృష్ణయ్యగారు లేవనెత్తారు, ఇప్పుడసలు ఏ రూలింగ్ వున్నా వుండకపోయినా, అప్పుడు ఈ పాయింట్ రైజ్ చేయడం జరిగింది. దానిపై తమరు రూలింగ్ యివ్వడమూ జరిగింది-అది రూలింగ్ కానివ్వండి, మరొకటి కానివ్వండి,—కాబట్టి మళ్ళీ కొత్తగా అదే పాయింట్ రైజ్ చేయవచ్చునా అని నేను అడుగుతున్నాను.

Mr. Speaker:—Let us see afterwards.

శ్రీ టి. నాగిరెడ్డి (అనంతపురం):—అధ్యక్షా, ఒక చిన్న విషయం. వారు చెప్పిన పాయింట్ సక్రమమైనది కాదని నేను మొన్న మాట్లాడేటప్పుడు చెప్పాను. ఎందుకంటే—గవర్నరుగారి ఉపన్యాసం సందర్భంలో రూలింగ్ యివ్వడానికి ఎవరికీ వీలులేదనే విషయాన్ని నేను చరిత్రరూపేణా మీ ముందు పెట్టాను. 1952 లో ప్రకాశం పంతులుగారు గవర్నరు అడ్రెసు సందర్భంలో యింటర్‌వీన్ అయినప్పుడు అక్కడ వున్న స్పీకర్‌గాని, ఛైర్మన్‌గాని, లేక గవర్నరుగాని యింటర్‌వీన్ కావడానికి వీలులేని పరిస్థితి వుండబట్టే వారు యింటర్‌వీన్ కాలేదు. అప్పుడు ప్రకాశం పంతులుగారి నాయకత్వంక్రింద వున్న మేమంతా వాకౌట్ చేసిన తరువాతనే గవర్నరుగారి అడ్రసు చదవబడి దిగాని, మేము వుండగా రూలింగ్ యివ్వడానికి వీలులేని పరిస్థితి వుండడం వలన చదవబడలేదు. ఇకపోతే పాయింట్ ఆఫ్ ఆర్డర్‌గూర్చి తమరు ఒక విషయం అన్నారు. గవర్నరుగారి ప్రసంగంపై తీర్మానము తీసుకువచ్చే సందర్భంలో దానిని రైజ్ చేయమన్నారు. అసలు మనం ఒక కార్యక్రమాన్ని ప్రారంభించలేదని నా అభిప్రాయం. సెషన్ అనేది గవర్నరుగారి అడ్రెస్‌తోనే ప్రారంభం అవుతుంది—ముఖ్యంగా ఎలక్షన్సు తరువాత ప్రారంభం కావలసినది. అందుకని, ఈ రూల్‌లో ఏమి చెప్పారంటే—

"At the commencement of the first session after each general election to the Legislative Assembly and at the commencement of the first session of each year, the Governor shall address both Houses assembled together.

Provided that the making and subscribing the prescribed oath or affirmation by the members and in the case of the first session held after a dissolution, the election of the Speaker shall precede the Governor's address."

Election of the Speaker does not mean that the session has commenced. The session commences only after the Governor has addressed both the Houses of Legislature.

కాబట్టి, వావిలాల గోపాలకృష్ణయ్యగారి అభిప్రాయం ప్రకారం యింతవరకు సెషన్ కమెన్స్ కాలేదు, అందువలననే వారి పాయింట్ యిప్పుడు రైజ్ చేస్తున్నారు. గవర్నరుగారు తమ ప్రసంగాన్ని చదవలేదు. అందువలన సెషన్ కమెన్స్ కాలేదు-అనే అభిప్రాయంతో వారి పాయింట్ యిప్పుడు తీసుకువస్తున్నారు. అందువలన యిది ఆ తీర్మానము ప్రవేశపెట్టే సందర్భంలో తీసుకురావలసినదికాదు. అప్పుడు రైజ్ చేయడంకూడా సక్రమంగా వుండదు. "at the commencement of the sitting and beginning to proceed. . ." అని ఉంది. ఆ ప్రొసీడ్ లేదని దానిని వారు లేవనెత్తుతున్నారు కాబట్టి వారి పాయింట్ ఆఫ్ ఆర్డర్ సక్రమమైనదే. వారు ఈ పాయింట్‌ను యిప్పుడు రైజ్ చేయకపోతే ఆ తరువాత దానికి సందర్భమే వుండదని నా అభిప్రాయం.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట):—అధ్యక్షా, మొన్న చర్చ జరిగేటప్పుడు ఇది ఒక ప్రొసీజరల్ పాయింట్ క్రిందకు వస్తుందని సభలోని పలువురు పెద్దలు అభిప్రాయపడి........

Mr. Speaker :-The Governor's Address, at his request, was read out on the 20th evening. This House sat on the 21st morning and then passed a condolence resolution on the demise of the late Nizam. If the House could pass a resolution, it was done by a valid by constituted Assembly. How does the point arise now ? Why was not the point raised day before yesterday ?

శ్రీ జి. లచ్చన్న:—నేను మనవిచేస్తాను. ఏదయినా ఒక తప్పిదాన్ని మనం ఎప్పుడు తెలుసుకుంటామో అప్పుడే అది తప్పిదమని మనం చెప్పగలుగుతాము. ఇది తప్పుకాదనే అభిప్రాయంతో అప్పుడు చర్చ జరిగిన తరువాత, కార్యక్రమం జరిగినమాట వాస్తవమే. కాని, దరిమిలా మనకు సంప్రాప్తమైన రికార్డ్సునుబట్టి, డాక్యుమెంట్సునుబట్టి తప్పు అని తెలుసుకున్నప్పుడు దానిని సభముందు పెట్టడానికి సభ్యులకు ఎప్పుడూ హక్కు వుంటుందని నేను మనవిచేస్తున్నాను. దీనిని శాసనసభయొక్క ప్రొసీజరల్ మేటర్‌గా ట్రీట్ చేయడానికి అవకాశంలేదు. కాన్‌స్టిట్యూషనల్‌గా ప్రొవిజన్ వుంది. రాజ్యాంగ చట్టం ప్రకారమే నేను యిందాక చెప్పినట్లుగా ఆ హక్కు ఏర్పడింది. ఇందులో ఏమి స్పష్టంగా చెప్పినదేమిటో తమకు మనవిచేస్తాను.

The Minister for Revenue (Sri V. B. Raju) :-You had given the ruling, I suppose.

Mr. Speaker :-Not yet ; let us understand the case.

Sri V. B. Raju :-Shri Vavilala Gopalakrishnayya had raised a point of order that the session had not commenced. On that you had given a ruling. . . .

Sri T. Nagi Reddy :-The Speaker only asked why this question was not raised day before yesterday. I do not think it is a ruling.

Sri G. Latchanna:—This is what is stated in Basu's Commentary on the Constitution of India :

> "Since in England . . it is not obligatory for the Sovereign to read the Opening Speech in person, a question has been raised in India as to whether the President or a Governor can authorise another person to read his Opening speech. The answer should be in the negative.
>
> Even though the Opening speech may embody the policy of the Government, the functions conferred by Art. 87 (1) or 176 (1) of our Constitution appear to vest the functions in the President or the Governor (as the case may be), personally. Art. 87 (1) is mandatory as contrasted with Art. 86 (1) which is enabling. Any other interpretation would render Art. 65 (2) or Art. 160 redundant. The Opening speech must, therefore, be delivered by the President personally. If he is temporarily indisposed, the date for the opening of the session should be fixed according to his convenience. If the illness is prolonged, the difficulty may be overcome only by allowing Art. 65 (2) to operate, in which case the Vice-President will discharge all the functions of the President during the period of illness, including the function in question.
>
> Of course, in the States, there is no provision corresponding to Art. 65 (2); but there is Art. 160 to provide that it is for the President to provide "for the discharge of the functions of the Governor of a State in any contingency not provided for in this Chapter". It follows, therefore, that if the Governor is unable to attend the State Legislature owing to absence, illness or otherwise, a proper order is to be issued by the President. But it is not possible for the Governor himself to delegate his function under Art. 175 or the like."

అందువల్ల కాన్‌స్టిట్యూషనల్ ప్రొప్రైయిటీతో సభకు వచ్చిన వాక్య-యిది. దానిని ప్రొసీజరల్ మాటర్ క్రింద ట్రీట్ చేసి సభ అంగీకరిస్తే నడుపుకోవచ్చు అనడం సరైన పద్ధతి కాదని నా మనవి.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి):— అధ్యక్షా, తమరు ఒక క్వశ్చను పోజ్ చేశారు. ఇది మొన్ననే వచ్చివుండవలసింది. కమెన్స్ అయినట్లేకదా అన్నారు రూల్స్ ఆఫ్ ప్రొసీజరు ప్రకారంగాని కాన్‌స్టిట్యూషనల్‌గా గాని గవర్నరుగారు ఎవరినీ ఆథరైజ్ చేయడానికి లేనప్పుడు — వారు యివ్వడం మీరు చదవడం ఒక రోజున గడచిపోయింది. అప్పుడు అబ్జక్ట్ చేయవలసింది అని తమరు చెప్పినది నిజమే. కాని, గవర్నరు స్పీచ్ వారు పర్సనల్‌గా డెలివర్ చేయలేదు కాబట్టి నిన్న జరిగినదికూడ ప్రొసీడింగ్స్‌లో వుండడానికి వీలులేదు—ఇల్లీగల్ అవుతుంది—స్టాండ్ కావడానికి వీలులేదు. ఒకసారి జరిగినతరువాత ఇప్పుడైనా పొరపాటు దిద్దుకోవాలి. మొన్న జరిగినది కాన్‌స్టిట్యూషనల్‌గా సరిగా లేదు. గవర్నరు అడ్రసు డెలివర్ చేసినతరువాతనే సెషను మొదలు అవుతుందని మీరు తీసుకొని మళ్లా గవర్నరు స్పీచ్ యిచ్చినతరువాతనే దీనిని మొదలు పెట్టే పద్ధతిగా తమరు చూడాలని నా పాయింటు.

Sri A. Madhava Rao (Nellore) :— I would draw your attention to Art. 176 of the Constitution : "At the commencement of the first session after each general election to the Legislative Assembly——————the Governor shall address———" It is thus clear that it is a constitutional obligation and enjoinment and the discussion of the Motion of Thanks arises out of this provision in the Constitution and not under the Rules. As the other Members had argued, the President might delegate his authority at the Centre, but it is not so in the case of Governors in the States.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :— అధ్యక్షా, ఇక్కడ అసెంబిల్ అయి స్వేరింగ్ ఇన్ సెర్మనీ చేశాము. మొట్టమొదట ఇది అన్ కాన్‌స్టిట్యూషనల్, కాన్‌స్టిట్యూషను వయొలేట్ చేస్తోందని రెయిజ్ చేశాము. గవర్నరు అడ్రసు గురించి, రూలింగ్ యివ్వడానికి వీలులేదు. కాబట్టి ఇవ్వలేము అన్ కాన్‌స్టిట్యూషనల్ థింగ్ ఎప్పుడూ కాన్‌స్టిట్యూషనల్ కాదు. అది మనం ఒప్పుకున్నాము కాబట్టి ఇది కాన్‌స్టిట్యూషనల్ అవుతుందా అనేది తమకు తెలియనిది కాదు. It has a bearing on the point. వేరే మార్గంలేదు. అచ్చన్నగారు చదివినది డైరెక్ట్ ఆన్ ది పాయింట్ వుంది. మనం చాలవరకు బ్రిటిష్ పార్లమెంటరీ పద్ధతులు అప్లయి చేస్తున్నాము. అందువల్ల it has a bearing on the point. దీనిని తప్పకుండా అడ్డరన్ చేయవలసిందిగా వుందని మనవి చేస్తున్నాను.

Sri G. Sivayya (Puttur) :- Out of the discussion, an issue arises. It was a fact that the House met and inspite of the points of order raised by many members, you were pleased to read the Address of the Governor. But there was no ruling on the point of order and at this stage also we are entitled to raise the points of order; the matter had not been closed. You were pleased to read the Address and though we had our own objection we obeyed the Chair. Merely hearing the Address does not mean that we agreed with the procedure. The points of order can still be raised.

శ్రీ ఎస్. వేమయ్య :—అధ్యక్షా, ఇప్పుడు ఒక మీ మాంస అరైజ్ అయింది. ఈ సందర్భంలో యీ అసెంబ్లీకి సభ్యులైన అడ్వకేట్ జనరల్‌ను కూడ పిలిపించి మనం యీ సందేహం తీర్చుకోడానికి కోరవలసివుంటుంది. ఇటువంటి సందర్భాలు ఇదివరకు వచ్చినప్పుడు అడ్వకేటు జనరలును పిలుపించుకొని వినడం జరిగింది. He is a Member of the House. I humbly submit that we might consult him and take his advice.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, తమరు మొన్న చదివారు. మొన్నటి పొజిషనులో కొందరు రెయిజ్ చేశారు. ముఖ్యమంత్రిగారు కూడా మొన్న రైజ్ అయిందని చెప్పారు. There was nobody to decide. సిటింగ్ టుగెదర్‌లో జాయింట్ సెషనులో—వైస్ ప్రెసిడెంటు చేస్తారు కాని....

Mr. Speaker :- Their rules are different. In a joint session the Speaker presides and he gives a ruling. Our rules are different. In a joint session there is no question of any body presiding and no Member can raise a point.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది జాయింట్ సెషను కాదు, "Order sitting togther".

Mr. Speaker ,– It says "assemled together. So, there is no question of anybody raising a point of order or anybody giving a ruling.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అప్పుడు యు.డి.ఎఫ్. గా వుండగా రాజాగోపాలాచారి గారి మినిస్ట్రీలో 1952 లో ప్రకాశంగారు మాట్లాడడానికి లేచారు. ఆయనను కూర్చోపెట్టేది ఎవరనే ప్రశ్న వచ్చింది. సమావేశం జరిగింది అసెంబ్లీలో కాబట్టి నేనుమాట్లాడ వచ్చునేమో నని స్పీకరు పుస్తకం తీసుకున్నారు. చైర్మను హాయ్యర్ కాబట్టి నేను తీసుకోకూడదా అన్నారు. వారిద్దరూ కాగితాలు తీసుకుంటే ఏ పుస్తకంలో కూడలేదు.

Mr. Speaker :—I do not know what exactly transpired at that time. If he can give me a copy of the proceedings as to what transpired at that time, it may throw some light.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— తమరు చెప్పినది సరిపోయింది. అక్కడ ఎవరూ తెలిపను యిచ్చేవారు లేరని తెలిసిపోయింది.

Mr. Speaker :—Some objections were raised that since the constitutional provision was very clear that the Governor would himself come and address, he cannot delegate the authority of addressing the House to any Presiding Member. Ultimately I held that it could be done—it was not as though it was a ruling; it was an opinion expressed by me. Now, the point is, it is stated that the Governor shall, at the commencement of each Session, address the Legislative Assembly or, in the case of a State having a Legislative Council, both the Houses assembled together. It does not say that the Governor shall come and read the Address. We know according to the practice obtaining in all the Legislature in the country that the Address is prepared by the Government and the Governor comes and reads the Address. If we go strictly according to the provisions of the Constitution the Governor has to come here and address both the Houses assembled together.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— తమకు ఈ సందర్భంలో మనవి చేస్తున్నాము, ఇది గవర్నరు గారి speech అవుతుందా గవర్నమెంటు speech అవుతుందా అని నేను అంటే ఎవరు చదివారు అనేదే question అని అన్నారు.

Mr. Speaker :—That is why I am saying there is no question of the Governor reading an address. He shall address the House. sitting together. That means that he can come and address the Houses. If that is the interpretation we do not know whether the Governor would have come and addressed the Houses. But, on his behalf there is no question of somebody else coming and addressing the House. It is not as though the Presiding Officer,-the Speaker of this House addressed both the Houses. He never made any address to the House. That was an address of the Governor prepared by him–of course, we do not know who prepares the address, we are not concerned as to whether the Government has prepared or somebody else. It is an address of the Governo· -educed to writing and since he was unable to

attend this Session, he has authorised somebody on his behalf to read the Address. When an objection was raised, I said it did not cease to be an address of the Governor simply because it was read by somebody else authorised by him and, I said, in my opinion, this did not amount to any irregularity. Even if it amounts to an irregularity, it does not vitiate the proceedings. That was my opinion and after that the members never raised any objection. Then the address was read by me. Later the House met again the next day. This point was not raised by any Member on that day. No question was raised by even Mr. Latchanna.

Sri G. Latchanna :—Simply because we did not raise that point day before yesterday, it does not prevent us from raising it now.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మొన్న మేము ఎందుకు raise చేయలేదు అని అడుగుతున్నారు. Condolence resolution పై ఏమి చేసినా impropriety, inhuman అంటారని ఊరుకున్నాము. Constitutional issue raise కాలేదు.

Mr. Speaker :— Please, Don't mince matters. Even-to-day there are some condolence resolutions. Even before the resolutions are passed they are raising that objection. They could have raised it yesterday.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మొన్న ఎజెండాలో definite గా condolence resolution కు అని వున్నది.

Mr. Speaker :—What I say is at the commencement of the business of each day, generally condolence resolutions are taken up for consideration. On the 21st morning condolence resolution was taken up first. To day also the first item on the agenda is about the condolence resolution.

Sri Vavilala Gopalakrishnayya :—We are not aware of it.

Mr. Speaker :—If he is not aware of it, I am so sorry. I think it has been included in the agenda and communicated to the members.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎజెండాలో లేదు. ఎజెండా తమరు చూడండి, మొన్న ఇచ్చినదానిలో clear గా వుంది. నిజాము నవాబు గారి మరణానికి సానుభూతి resolution మాత్రమే వుంది.

Mr. Speaker :—There are some other condolence resolutions. Whatever it may be-it is immaterial whether it is the condolence resolution regarding Nizam or some other member—I am not concerned with it. There was some condolence resolution day before yesterday and before it was taken up no objection was raised nor was any objection raised thereafter because immediately I adjourned the House. That was a different matter. To-day again we have got condolence resolutions. Even before those things are passed, they are raising a point of order.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఈ రోజున condolence resolutions వున్నాయని తెలుసుకుని వుంటే ఆ resolutions తరువాతనే raise చేసేవారము. ఆ సంగతి తెలియదు. అందువల్లనే ఈ point of order raise చేసాము. We would not have raised this point of order, if we had known that there are condolence resolutions to-day.

శ్రీ జి. లచ్చన్న :— Condolence resolutions వున్నాయనే సమస్య కాదు.

Mr. Speaker :—The practice obtaining is, as soon as the House assembles the announcement regarding the demise of so and so is made. Then the Chief Minister is asked to move the condolence resolution.

శ్రీ జి. లచ్చన్న :—అసలు subject ను మనం deviate అవుతున్నాము. సభముందు ఉండే సమస్య ఏమిటంటే—ఈ సమావేశం సక్రమంగా జరుగుతున్నదా లేదా అనేది పరిశీలించాలనేది మనముందు వున్నది. ఇది ఏదో procedural matter గా కాకుండా చట్టసమ్మతంగా ఏర్పడిన ఒక హక్కు. గవర్నరు తాను delegate చేయడం proper అవునా, కాదా అనేది point. అది రాష్ట్రపతి చేయవలసిన duty కాని గవర్నరుగారు చేయవలసిన duty కాదు. గవర్నరుగారు చదవడం సాధ్యం కాకపోతే రాష్ట్రపతిచే నియమితులైన మరొకరు చదవాలి కాని గవర్నరుగారు తనకు ఉన్న powers ను ఈ సందర్భంలో delegate చేసే సమస్య పరిశీలించాలని నేను మనవిచేసేది. 21వ తేదీన సమావేశమైనప్పుడు ఎందుకు తీసుకు రాలేదు అంటే తప్పు జరిగినప్పుడు, తప్పు జరిగిందని ఋజువు అయినప్పుడు దానిని దిద్దుకోవలసిన అవసరం మనకు ఉన్నది. ఇదివరకు అదనపు శిస్తుల సమస్యపై మాకు హక్కు వుందని 17వ రాజ్యాంగ సవరణ చట్టం చేసే హక్కు పార్లమెంటుకు వుందని అన్నారు. సుప్రీంకోర్టు full bench చెప్పింది. చేసినదానికి margin చూపిస్తూ ఇకముందు చేయడానికి వీలులేదని స్పష్టంగా చెప్పారు. అదనపు శిస్తుల విషయంలోకూడా అక్రమమని కోర్టు ద్వారా రుజువైనది. దీనికి మరొక విధంగా అపార్థం కల్పించవద్దని కోరుతున్నాను. రేపు బిల్లు కొన్ని ప్రవేశ పెట్టబోతున్నారు. రాజ్యాంగ చట్టసమ్మతంగా ప్రారంభించబడిన సభ కాకుండానే మనం కొన్ని బిల్లు pass చేస్తే ఆ బిల్లు చెల్లవు అనే సమస్యను మనం ఎదుర్కొనవలసి వస్తుంది. ఇప్పుడైనా మించిపోయిందిలేదు. వేమయ్యగారు చెప్పినట్లు తుణ్ణాంగా పరిశీలించడంవల్ల ఆకాశం నుంచి పిడుగులు పచ్చిపడే ప్రమాదంలేదు. తొందరపడి ముందుకు వెడితే మన procedure illegal అనే ప్రమాదం ఉందనే ఉద్దేశంతో ప్రవేశ పెట్టాము. మొన్ననే ఎందుకు చెప్పలేదు అంటె తప్పు అని ఎప్పుడు తెలుసుకోగలిగినా దానిని పరిశీలించడం సభకు మర్యాద అని మనవిచేస్తున్నాను.

Sri T. Nagi Reddy :- On a point of clarification, Sir మొన్న ఒక విషయం చెప్పారు. In Bihar the Hon'ble Speaker had read the address of the Governor twice. May I know whether the President had authorised the Speaker at that time due to the illness of the Governor, to read the address on behalf of the Governor,

Sri K. Brahmananda Reddy :– How can he ?

Sri T Nagi Reddy :– Because I heard from a statement which was read out by Mr. Latchanna from Basu's Constitution of India that in case the Governor is ill, since he cannot authorise anybody else as it is the case in the Central Parliament he has to get an authorisation from the President.

Mr. Speaker :– The commentary of Mr. Basu or the observations made by him or his opinions are not an authority for you or for me. If it is a ruling by any other Speaker or Presiding Officer of any Legislature or if it is a ruling by the Speaker of the Lok Sabha and even if it is a High Court decision I can certainly give cognisance. Mr. Basu may express his own opinion. I cannot accept.

Sri T. Nagi Reddy :– The question is whether such an authorisation has been given to the Governor of Bihar who asked the Speaker to read out the address on his behalf. There is no provision under which the President or Vice-President can authorise the Governor to authorise again or delegate that power to anybody. There is no such delegation.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:—సరి మళ్ళా యిది ఉదయించింది. తమరు యిప్పుడు కలవిచ్చినారు. చాలా చక్కగ చెప్పినారు. మనం 287 మంది సభ్యులం అన్నాము. బాసు యింకొకాయన. వారి అభిప్రాయం ఉండవచ్చు. నేను కాదనడంలేదు. బాసుగారి యొక్క గొప్పతనాన్ని కించపరచడంలేదు. ఉంటుంది. మొట్టమొదటనే మొన్న చర్చలలోనే అంతా తేలిపోయింది. వారు అన్నికూడా చర్చించలేదు. నేను మొట్టమొదట ఒక విషయం మనవి చేస్తే కొంతమంది స్నేహితులు కొంచెంసేపు యేదో వ్యాఖ్యానం చేసినట్లుగా మాట్లాడినారు. మోస్టు యింపార్టెంట్ తిరిగి ఏమిటంటే గవర్నరు చదివారా యింకొకరు చదివారా అనేది కాదు పాయింటు. జనరల్ ఎలక్షన్సు అయిన తరువాత అడ్రెసుతో సెషను మొదలు అవుతుంద లేది మోస్టు యింపార్టెంట్ పాయింటు. బాసుగారు వ్రాసినది యేదైతే కోటు చేస్తున్నారో కొంచెం ముందు వ్రాసినవి కూడా చదివితే నేను చెప్పిన అభిప్రాయము బలపడుతుంది. రెండవది మొన్న చర్చలలో అనేక విషయాలు వచ్చాయి. శ్రీ మాలకొండా రెడ్డిగారు కొన్నివిషయాలు చెప్పినారు ఇతర స్నేహితులు చెప్పినారు. బాసు గారు ఏమి అంటున్నారు? అయ్యా యిది చేయడానికి వీలులేదు. ప్రెసిడెంటు గారు కాన్‌స్టిట్యూషనులో ఉన్నటువంటి అధికారాలు ఉపయోగిస్తారు, అంటే యేమిటి, గవర్నరుగారు యిల్‌నెస్‌గా ఉంటె యింకొక ఆక్టింగ్ గవర్నరును అపాయింటు చేయడము అనే కర్మకాండ కానిస్టిట్యూషనులో ఉంది అన్నారు. ఒకటి మనవి చేస్తున్నాను. నాలుగింటికి అడ్రెసు చేయడానికి గవర్నరు గదికి వచ్చారు, సడెనుగా యిల్‌నెస్ వచ్చింది, చదవడానికి రాలేక పోయినారు, యెవరు అడ్జర్న్ చేస్తారు?

Mr. Speaker :– The point is when the Governor is unable to come and when it comes to a question of adjourning the House, who is to do it ?

Sri T. Nagi Reddy :– Automatically under such circumstances the House adjourns.

Sri K. Brahmananda Reddy :- How ?

Sri T. Nagi Reddy :- Naturally, that is what happens.

Sri K. Brahmananda Reddy :- Naturally or unnaturally there are so many points. ఇది అనవసరంగా ఇది ఒక పెద్ద విషయం కాదండి. Supposing the Governor reads it from some other place and it is conveyed through a microphone, what happens ? Who has addressed?

Mr. Speaker :- You mean broadcasting.

Sri K. Brahmananda Reddy :- Broadcasting from his residence or from Delhi. Then who has addressed the House ?

శ్రీ జి. లచ్చన్న: —ఆ పద్ధతికూడా ఎక్స్‌పెరిమెంటు చేసి చూడండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: —మొన్న చెప్పినవి అన్నీ రిపీటు చేయకుండా నేను చెప్పేది ఏమంటే It is not the physical presence of the Governor that is intended in that Article. It is the Governor's Address containing policy matters that is more important. ఆ యడ్రసును వారు చదివారా, యింకొకరిచేత చదివించారా అనేది యిమ్మెటీరియల్ పాయింట్. దురదృష్టవశాత్తు యిక్కడ యేమిజరిగిందంటే The Governor shall alone address అని యెక్కడైనా ఉందా ? లేదు. The Governor shall address in person అని చెప్పలేదు. Governor alone shall address he can do it through a communication. ఒకప్పుడు ఆక్షేపణ అది గవర్నరు యడ్రెసు కాక స్పీకరు యడ్రెసు చేస్తే చెప్పవచ్చు So long as it is Governor's address whether it is read by the Speaker or the Chairman or he reads it from some other place- which question has not arisen now luckily there is no irregularity. The point is the address is the most important thing, whether the address is of the Governor or not is the most important thing. Whether he is physically present or not is absolutely immaterial and I would request hon. Members not to spend much time on this. There is no question of illegality. There is no quesion of irregularity. ఇంకొక విషయం యేమిటంటే స్పీకర్సు కాన్ఫరెన్సులో ఉంది. గవర్నరు చదవాలంటారా యింకొకరు చదవాలంటారా అనేది నిర్ణయం జరిగినప్పటికి Even that is not binding. It may be binding as far as the Speakers who are parties to that agreement are concerned. Therefore, whether there should be a constitutional amendment or not and if so in view of the Supreme Court decision–recent decision–how the Consititution should be amended–these are all matters which will come up latter. Therefore my submission to you, Sir, as you have earlier stated, is this the address of the Governor is most important–whether it is read by him or read through somebody, it does not very much matter and therefore let us proceed with the business on hand.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— ముఖ్యమంత్రిగారు చెప్పినటువంటిది యే విధముగా కూడా లీగల్‌గా గాని, నిరుమాత్‌నుబట్టి గాని, మోరల్‌గా గాని రేషనల్‌గా కూడా సబబుగా లేదని తమకు మనవి చేస్తున్నాను. "The

Governor shall address both the Houses" అని ఉన్నప్పుడు గవర్నరు స్వయముగా అడ్రెసు చేయాలి, స్వయముగా అనే మాట ఉండవలసిన అవసరం లేనే లేదు ఎవరైనా అడ్రెసు చేయడానికి వీలులేదు అని స్పష్టమైన అర్థమును నేను భావిస్తున్నాను. అదే కాకుండా యింతకుముందు మనవి చేశాను, చాప్టర్ 6 లో టూ టైప్స్ ఆఫ్ గవర్నర్స్ మెసేజెస్ ఉంటాయి. ఆయన పంపించే మెసేజి ఒకటి. ఆ మెసేజిని మాత్రం స్పీకరు యిక్కడ చదవవలెనని ఉంటుంది. కొన్ని గవర్నరుగారే అడ్రెసు చేయవలసి ఉంటుంది. స్పీకరు గాని కౌన్సిలు చైర్మను గాని లేకపోతే మరొకరుగాని చదవడానికి వీలు లేదనేటటువంటిది స్పష్టమైన విషయం. ఈ సందర్భంలో Leader of the House చక్కగా గైడెన్సు యివ్వవలసి ఉండగా అది మానివేసి వక్రభాష్యం చేయడం గురించి ఆశ్చర్యపడుతున్నాము. ఈ యిరెగ్యులారిటీ జరిగిన తరువాత యేమిచేయాలని ఆలోచించాలి. జరిగిన యిరెగ్యులారిటీని గురించి సుప్రీం కోర్టువరకు తీసుకొనిపోయి దాని లీగాలిటీని క్వశ్చను చేస్తే యిక్కడ హాజరైన ప్రతి సభ్యుడు జవాబుదారు కావా అని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. అనుభవం ఉన్నది కాబట్టి చెబుతున్నాము. కొద్దితప్పు అయితే సవరించాలని డిస్టింక్షన్ చేస్తున్నారు. పెద్దతప్పు, కొద్దితప్పు, సగము తప్పు అని డిస్టింక్షను చేస్తున్నారు. అది రెగ్యులరుగా జరగలేదనే భావముతో అపోజిషన పాయింట్ ఆఫ్ ఆర్డరు రెయిజు చేసి స్పీకరుగారు చైర్మనుగారు ఉన్నప్పుడు యిద్దరిలో యెవరు నిర్ధారణ చేయాలనే సందిగ్ధావస్థలో పాయింటు ఆఫ్ ఆర్డరు పైన అప్పుడు చర్చకు అవకాశం లేకపోయింది. కాని యిప్పుడు మరల పాయింటు ఆఫ్ ఆర్డర్ వచ్చింది. తమరు యిక్కడ అధ్యక్షత వహిస్తున్నారు. ఈ సందర్భంలో తమరు నిర్ధారణ చేసే సర్వ హక్కులు కలిగి ఉన్నారని నాయొక్క మనవి.

అందుచేత ఇది irregular కాకూడదని సభ్యుల భావము కాని మరొక రీతిగా జరుగకలాలని, మరొక రకముగా అర్థాలు తీసుకొని రావాలని కాని మా ఉద్దేశ్యముకాదు Leader of the House వక్రమార్గము తో దీని అర్థాన్ని పెట్టడము చాల విచారము కలిగిస్తున్నది ఇప్పటికైనా దీనిని మీరు నిర్ధారణ చేయాలని కోరితే ఎంతో సంతోషించేవాణ్ని. ఏ సమస్యను మేము లేవదీసినప్పటికి నిర్ధారణ చేయవలసినది తమరు కాని వారు ఇట్లా సమర్థించుకొనడము న్యాయము కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వక్ర మార్గము ఏమీలేదు వారి అభిప్రాయములో వక్రమార్గము కావచ్చును. ఉన్నవిషయాన్ని చెబితేవారు వక్రపద్ధతి ఎందుకు అవలంబిస్తారు. బాసుగారు చెప్పినది చదివినా ...ఇంగ్లండులో... తమకు తెలుసు

"Not only is Parliament summoned by the Crown in England, neither House can proceed with any business until the Crown has declared to the House the cause of its summon and he does by the speech at the commencement of each session. He delivers either in person or by commission. In the absence of the Sovereign, the speech is read by the Lord Chancellor.

It is based on British Parliamentary system by Commission. The speech from the Throne is now used for political purposes by the Cabinet to announce ministerial policies, both external and internal including the legislative programmes, and the speech is written by the Prime Minister. In the Government of India Act the Governor General has the authority to address the legislature as and when he pleases.

The power conferred upon the President by the present Article corresponds to the throne in England. It is just the same. There was no precedent for any such speech .The opening address delivered by our first President shows that this power of the President will be utilised by the Ministry. The Presidents' speech is the first authoritative pronouncement of the policy of the Government, both domestic and foreign, after each General Election and also at the commencement of each year – i. e., the Budget session Therefore, Sir, you also see that the House cannot be said to be duly constituted until the members take their oath and the Speaker is elected and the House is then ready to hear the opening address. The House is ready to hear — hear does not mean hear from so and so. My submission is the House is then ready to hear the opening address and to proceed with the initial business".

మనము బ్రిటిష్ పార్లమెంటరీ ప్రొసీజరును follow అవుతున్నాము. అక్కడ కూడ crown పిలుస్తారు. King కాని Queen కాని పిలుస్తారు. వారు ఏమి చేస్తారు వారు వచ్చి చదువవచ్చు. లేకపోతే లార్డ్ ఛాన్సలర్ చదువవచ్చు. ఎవరు చదివారో అది most important point కాదు. We are following that. Therefore, it is not at all important. That is why, even in the British system if the King or the Queen does not attend and personally attend, the Lord Chancellor reads it. What it contains, whether it is the address of the Crown or the Governor or the President is most important and crucial point. That we will have to understand and appreciate and not feel that the leader of the House is not agreeing to what the Opposition friends say or in their wisdom think.

శ్రీ జి. వి. అప్పారావు (జామి).—అధ్యక్షా, చాల విషమ పరిస్థితి తమ ముందు వుంది. ఇలాంటి సమస్య ఒకప్పుడు ఒక శిష్యునికి ఉత్పన్నమయినది. ఆయన ఢిల్లీ గురువుగారి దగ్గరకు పసుగెత్తికొని వెళ్లారు. నక్క కుడి నుంచి ఎడమకు వెడితే మంచిదా. ఎడమవైపు నుంచి కుడివైపుకు వెడితే మంచిదా అనే సమస్య ఉత్పన్నమైనదని చెప్పగా కరవకుండా ఎటు వెళ్లినా మంచిదే అని గురువుగారు సమాధానము చెప్పిరి. ఇప్పుడు ఇక్కడ ఇది చట్ట రీత్యా సక్రమమా, అక్రమమా అనేది తేల్చుకోవలసి వుంది. ఈ శాసన సభా కార్యక్రమము సక్రమముగా చట్ట రీత్యా చెల్లుతుందా, చెల్లదా అనే విషయము ఇప్పుడు ఈ సభముందున్న సమస్య ఈ సందర్భములో ఇచ్చన్నగారు చెప్పిన విషయాన్ని పురస్కరించుకొని తమరు దయచేసి Advocate General గారి అభిప్రాయము తెలుసుకొనడము. అంతవరకు ఈ సభను వాయిదా వేయడము సముచితమని నా మనవి.

శ్రీ జి. లచ్చన్న:—అధ్యక్షా, ఇప్పుడు వాసుగారు అధికారముగా చెప్పినారు అనే ఉద్దేశ్యముతో ప్రవేశ పెట్టినది కాదు. రాజ్యాంగ చట్ట నిర్వచనములో వారు ప్రతిని అనేది వుంది. అందుచేత పరిశీలించడము మంచిది అని పెట్టాము. వాను చెప్పినదే తీసుకొని argue చేయడము జరిగింది. ముఖ్య మంత్రిగారు రాజ్యాంగ చట్ట రీత్యా ప్రెసిడెంటు గవర్నరును appoint చేస్తారు. గవర్నరు duties ఏమైన delegate చేస్తే ప్రెసిడెంటు చేయాలి అనే పాయింటు తమ ముందు పెట్టాము. గవర్నరు తనంత తాను తన స్పీచ్ మరొకరి చేత చదివించే అధికారం వుందా లేదా అనేది పరిశీలించాలి. తాను అధికారం వున్నదా లేదా అనేది అట్లా వుంచి రాష్ట్రపతి లేనపుడు రాష్ట్రపతి duties ఎవరు చేయాలనేది—రాజ్యాంగ చట్టములో నిర్వచింపబడి వుంది. Art. 65 (2) క్రింద రాష్ట్రపతి అస్వస్థతగా వుంటే ఆయన duties ఎవరు చేయాలనేది నిర్వచింపబడి వుంది. గవర్నరు గారి duties ఏదైన delegate చేయవలసి వస్తే అది ప్రెసిడెంటుకే అధికారం వుంది. ఇంగ్లీషు అర్థాలు, ఈ చమత్కారాల, యుక్తి వాదన పత్రం అంటే వారికి కోసము వస్తుంది. ఆ interpretation వల్ల లాభము లేదు. ఇందులో కొంప మునిగి పోయినది ఏమీ లేదు చట్టసమ్మతముగా ప్రారంభము కాలేదనే ప్రశ్న తమముందు వుంది. సభను నడిపించవచ్చు నడిపించడానికి తమకు హక్కు వుంది. ఇక్కడ pass అయిన బిల్లు గురించి గాని మరొకదాని గురించి గాని కోర్టులో ప్రశ్న వస్తే కోర్టు వారు ఇది అక్రమముగా జరిగిన శాసన సభ ఇది చెల్లదు అని నిర్ణయము చేసినపుడు దానికి ఎవరు బాధ్యత వహిస్తారు ఇదివరకు ఇటువంటివి చెబితే మెజారిటీనిబట్టి వారికి హక్కు వుందని అటువంటి సమాధానములు చెప్పి చర్యలు నడిపించారు సుప్రీమ్ కోర్టులో అప్పీల్ క్రింద ప్రజల సొమ్ము ఎన్ని లక్షలు ఖర్చు పెట్టాలో ఆ ప్రశ్నకు సమాధానము వేరే చెప్పవలసి వుంటుంది. ఇందులో పరిపాలన స్తంభించిపోయేది ఏమీ లేదు. ఏమైన irregularity వుంటే....ముఖ్యమంత్రిగారి మనస్సులో కూడ ఒక సందేహము వున్నది. ఏమైన irregularity వుంటే సర్దుకోవచ్చులే అంటే ఏమిటి సర్దుకొంటారు, ఏవిధంగా సర్దుకొంటారు. ఇన్ని రోజులు జరిగిన శాసన సభా చర్చలు చెల్లనేరవు అంటే దానికి జవాబుదారీ ఎవరు అవుతారు. తమరు రూలింగు ఇవ్వవచ్చు. అది అమలు జరిగేదే. తమరు పరిశీలించాలని మనవి చేస్తున్నాను. ఇది procedural matter కాదని పదే పదే తమ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఇది కోర్టు ప్రశ్నించే హక్కు లేదనే భావము ఒకటి వ్యక్తపరిచారు. కోర్టు పరిశీలించే హక్కు, అవకాశము వుంది అని 10 సార్లు మనవిచేస్తున్నాను. తరువాత తమ యిష్టము.

శ్రీ టి. నాగిరెడ్డి:—అధ్యక్షా, ఒక సభ్యుడు అడ్వకేటు జనరల్‌ను విచారించాలని చెప్పారు. I am not for it, Sir, because this is the authority of the Speaker. The members of the House are authorised to raise the point of Order and the Speaker is the supreme authority of this House and I do not think, on questions of this nature, the House adjourns to hear the Advocate-General. The Speaker has a right and when the Speaker thinks that his ruling is correct, we are to proceed along with it and not begin to think ourselves. This is not a question

of a Bill or illegality of a Bill or constitutionality of a Bill. Therefore, I do not want the rights of the House to be curtailed in that manner by asking the Advocate-General to give his opinion or authoritative ruling on this question.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ముఖ్యమంత్రిగారు కొత్త పాయింట్ రైజ్ చేశారు. ఒకవేళ ఏదైనా కారణంవల్ల గవర్నరుగారు రాలేకపోతే ఏమి చెయాలి ?— గవర్నరుగారు వస్తే వచ్చి address చదివి వెళ్ళిపోతారు. దానిని కండక్టు చేసే అథారిటి ఎవరూ లేరు. ఆయనదని చెప్పేవాడూ లేరు. ప్రారంభిస్తారని చెప్పేవారూ లేరు. He will be conducted by the Speaker or Chairman. He just comes direct and begins the speech, closes and goes. And we also. కనుక Speaker conduct చేస్తారనేది correct కాదు. Speaker is the absolute authority ఆరోజు రైజ్ చేయకూడదని కూర్చున్నాను. అడ్వొకేట్ జనరల్ విషయము వచ్చింది. Legal point వుంటే అడగవచ్చు మా హక్కు ఎంతవరకు హాస్వీకరించబడిందీ, మా హక్కు ఎంతవరకూ ప్రొటెక్టు చేగుబడిందని, గవర్నరుగారి అడ్రసు మీరు చదివితే మన House యొక్క highest dignity కే నష్టం వచ్చిందని మనవి చేస్తున్నాను. మీరు Speaker గవర్నరు కంటె తక్కువకాదు. మీరు గవర్నరుగారి కంటె ఎక్కువ. ఆయన Legislature కు head కావచ్చు

Mr. Speaker :— Why not the message be read by somebody else ?

Sri Vavilala Gopalakrishnaiah :— How can it be, S r. It is a mandatory thing.

Mr. Speaker :—To what extent the dignity of the Speaker is lowered again by reading the address.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇది సర్వాధికారం కల్గిన ఎసంబ్లి మనం అంతా ఒప్పుకొన్నది. ఇక్కడ absolute authority తమది. దీనిలో question లేదు. తమ దగ్గరకు మెసేజ్ వస్తుంది. అది ఒక్కటే మీరు చదువుతారు కాని address చదివే మామూలు లేదు. Message to be read by the Speaker is a mandatory thing. మీకు address చేసిన letter—it is a message. Constitutional provision is there.

Sri K. Brahmananda Reddy :— For your information, the messages of the President are read by the Secretary of the Parliament in the Lok Sabha and not by the Speaker.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అట్లాఅయితే అచే చేయండి. నిన్న గవర్నరుగారి స్పీచ్ మీరు కాదు చదవ వలసింది. సెక్రటర్గిగారి నే చదవమనండి. అది బాగుండేది.

Mr. Speaker :- That would be consistent with the dignity of he House. Let us not try to make much fuss about a thing where there is nothing.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- Nothing కాదండి మనం Procedureలో వున్నాము.

Mr. Speaker :- They are only trying to meet the point raised by the Chief Minister that if the person does not come in person, what becomes to the House. Is it to adjourn? If the Governor does not come, naturally the House stands adjourned. So far as that is concerned, there is no difficulty about it

Sri Vavilala Gopalakrishnaiah :- The Governor comes and goes, we sit down or go away.

Mr Speaker — The same points were raised before I read out the address on the 20th evening. I have expressed my opinion and I do not want any fresh arguments to change my opinion.

I have to give my ruling. Various points have been placed before the House. More than anything, what all the Members have said so far..

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— ఇంతవరకు జరిగింది unconstitutional అని clear గా తెలుస్తోంది కాబట్టి సాధ్యమయినంత త్వరగా మళ్ళీ గవర్నరుగారిని తీసుకువచ్చి address చదివిస్తే బాగుంటుంది. The Governor shall address అంటే వారు address చేయాలి కాని వారు డెలిగేట్ చేయడానికి అవకాశం లేదని స్పష్టంగా కన్పిస్తోంది. unconstitutional గా కన్పిస్తోంది కనుక గవర్నరుగారిని తీసుకువచ్చి మళ్ళీ చదివిస్తే సరిపోతుంది.

శ్రీ టి. లక్ష్మారెడ్డి (ఘన్‌పూర్) :— కొంతమంది సభ్యులు డెలిగేషన్ చేయకూడదని ఎక్కడ లేదని వాదిస్తున్నారు. అది సరైనదికాదు. డెలిగేట్ చేయటానికి స్పెసిఫిక్ అథారిటీ వుండాలి కాని డెలిగేట్ చేయకూడదని స్పెసిఫిక్ అథారిటీ వుండదు. Members shall address అంటే మేము ఇండ్ల వద్ద కూర్చుని ఉపన్యాసాలు పంపే అధికారం లేదు వారు రావాలని చట్టంలో లేదు డెలిగేట్ చేయకూడదని ఎక్కడా ఉండదు. Law తెలిసినవారు వక్రభాష్యాలు చెప్పకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జగన్నాథం (నరసన్నపేట): — 'Shall read' అనివుంది. 'Shall present' అనివుంది 'Shall address' 'Shall' అంటే. it has got its own inherents force in it. I.P.C. section లో punishment ఇచ్చేటప్పుడు imprisonment, fine or both అంటారు. They shall be imprisoned and fined అంటారు. 'Shall' ఉపయోగించేటప్పుడు intension of the House కూడా చూడాలి. Shall read అంటే ఎవరైనా చదవవచ్చు Shall present అంటే ఎవరైనా present చేయవచ్చు.

Mr. Speaker:— Please hear me. So far as you and I are concerned, you are a lawyer and I was once a lawer. You may be practising now, and I am not practicing now. I mean, shall means mandatory. So far as this House is concerned, we have established convention which says 'shall means'' may. That is why there are several opinions of the members 'Shall also means 'may'

శ్రీ ఎస్. జగన్నాధం :—'Shall means' 'May' అన్నప్పుడు గవర్నర్ ఎడ్రస్ పూర్తిగా డిస్పెన్స్ చేయవచ్చుకదా ఇంత మనీ వేస్ట్ ఎందుకు ?

Mr. Speaker :- No, no. I do not agree with that interpretation. Shall means, it is mandatory. I do not deny that.

శ్రీ ఎస్. జగన్నాధం :— 'shall address' అన్నప్పుడు the person must be present. He cannot delegate his powers to somebody else to read on his behalf. He must be personally present. It cannot be otherwise. There is no other alternative for us to the address That is what I feel.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— నేనో చిన్న point మనవి చేస్తున్నాను. స్పీకర్స్ ఎక్కడవున్నా తగాదా వుంటుంది.

శ్రీ జి. లచ్చన్న :— మీరు వున్నప్పుడు తగాదా రాదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అన్నమాటేకదా అర్థం. Constitution లో ఏమి వున్నదంటే— Art 176 మళ్లా చదువతాను "At the commencement of the first session after each general election to the Legislative Assembly and at the commencement of the first session of each year the Governor shall address the Legislative Assembly, or in the case of a State having a Legislative Council, both Houses assembled together and inform the Legislature of the causes of its summons." అని వుంది. సెషన్ అయిన తరువాత సెషన్ మొదలుపెట్టేటప్పుడు first item Governors address. "At the commencement of the first session after each general election to the Legislative Assembly and at the commencement of the first session of each year, the Governor shall address". అంటే అర్థం ఏమిటి ? Session Commence అయిందని. దానిలో first item Governor's address. కాబట్టి ఇది procedure గాని, అసలు constitutional invalidity అనే ప్రశ్న రానేరాదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— "Commencement of Session" అంటే "Commencement of the Session" అన్నారు కాబట్టి, commence అయిందని సాగదీయటం అన్నది వారు చెప్పినదాన్ని సార్థకం చేస్తున్నది. ఇది చాలా political గా ఉంది. గవర్నరుగారి ప్రసంగంతో ప్రారంభం కావాలని ఉంది. ఇట్లాగే ప్రతి common man అర్థంచేసుకొంటాడు. చాలా చర్చ జరిగిన తర్వాత, ముఖ్యమంత్రిగారుకూడా కాదు అనలేని పరిస్థితి వచ్చింది. ఇందులో legal point ఉంది. మనం parliamentary సాంప్రదాయాన్ని పాటించేవారము కాబట్టి. ఆ సాంప్రదాయాన్ని quotation గా తీసుకొని పాటిద్దాం అనికాదు. ఎందుకంటే మనది Written Constitution. అనేక సందర్భాలలో మనకు అలాంటి అనుమానాలు వచ్చి, మార్చుకోవాలని అనుకొన్నప్పటికి. మన Constitution మనకు అనుమతి ఇవ్వటంలేదు. కాబట్టి ఇటువంటి చర్చలవల్ల, కొన్ని వ్యష్టీకరణాలుచేసి Constitution కు దోహదం చేసినవాళ్లం అవుతాం. కాబట్టి మనం తప్పకుండా దీనికొరకు ఆలోచన చేయాలి,

రెండవది Advocate-General గారి సలహా గురించి ప్రసక్తి వచ్చింది. Advocate-General గారిని legal విషయాలు అడగటంగాని, ఇది Constitution విషయం అని విచక్షణ చేయుటంకూడా అన్యాయం. Constitution విషయం కూడా legal విషయం. నాగిరెడ్డిగారు అన్నట్లు, మన సభవారియొక్క అధికారాన్ని కించపరుచుకోవటంగాని, కుదించుకోవటంగాని, ఏ పరిస్థితులలోకూడా లేదు. సర్వాధికారాలు తమవి. తామే నిర్ణయం చేయవలసినవారు తాము కూడా నిర్ణయం చేయడానికి పూర్వం, మనంఅంతాకూడా దీన్ని political గాను, సాఫీగాను జరుపుకొందాం అని తొందర పడవద్దు. Technical గా Constitution విషయంలో ఒక పండితుని సలహా మీకు అవసరం. మీ ద్వారా మాకు అవసరం. Advocate-General గారి సలహా తీసుకోవాలనే ఈ ప్రతిపాదన మన House యొక్క అనుభవాన్ని పెంపొందించుకోవడాన్కి, దానికి technical colour ఇవ్వడానికి, ఇదిచాలా అవసరం ఉంటుంది. Advocate General కంటె తక్కువ అనుభవం ఉన్నదని, Speaker గారు చేయలేరు అన్నది కాదు అంతిమ తమరే చేయవలసినవారు. ఈ Constitution లో ఉన్న difficulty surmaount కావడానికి మొత్తం భారతదేశంలోకూడా ఇటువంటి ప్రత్యేకమైన ఇబ్బందులను తొలగించడానికి, ఒక precedent ను మనం స్థాపించుకోవాలంటే, తాము జాగ్రత్తగా ఆలోచించి, Advocate-General గారిక్కూడా అవకాశం ఇచ్చి, వారి సలహాకూడా విన్న తర్వాతనే, తమరు Rul'ng ఇవ్వాలని అంతవరకు తమ Ruling ఆట్లాగేపెట్టాలని కోరుతున్నాను. Advocate-General గారికి అవకాశం ఇవ్వాలని, ఇది న్యాయం అని, ఇది మన House కు దోహదం చేస్తుందని తమకు మనవిచేస్తూ ఉన్నాను.

Sri V. B. Raju :- I am only just placing few points. The Hon. Members are questioning the validity of the proceedings of a Joint Session of the two Houses. Nothing has happened in this House. Sir, the Governor can address this House through a communication. That communication was that on his behalf the Speaker will read the Address. The Speaker had agreed to read the Address. In the Joint meeting of the two Houses, they have agreed to hear you, Sir, and they heard you. They dispersed. Nothing irregular has happened in this House this morning for a point of order. Can you say, Sir, that the rights and privilages of this House had been affected because you read the Address? Then if the Governor is presumed to have failed to discharge a function under the constitution, if he had failed to actually fulfil an obligation under Constitution is the remedy here or elswhere? From the discussion that has emerged here, it is stated that the Governor had failed to physically present himself before the House to read the Address. This point we are discussing. Is the House competent to discuss the failure on the part of the Governor about the Constitutional obligation or responsibility? Is the House competent to discuss this issue? These are the points I have raised.

Sri T. Nagi Reddy:-The very validity of the point of order is raised here. అసలు అక్కడ మేము విన్నాంకాబట్టి ఇక్కడ క్రొత్తది ఏమీలేదు, జరగనేలేదు. జరగక ముందే, ఈ point of order లేవదీయటం ఎందుకు అనిచెప్పి

ఒక ప్రశ్న లేవదీశారు అధ్యక్షా! ఒక విషయం జ్ఞాపకం ఉంచుకోవాలి. అక్కడ వినడానికి ముందే point of order లేవదీయటం సక్రమమైనది కాదు అది మంత్రిగారు అంగీకరించినట్లుగా నాకు బోధపడుతోంది. The members of the House did raise the point of order there and then itself. But due to certain extraneous circumstances, wherein there was no possibility of a ruling being given either by the Speaker or by the Chairman, the House agreed to hear and to raise the point of order again in a proper place where the Speaker or the Chairman can give a ruling. కాబట్టి particular circumstances లలో, rules విషయంలోను, proceedings ను ఆ విధంగా మార్పు చేయకుండా point of order raise చేసి, raise చేశాం అని చెప్పడానికి అక్కడ ruling ఇవ్వడానికి వీలు లేదని, కాబట్టి ruling ఇవ్వగలిగిన మరో ప్రదేశంలో ఈ దినం తిరిగి point of order raise చేయటం జరిగింది.

Probably he means when we are on a point of order of such nature in the Joint Session, our duty was to raise the point of order and get out of the House ? If he means that, then I do not think he is on proper grounds. If this procedure has to be followed Sir, it would simply be the best principle that can be followed in a Joint Session of that type. If the opposition had been much more responsible on the day of the Joint Session with a feeling that since we have raised this point and since no answar could come from the Presiding Officer at that particular time, the opposition thought that this point can be raised and should be raised on the day when we take up this question again. Therefore, to say nothing had happened is not correct. Joint Session is a full Session and we are part of the Joint Session, meeting here to discuss every matter which has happened in a Joint Session. This is a part and parcel of the Joint Session. Joint Session లో మన కందరికి ఒక address చదివారు. మనం అందులో ఒక part, ఆ part గా ఇప్పుడు, ఇక్కడ కూర్చొని దీన్నిగురించి చర్చించ బోతున్నాం.

Sri V. B. Raju :—What about the other House ?

Sri T. Nagi Reddy :- The other House also may think on the same lines, Sir.

Sri V. B. Raju :- The other House accepts that it has been properly done.

Sri T. Nagi Reddy :- It is its right Sir. The other House might in its own goodness accept it and this House may not. That is a different matter. The other House has got its own fundamental rights, and the House there, might in its own reasoningh, decide it is not correct. When we pass a Bill you may decide one thing as correct here and that is not correct there ? There are many methods to be followed. Each Houst has a right. If any situation arises, we have to think it afresh. In a democracy Sir, it is not that we gain in the manner in which certain rights have been laid. Sometimes, due to certain circumstances, such questions do arise. జాగ్రత్తగా ఆలోచించి, Constitution కు ఏలాంటి భంగం కలుగకుండా, బైటపడడానికి అవసరం అయిన పద్ధతులు ఏర్పాటు చేసుకోవటం న్యాయం గాని,

ఆనాడు మీరు విన్నారు కాబట్టి. ఈ రోజు మీరు raise చేయడానికి వీలు లేదు అంటే—ఒక whole ను ఒక part ను separate చేయడానికి వీలు లేదని మీరు అన్నట్లయితే, అది చాలా dangerous precedent గా తయారవుతుంది.

The future will not look bright. Let me be very clear about it. The Joint Session will be in a fiasco. Let me be also very firm on what the Minister has told us about the procedure there and the procedure here.

Sri A. Madhava Rao :—One point to be considered is already the Governor's address was read over. It was read over and as a matter of fact, we are not questioning at this stage about it. But what we are saying is that the Motion of Thanks is there.

Mr. Speaker :— Well Sir, I am not disputing the right of the Members who raise a point of order at any stage and at any time whenever they want. There is no doubt at all on that point

Sri A. Madhava Rao :— As a matter of fact the proceedings and also the speeches went on also on these footing stages, no objection has been taken on the earlier day. Now that it can not be raised seems to be .....

Mr. Speaker :— I do not recognise that point at all. I said that they have got a right to raise a point of order. Why does he question again about it?

Sri A. Madhava Rao :— Whether Motion of Thanks has to be given.....

Mr. Speaker :— Motion of thanks is going to be a separate thing altogether. Please sit down.

Sri M. B. Raja Rao (Madakasira) :— Point to be placed before the House, Sir. Of course I am quite new to the Parliamentary law and Parliamentary procedure. But I have got my humble opinion. Law is mostly a matter of common-sense. Where there is no commonsense, it is not law, it is perhaps a jungle law. Another thing : Law should be a matter of spirit, not so much of letter.

Mr. Speaker :— You know what Dickens has said about Law.

Sri M. B. Raja Rao :— Yes, Sir.

Mr. Speaker :— Proceed.

Sri M. B. Raja Rao :— Law is a matter of spirit. Spirit is always constructive and so also commonsenes. So we should always think in terms of constructive ideas. Coming to the point in question, by the Governor not reading the address physically, what is it that has suffered. That is one point and the other is, if the Governor himself had come and physically read the address what is it that we would have gained. These two points have to be considered. If really, by the Governor's absence something has suffered we should not allow it. If really by the Governor's absence nothing has suffered, our commensense requires that we should go constructively and do things well. As regards the point whether we should address the

Advocate General, you are the supreme judge in this House. Nobody need be consulted. You are a very distinguished lawer yourself. So you should use your commonsense and decide it. That would be quite allright, Sir.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం) :— అధ్యక్షా, ఇప్పుడు గవర్నరు గారి ఉపన్యాసంపైన—ఈ సభలో తమరు గవర్నరుగారికి అతిథులని చెప్పి పూజ్య వావిలాల గోపాలకృష్ణయ్య, నాగిరెడ్డిగారలు ఒప్పుకున్నారు.

Mr. Speaker :— Again a second mistake.

శ్రీ పి. గున్నయ్య :— ఈ సభకు గవర్నరుగారి అతిథులైనటువంటి తమరు గవర్నరుగారి ఉపన్యాసాన్ని మాకందరికి అందజేశారు. బాగా చదువుకొన్నాము. గవర్నరుగారి ఉపన్యాసం మంచిదో చెడ్డదో మా దగ్గర పుస్తకాలు వున్నాయి. Opposition Leader గారైన గౌరవనీయులు అచ్చన్నగారు అన్నారు ఒక మాట. భూమిశిస్తు విషయంలో కొన్ని లక్షలు గవర్నమెంటు అనవసరంగా ఖర్చు పెడుతున్నారని గట్టిగా చెప్పారు. ఈ మహాసభను రెండు గంటల పాటు point of order కు వినియోగించారు. నేను సంహార పతంగా చెపుతున్నాను—నేను pleader చదువు చదవలేదు. రెండు గంటలు ఒక point of order విషయంలో discussion జరిగింది. ఒక్క నిముషం session సమావేశం అయితే లెక్కల ప్రకారం కనీసం అయిదో పదివేలో ఖర్చుపోతుంది. ఇలాంటి విషయం అధ్యక్షులు తమరు ఆంధ్ర రాష్ట్రానికే కాకుండా యావత్ ప్రపంచ సభాపతులు కూడా గ్రహించాలి. మేమంతా ఏ గ్రీవంగా పూజిస్తున్నాం. మీ కాలాన్ని కొంచంగా జాగ్రత్తగా సభ్యులందరూ వినియోగించుకుంటే ప్రజల కార్యక్రమాలు తొందరగా 10 రోజులలో అవవలసినది 6 రోజులలో పూర్తి పోతాయి. మన ప్రజలకు ఏదో విధంగా డబ్బు మిగిల్చినవాళ్ళం పోతాము. ఇది నూతనమైనటువంటి point of order. ఇదివరకే మా లీడరుగారు కూడా చదివారు. ఒక శాస్త్రంలో గవర్నరుగారిక్కి వంట్లో బాగలేనప్పుడు స్పీకరు చదివారని వుంది. ఆ చరిత్ర కూడా ఈ సభలో చదివారు. ఇది రెండవది అన్నమాట. గవర్నరుగారి ఉపన్యాసం, గవర్నరుగారి అనుమతిపైన ఆంధ్ర శాసనసభలో అధ్యక్షులవారు తమరు చదివినప్పుడు అది రెండవ ఘట్టం. అది చరిత్రలో వుంది. కాబట్టి దయచేసి ప్రజల యొక్క కష్టసుఖాలను గుర్తించి సభ్యులు తమరు ప్రభుత్వంలో వుండి పరిపాలిస్తున్న మా లీడరుగారు—పెద్ద సమస్యలు వున్నప్పుడు తమరు 'చాంబర్' లో వుంటారు. అలాంటప్పుడు మీతో చెప్పవచ్చు. ఏదైనా Point of order వున్నప్పుడు దానికి కూడా ప్రశ్నించే విధంగానే మైము నిర్ణయించాలి. అధ్యక్షా ! Point of order కు కూడా మైము నిర్ణయించాలి. ఆంధ్ర శాసనసభా కార్యక్రమాలను ముందుకు తీసుకుపోవటానికి—10 రోజులలో అవలసిన కార్యక్రమం నాలుగైదు రోజులలో పూర్తిచేసుకునేలాగ తోడ్పడాలని హృదయ పూర్వకంగా మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :— అధ్యక్షా ! ఇటువంటి అత్యంత ముఖ్యమైన విషయాన్ని సావధానంగా ఆలోచించవలసివుంది. ముఖ్య మంత్రిగారు దాటుకొని బయటకు తీసుకుపోవడానికి ప్రయత్నించడం అంత మంచిదికాదు. వారుచెప్పిన ఉదాహరణలు సంతృప్తికరంగాలేవు. సమ్మె పద్ధతిగా కూడాలేదు. వారుచెప్పరు గవర్నరుగారు గనుక వస్తూ వస్తూ గడపలో గనుక పడితేను—వారు కుర్చీలో కూర్చునిచెప్పలేని పరిస్థితులలో వుంటేఏమి చెయ్యాలని చెప్పారు. ఒకవేళ ఈ సమావేశంలో కూర్చున్న సభ్యులు అంతా కూడా వస్తూ వస్తూ గడపలో అవాంతర పరిస్థితులలో లోపలికి రాలేని పరిస్థితులలో ఏమి చెయ్యాలి అనే ప్రశ్న ఉత్పన్నమైతే ఏమిచెపుతారో అర్థంకాకుండా వుంది. Ordinance గవర్నరుగారి పేరుమీద issue అయింది. వారు Shall ను ఏవిధంగా అయినా ఉపయోగించుకోవచ్చు అంటున్నారు. గవర్నరు పేరుతో Ordinance ఏదైతే issue చేస్తుందో ఏదోపేరు పెట్టి Chief Minister గారు కూడా issue చెయ్యవచ్చా అని అడుగుతున్నాను. దీనికేమి సమాధానం చెపుతారు ? ఇది ముఖ్యంగా వారు చెప్పిన ప్రశ్నలకు సమాధానంగానీ, ఏదో ఈ విషయాన్ని చర్చించడానికిగానీ కాదు. ఈ విషయాన్ని సున్నితంగా ఆలోచించకపోతే Fundamental Rights వున్నవి. దానిమీద Supreme Court కు పోవడానికి హక్కువుంది. పోయిన సమావేశంలో కూడా తొందర తొందరగా నిర్ణయాలుచేసి ఎన్నోతప్పులు చేశామనే బాధమనలో వుంది. ఇప్పుడు ప్రప్రథమంలో యివన్ని గమనించకుండా ఏదో తొందరపాటుగా Session నుంచి బయట పడదామంటే ఇది ఒక రోజుతో పోయేదికాదు. సున్నితంగా ఆలోచించాలి. యింకా నాలుగు రోజులు ఆలస్యం అయినా నష్టంలేదు. చాలా జాగ్రత్తగా ఆలోచించాలని ప్రార్థిస్తున్నాను.

కార్మిక సమాచారశాఖల మంత్రి (శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ):— అధ్యక్షా ! ఈ ప్రశ్నలో శాసనసభ ప్రారంభం అయిందాలేదా, ఈ సమావేశన Order గా వుందాలేదా, అనే సమస్య, గవర్నరుగారి Address సరియైందా కాదా అనే సమస్య ఇప్పుడులేదు. ఈ 'రిజల్యూషన్' వచ్చినప్పుడు ఈ points raise చెయ్యవచ్చు. అయితే 'Session shall commence with the address of Governor' అంటే గవర్నరు Address లేకుండా ప్రారంభంకాదు అని అర్థం అయింది. కానీ 'At the commencement of the Session Governor shall address' అనివుంది. కావున Session ప్రారంభం కావడానికి Governor address pre-condition కాదు. ఒకవేళ 'The session shall commence with the address of Governor' అని అంటే Session commence కావడానికి pre-condition Governor Address గా వుండేది. కావున ఈ శబ్దాలు చాలా clear గా వున్నాయి ఒకవేళ Governor Address చెయ్యవలసివుంది అంటే అది Governor's right to address the House. It is not the right of the House. The House should hear Governor before it commences. Otherwise the Session shall not be taken as commenced, unless it is addressed by the Governor. That is not the sense of the Constitution. కావున ఈ Sessionలో Governor Address చేశాడాలేదా అనే సమస్య

లేకుండానే Session commence అవడానికి, pre-condition Governor address కాదని Session commence అయింది. నిన్న కూడా మనం Condolence resolution pass చేశాం. ఆ విధంగా చూస్తే Order లోనే ఈ Session వుందని నా అభిప్రాయం.

Mr. Speaker.— As I was telling the House, the same points which were raised on the 20th evening before I read out the address of the Governor, have been raised today also on a point of Order. No new points or reasons have been advanced by any of the Members to change my opinion. I hold the same view. The question is, where on grounds of ill-health or due to any other un-avoidable circumstances, the Governor who is to address the House is not in a position to be bodily present in the House and read the address, under such circumstances if he can authorize or delegate the powers of reading the address to any Presiding Officer, that is the only point. When the Address is read by some other person who is authorized by the Governor, does it make any difference? That is the point. As I observed the other day, simply because the address is read by a person authorized by the Governor, It does not cease to be an Address of the Governor. The only difference it makes is that the Governor is not able to be present bodily and read the Address; but does it cease to be an address? In my opinion, it does not amount to any irregularity or illegality. Even if some Members feel that it is technically an irregularity, as I was observing the other day, Article 212 of the Constitution says. .

"212 (1). The validity of any proceedings in the Legislature of a State shall not be called in qustion on the ground of any alleged irregularity of procedure."

శ్రీ జి. లచ్చన్న:— Art. 212 క్రింద స్పష్టంగా చెప్పబడిన విషయం ఏమిటంటే But, where the defect is not one relating to procedure, but affects the very constitution of the Legislature or either House thereof, owing to non-compliance with the provisions of the Constituiion or any other Law relating to its constitution, the entire proceedings of such legislature are void.

Mr. Speaker:— That is true. If the address is not given by the Governor, and presumably on his behalf, and if you still go on with the proceedings, then the whole procedure will be illegal. The address is before the House. It does not make any difference between the Governor coming and reading the address and somebody else on his behalf reading it.

శ్రీ జి. లచ్చన్న:- అది కాదండి. ఎవరైనా చదువవచ్చా. Only the President has got that power.

Mr. Speaker:— Where is the provision for the President to authorize somebody to read the Address? Where is the provision?

శ్రీ జి. లచ్చన్న:—ఇందులో slight difference వుందండి. గవర్నరు రానప్పుడు గవర్నరు తరపున చదవడానికి అధికారం President యివ్వాలిగాని గవర్నరే డెలిగేటు చేయడానికి power లేదనేది point.

Mr. Speaker:—There is no pointin in trying to complicate the matters, where there is no provision at all.

శ్రీ జి. లచ్చన్న:—గవర్నరు డ్యూటీస్‌ను డెలిగేట్ (delegate) చేసే అధికారం గవర్నరుకు లేదు. Only Pr sident has got that power.

Mr. Speaker:—Where is the provision ?

శ్రీ జి. లచ్చన్న:—గవర్నర్ల అధికారాన్ని delegate చేయడానికి రాష్ట్రపతికి అధికారం వున్నది తప్ప, తన అధికారాన్ని స్వీకరించి డెలిగేట్ చేసే అధికారం గవర్నర్లకు లేదు.

శ్రీ వి. పాలవెల్లి (చోడవరం):—అధ్యక్షా, గవర్నర్స్ అడ్రసు చదవాలి అనిలేదు. "Covernor shall address" అని వుంది. Governor's Address అన్నప్పుడు ఎవరైనా చదువవచ్చు, ఏదైనా ఏర్పాటు చేసుకోవచ్చు. కాని Governor shall address అన్నప్పుడు Governor bodily present కావాలి అనే అభిప్రాయాన్ని అది స్పష్టంగా స్ఫురింప చేస్తున్నది. అంచేత ఆ ప్రశ్న ఉదయించదు.

Mr Speaker:—I am not able to understand. Do you mean to say that there is provision 'that the Governor shall address', nobody else can read that address on his behalf ?

శ్రీ వి. పాలవెల్లి:—"Governors Address" అని లేదండి. Governor shall address" అని వుంది. Governor's address అని వుంటా ఎవరైనా చదువవచ్చు. కాని "Governor shall address" అన్నప్పుడు గవర్నరు bodily present కావాలనేది స్పష్టంగా ఋజువు అవుతుంది,

Mr Speaker:—It is the same point over and over again. The question is, if the Governor is not able to be present here bodily either on grounds of illhealth or due to unavoidable circumstances, whether that address can come before the House somehow or other.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల):—అధ్యక్షా, అధ్యక్షులు Ruling యిస్తూ వుండగా సభ్యులు మళ్లీ objections raise చేయడం సబబేనా?

Mr. Speaker:—Mr. G. Latchanna may not be justified. But the newly elected Members will be justified.

శ్రీ జి. లచ్చన్న:—మీరు ruling యింకా complete చేయలేదు. ఇప్పుడు మీరు ruling యివ్వబోతున్నారు. అందులో ఈ point కూడా consider చేయండి అని చెప్పడానికి అవకాశం ప్రతి member కూ వుంటుందనే విషయం మన పాత సభ్యులు ప్రగడ కోటయ్యగారు మరచిపోయినట్లున్నారు.

Mr. Speaker:—I am still of the same view. Even if it means a technical irregularity, it is not such a one as to vitiate the proceedings of this House .. ... ,, .Now, we can proceed with the business.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా. Article 212 క్రింద చెబుతున్నాను. "Courts not to enquire into proceedings of the Legislature. లెజిస్లేచరులో ఒక ప్రత్యేకమైన procedure కు సంబంధించిన విషయంపైన Courts లో question చేయకూడదు అని మాత్రమే వుంది కాని అది యిప్పుడు మనం చర్చిస్తున్న Constitution విషయం గురించి apply కాదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇప్పుడు లచ్చన్నగారు చెప్పింది కూడా అదే.

Mr. Speaker;—These are the proceeding of the House. And if somebody who is not a Member of the House sits in the House, certainly one can go before a Court of Law. But this cannot be questioned in a Court of Law. That is my view.

Sri G. Latchanna:—It is not merely a procedural matter. It is right empowered by the Constitution

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మద్రాసు హైకోర్టులో ఇటువంటి point మీదనే ఒక కేసు పెడితే అటువంటి విషయంలో intervene అయ్యే హక్కు Court కు వుందని చెప్పారు. హక్కు మాత్రం స్థిరపరచుకొని కేసు కొట్టేశారు. కనుక వాళ్లకు హక్కువుంది.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, మంత్రి వర్యులు నిర్వహించే విధానాన్ని చూసినట్లయితే వీరే గవర్నరు గారితో "మీరు యిక్కడకు రానక్కరలేదు, మేమే చదివేస్తాం" అని ఏమైనా అన్నారా అనే అనుమానం నాకు కలుగుతోంది.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు):—అధ్యక్షా, మన మంత్రిగారు గవర్నరుగారికి యిష్టం వుంటె రావచ్చు, లేకపోతే లేదు అని చెప్పారు. అసలు గవర్నరుగారు, నేను అసెంబ్లీకి రాను చదవను అంటే అప్పుడు ఏమి చేయాలి? వారు ఇంకొకటి ఏమి చెబుతున్నారంటే—నిన్న కండొలేన్సు కూడా మువ్ (move) చేశాము కాబట్టి యింకా దీనిమీద చర్చ అనవసరం అన్న ధోరణిలో మాట్లాడుతున్నారు నేను చెప్పేది ఏమిటంటే—ఎవరైనా ఒక తప్పు చేసినప్పుడు, ఆ తప్పును మనం వెంటనే పట్టలేనప్పుడు, పది రోజులలో, 20 రోజులలో పోయిన తరువాత ఆ తప్పును పట్టకోవడం సహజం. ఆ విధంగా పట్టుకున్నప్పుడే అతన్ని శిక్షించడం అనేది మనం చేస్తున్నాం. అదే విధంగా ఎప్పుడైతే తప్పును మనం తెలుసుకున్నామో అప్పుడు దాన్ని గురించి అడిగే హక్కు మనకుంది. ఆ హక్కును వినియోగించుకునే హక్కు మనకు ఎప్పుడైనా వుంది. కాబట్టి జరిగిందేదో జరిగిపోయింది. యిక దాన్ని గురించి ప్రసక్తి అనవసరం అనుకునే కంటే, జరిగింది తప్పా రైటా అని నిర్ణయించుకుని సరైన మార్గంలో వెళ్లాలని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:— It is a matter of procedure. Under Article 212 of the Constitution of India, 'the validity of any proceedings in the Legislature of a State shall not be called in question on the ground of any alleged irregularity of procedure . Every citizen has a right to question the validity of the procedure here. On that ground we need not be frightened.

Sri Vavilala Gopalakrishnaiah:— The Court has said that they have got the right to intervene. Courts ముట్టుకోకూడదని bar చేసినవి, మాకు హక్కుఉందని వారు చెప్పారు. They have entertained the case though finally the case was rejected on merits.

Mr. Speaker:— The High Court might say one thing. Let us not go into controversial issues.

CONDOLENCE MOTIONS

re:- Demise of Sri G. Venkata Reddy Naidu, former M. L. A.

Sri K. Brahmananda Reddy:— Sir, with the permission of the Chair, I beg to move the following resolution:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri G. Venkata Reddy Naidu, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker:— Motion moved.

శ్రీ పి. సుబ్బయ్య:— House adjourn కావడం గురించి call attention motion, adjournment motion యిచ్చి వున్నాను.

Mr. SPEAKER: We do not include them in the agenda.

శ్రీ పి. సుబ్బయ్య:... Question hour లేదు కాబట్టి అది రాకుండా పోయింది. అందువల్ల address కాకముందే అది raise చేయవలసిన Pointగా పెట్టుకున్నాము.

Mr. SPEAKER: The hon. Members can raise that after this resolution.

శ్రీ పి. సుబ్బయ్య:— మాకు యివ్వలేదు.

Mr. SPEAKER: Usually we do not include them in the agenda.

శ్రీ పి. సుబ్బయ్య :— Condolence ఎవరిది? వారిని గురించి ఏమి చెప్పాలనేటువంటిది కావాలి.

Mr. SPEAKER: That is not usually done.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడుగారు 1896 లో జన్మించారు. నర్సాపురం హైస్కూలులో చదివి రాజమండ్రి ఆర్ట్సు కాలేజీలో వారు గ్రాడ్యుయేటు అయినారు. తరువాత 1918 లో he was called to the war. తరువాత District Board members గాను, తాలూకా బోర్డు Vice President గానూ చాలా కాలం పని చేశారు. ఆంధ్ర యూనివర్శిటీలో కూడా కొంత కాలం పని చేసినారు. కృష్ణా జిల్లా Educational Council కు Vice President గా పని చేశారు. తరువాత పశ్చిమ

గోదావరిజిల్లా బోర్డు సభ్యులుగా వుంటూ 1937 సంవత్సరంలో వారు పశ్చిమ గోదావరి జిల్లా బోర్డు అధ్యక్షులు అయినారు. మొట్టమొదట 1937 జనరల్ ఎన్నికల్లో వారు మద్రాసురాష్ట్ర అసెంబ్లీ సభ్యులు అయినారు. మన అసెంబ్లీలో కూడా 55 లో సభ్యులుగా వున్నారు. 56 నుంచి 59 వరకూ మనకు law మినిష్టరుగా పని చేశారు. చాలా పెద్దలు. ఆయన మరణం వల్ల పశ్చిమ గోదావరి జిల్లాకే గాక రాష్ట్రానికి కూడా తీరనిలోటు జరిగిందని నేను భావిస్తున్నాను. మన అసెంబ్లీలో ఎంతో చక్కగా కార్యక్రమాన్ని జరిపి సౌమ్యులుగా వుండి ప్రజల యొక్కేగాక మనందరి అభిమానాన్ని చూరగొన్నారు కొంత కాలం నుంచి వారు అస్వస్థగా వున్నారు. నేను కూడా నర్సాపురం వెళ్ళినపుడు వారిని దర్శించాను. వారు 6-1-1968న చనిపోయారు. వారికి 4గురు కొడుకులు ఒక కుమార్తె వున్నారు. వారి అల్లుడు వున్నత ఉద్యోగము చేస్తున్నారు. ఒక కుమారుడు Practice చేస్తున్నారు వారి పెద్ద కొడుకు, అల్లుడు నాకు బాగా తెలుసు. ఏమైనా పెద్దలైనటువంటి వెంకటరెడ్డినాయుడుగారు చనిపోవడం ఆంధ్రదేశానికి తీరని లోటు జరిగిందని భావిస్తున్నాను. మరి ఈ సందర్భంలో ఈ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెడుతూ వారిఆత్మకు శాంతికలుగాలని మన House యొక్క sympathy members of the family కి convey చేయాలని కోరుతూ నేను ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ జి లచ్చన్న:— సభా నాయకులు ప్రవేశపెట్టినటువంటి సంతాప తీర్మానాన్ని స్వతంత్రపార్టీ పక్షంగా మేము పూర్తిగా బలపరుస్తున్నాము. గ్రంధి వేంకటరెడ్డినాయుడుగారి మంచి చెడ్డలు స్వయంగా తెలుసుకొనే అనుభవం లేకపోయినప్పటికి వారిని గురించి ఆంధ్రదేశంలో రాజకీయ రంగంలో justice party లో ప్రతిష్ట ప్రతిభ కాలంలో కొంతమంది నాయకులలో ఆయన ఒకరని ఏమాత్రం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలోగాని పూర్వపు మద్రాసురాష్ట్ర రాజకీయాలలోగాని పరిచయం వున్నటువంటి ప్రతిఒక్కరు ఎరిగినటువంటి నగ్నసత్యం. పశ్చిమగోదావరిలో అనేక సంస్థలు, ఉద్యమాలు, institutions నిర్మాణం చేయడంలో చాలా కృషి చేసిన పెద్దలు. రాజకీయ లలో ప్రవేశించినప్పటి నుంచి వారికి వృద్ధాప్యం వచ్చి రాజకీయాల నుంచి విరమించిన తరువాత తమపట్ల ఆ ప్రజలకు ఒకే విధమైనటువంటి గౌరవభావం కలిగిన పరిస్థితికూడా మనమంతా ఎరిగినదే. అటువంటి పెద్దలు గతించిపోయినందుకు ఈ సంతాప తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ వారి కుటుంబానికి, బంధు మిత్రులకు మా పార్టీ తరపున సానుభూతి అందచేస్తున్నాము.

శ్రీ ఎస్. వేమయ్య:— అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి సంతాప తీర్మానాన్ని మా పార్టీ తరపున బలపరుస్తున్నాము. వారి కుటుంబ సభ్యులతో నాకు దాదాపు 20 సంవత్సరాల నుంచి పరిచయం వుంది. నాయుడుగారు మన శాసన సభలో సభ్యులుగాను, మంత్రిగానూ వుండి చాలా శాంతమైన స్వభావం కలిగివుండేవారు. మితభాషి, నిర్మైనా

విషయాన్ని తెలియజేయడంలోను జాప్యం చేయనటువంటివారు. అటువంటివారు చనిపోవడం మనకు కొంత నష్టమే. ఈ సందర్భంలో వారికి, వారి కుటుంబానికి మనం ఈ శాసన సభ తరఫున సంతాపాన్ని తెలియజేస్తున్నాము. దానికి మా పార్టీ తరఫున ఆ సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాము.

శ్రీ టి. నాగిరెడ్డి:— అధ్యక్షా! నాకు వెంకటరెడ్డినాయుడుగారితో నాకు పరిచయం లేదు విడికిడి తప్పితే. వారు చాలా పెద్ద పెద్ద పదవులనే అధిష్టించారు. మొత్తంమీద నేను మొన్న చెప్పినట్టుగానే మనం ఒక దశ నుంచి యింకో దశకు పోతున్న సందర్భంలో ఒక దశకు నాయకత్వం వహించినటువంటి వారు వరుసగా మనమంచి వెళ్ళిపోతున్నటువంటి సమయం యిది. దాదాపు వారి రాజకీయాలతో నాకు సంబంధం లేకపోయినా ఈనాడు ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి తీర్మానాన్ని నేను బలపరుస్తూ వారి కుటుంబానికి, వారికి మన house తరఫున సానుభూతిని అందజేయాలని కోరుతున్నాను.

శ్రీ యం. వీరరాఘవరావు (ప్రత్తిపాడు) :— అధ్యక్షా! వెంకటరెడ్డినాయుడుగారి మరణం విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని కూడా ఈ సభ ద్వారా తెలియజేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా! వెంకటరెడ్డినాయుడుగారు ఆనాడు జస్టిసుపార్టీలో ఏ వున్నత స్థానంలో వున్నారో కాంగ్రెసులో చేరిన తరువాతకూడా వారువున్నత స్థానంలోనేవున్నారు. అందుచేత ఏ రాజకీయాలువచ్చినప్పటికి వారు మాత్రం తన స్థానాన్ని అంటిపెట్టుకుని ఆంధ్రదేశానికి సేవచేశారు. వారు లా మినిష్టరుగా వున్నప్పుడు ఎవరు ఏమిచెప్పినా ఆలోచిస్తామన్నారేగాని ఎక్కువ పనులు చేయకుండానే వెళ్ళిపోయారు. వారు పశ్చిమ గోదావరిజిల్లా బోర్డు అధ్యక్షులుగా పనిచేశారు. బొబ్బిలిరాజాగారి హయంలో యేర్పాటుచేయబడిన చిన్న చిన్న జిల్లా బోర్డుల్లో కూడావారువున్నారు. అప్పుడు మన ముఖ్యమంత్రిగారుకూడా ఒంగోలుజిల్లా బోర్డుకు అధ్యక్షులుగావున్నారు. ఆ విధంగావారు కొంత ప్రజాసేవచేశారు Education మీద ఆయనకు చాలా శ్రద్ధ ఉండినది. Backward communities యొక్క education చాలా ఎక్కువ కృషిచేశారు. అందువల్ల వారు పోవడం ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో, Backward communities education విషయంలో కొంత నష్టం వచ్చిందని చెప్పవలసియున్నది. వారు పోయినందుకు వారి కుటుంబానికి నా సానుభూతిని తెలుపుతున్నాను.

మద్యపాన నిషేధ ఎక్సైజ్ శాఖలమంత్రి (శ్రీ టి. వి. రాఘవులు) :— సభానాయకులు ప్రవేశపెట్టినటువంటి మరణసంతాప తీర్మానమును బలపరుస్తూ పశ్చిమ గోదావరి వాస్తవ్యులు, ప్రముఖ రాజకీయవేత్త, ప్రజాసేవకులు అయినటువంటి శ్రీనాయుడుగారి మరణానికి సంతాపము తెలియజేయవలసియున్నది. శ్రీనాయుడుగారు సౌమ్యులు, శాంతస్వభావులు, న్యాయవాదవృత్తికి చెంది

ఉన్నప్పటికి, రుజుప్రవర్తన విషయంలో చాలా ఆదర్శప్రాయమైనటువంటివారు, అంతేకాకుండా, జీవితములో హెచ్చుభాగము ప్రజాహిత కార్యకలాపాలకు అంకితంచేయడమే కాకుండా, కులాతీతమైనటువంటి మనస్తత్వం, సాంఘికంగా అధోగతిలో వెనుకబడి ఉన్నటువంటి వారికి సహాయపడాలి అనేటటువంటి సేవాతత్పరత కలిగినటువంటివారు. మొదట కర్నూలులో ఉండగా ఇక్కడ శాసనసభలో ఉంటూ మనతో సహచరులుగా ఉండడమేకాకుండా మంత్రిపదవిని అలంకరించి మన ఆంధ్రరాష్ట్రానికీకూడా వారుసేవచేశారు. వారు చాలా సౌమ్యులు, నిరాడంబరులు, అంతేకాకుండా, ఆర్థిక విషయాలలోకూడా చాలా నీతిగా ఒక రుజుప్రవర్తన కలిగినటువంటివారు. మన యువకతరాలవారందరికి కూడావారు ఆదర్శప్రాయులు. జాతస్య మరణం ధ్రువం అన్నారు, అందుచేత ఎప్పుడు చనిపోయినారు అనేది ప్రధానంకాదు. ఉన్నంత కాలమంతాకూడా వారి జీవితాన్ని కేవలం సంఘశ్రేయస్సుకు మాత్రం వెచ్చినటువంటి మహనీయులు. రాజకీయాలలో అనేక ఒడుదుడుకులు ఉండవచ్చు, వారి నిర్ణయాలు వారు స్వేచ్ఛగా చేసుకొని ఉండవచ్చు, అంతమాత్రంచేత వారి గొప్పతనానికేమీ కొదవరాలేదు. Senate లో ఉన్నప్పుడు వారు విద్యా విషయంలో చక్కని నిర్ణయాలు చేస్తూవచ్చారు, వీరికి, అప్పుడు రిజిస్ట్రారుగా ఉన్నటువంటి గోపాలస్వామిగారికి బంధుత్వమేకాకుండా వారి అభిప్రాయాలలోకూడా అనేక రకాలైన సన్నిహితత్వం ఉంటూఉండేది ఆంధ్ర యూనివర్శిటీ భవిష్యత్తును తీర్చిదిద్దటంలో చాలా ఆసక్తి చూపినవారిలో వారుకూడా ఒకరు అని మనవిచేస్తున్నాను, అటువంటివారు పోవడంలో మా జిల్లాకు తీరనిలోటు, అంతేకాకుండా, రాష్ట్రానికి కూడా గొప్పలోటు అని మనవిచేస్తూ శ్రీ గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి సంతాపాన్ని అందజేయాలని, పరమేశ్వరుడు వారి ఆత్మకు శాంతికలుగజేయాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—అధ్యక్షా, వెంకటరెడ్డి నాయుడుగారు మా జిల్లా వాస్తవ్యులు, అందుచేత వారిని గురించి చెప్పాలని అనుకొంటున్నాను. వారి రాజకీయ జీవితము అయిపోయినప్పటికి, మేము ఇంకా రాజకీయాలలోకి ప్రవేశించలేదు. వారి యొక్క పేరుచెప్పుకోవడం మాత్రం మాకు తెలుసు, కాబట్టి అటువంటి వారి యొక్క జీవితాన్ని ఆదర్శంగా చేసుకొని మేమందరూ కూడా ముందుకు వెళ్లుతామని ఆశిస్తూ వారియొక్క కుటుంబానికి నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రి గారు, ప్రతిపక్ష నాయకులు, గౌరవ సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయాలతో నేను సంపూర్ణముగా ఏకీభవిస్తున్నాను. వారితో నాకు స్వయముగా పరిచయము ఉండేది కాదు. కాని 1950 నుంచి 1962 వరకు ఇదే శాసన సభలో సభ్యులుగా ఉండేవారు. నేను కూడా అప్పుడు ఆయసభ్యుడుగా ఉంటూ ఉండేవాడిని, అయిన చాలా నెమ్మదిపరుడు బహుశా 2, 3 సంవత్సరాలు వారు మంత్రిగాకూడా పనిచేశారు అనుకొంటాను. గోపాలకృష్ణయ్య

గారు చెప్పినట్లు వారిదగ్గరకు ఎవరు ఏమిచెప్పినా ఆలోచిస్తామని చేప్పేవారు, కాని దాని పర్యవసానము మాత్రము ఉండేది కాదేమో తెలియదు. మరి వారి ఇబ్బందులేమిటో తెలియదు. కాని అన్ని విషయాలు క్షుణ్ణంగా ఆలోచించుకొని చేస్తూ ఉండేవారు. చాలా మంచివారు. వారు వివిధ హోదాలతో రాష్ట్రానికి సేవచేశారు. వారు పోవడం అనేది మనకు చాలా నష్టమని నేను భావిస్తున్నాను. వారి ఆత్మకు పరమేశ్వరుడు శాంతి కలుగజేయుగాక యని ప్రార్థిస్తున్నారు.

గౌరవ సభ్యులు దయచేసి ఒక నిముషము సేపు వారి గౌరవార్థం నిలబడవలెనని కోరుతున్నాను.

Mr. Speaker:— The question is:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri G. Venkata Reddy Naidu Garu, former member of Andhra Pradesh Legislative Assembly and convesys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted *nem con*, all the members standing in silence for a minute

re: DEMISE OF SRI PARVATHA GURRAJU, FORMER M. L.A.

Sri K. Brahmananda Reddy:— Sir, I beg to move:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Parvatha Gurraju, former member of the Andhra Pradesh Legislative Assembly, and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker:— Motion moved.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా. పర్వత గురురాజుగారు ప్రత్తిపాడు నియోజక వర్గమునుంచి ఎన్నుకోబడినారు, 1955 సంవత్సరంలో. 7 సంవత్సరముల కాలం పాటు ఈ సభలో సభ్యులుగా పనిచేశారు మరి మిత భాష. అక్కడ స్థానికంగా ఉన్నటువంటి సంస్థలో పనిచేశారు, వారు. Active గా Congress సంస్థలో పనిచేసినటువంటివారు. రాష్ట్ర శాసనసభ సభ్యులుగా ఉండినారు. తరువాత Co-operative Land Mortgage Bank Prattı Padu కు అధ్యక్షులుగా కూడా పనిచేశారు. చాలా చిన్నతనములోనే చనిపోయినారు. 40 వ ఏడులోనె. వారికి సంతానం కూడా పెద్దది. నలుగురు కొడుకులు. అయిదుగురు కూతురులు. అయినా కొంతవరకు ఆర్థికస్తోమత ఉన్నకుటుంబము అనే అనుకొంటున్నాను. ఏమైనప్పటికీ, యువకులైనటువంటివారు అనేక సంవత్సరాలపాటు, ముఖ్యంగా East Godavarı రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించినటువంటి స్నేహితులు అకాలంగా మరణించినందుకు మనందరం చింతిస్తున్నాము. వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియపరచాలని ఈ తీర్మానం ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న:—అధ్యక్షా, కీర్తిశేషులు గురురాజు గారితో సహచర్యము శాసనసభ ద్వారా పొందే అవకాశం ఉండెను. వారి గ్రామానికికూడా 2, 3 సార్లు వెళ్లి ఉండినాను. అక్కడ వారుకొన్ని సభలు ఏర్పాటుచేసి మమ్ములను ఆహ్వానించడం కూడాజరిగింది. వారుచాలా సౌమ్యులు, చాలా పట్టుదలగలవారు. చాలాఉత్సాహ వంతులు, ఏదైనా కార్యము తలపెట్టినట్లయితే అది తప్పకుండా సాధించాలనే పట్టుదల కలిగినటువంటి కొద్దిమంది వ్యక్తులలో వారు ఒకరు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు చాలా చిన్నతనంలోనే, యువకులుగా ఉండగానే రాజకీయ రంగములో పరపతి ప్రాబల్యం పెత్తనం సంపాదించి నటువంటి కొద్దిమంది యువకులలో వారొకరు. వారు గతించి పోవడం అనేది కొంతవరకు స్థానికంగా ఆ జిల్లాలో కొంత ఉద్యమానికి తీరని లోటు అని తప్పకుండా చెప్పవలసియున్నవి. వారి యొక్క ఆత్మ శాంతికి భగవంతుడు శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య:— అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, ముఖ్యంగా వారు మాకు సహచరులుగా ఉండినారు కాబట్టి, ఇతర విషయాలలో రాజకీయంగా ఉన్నప్పటికీ, వారు చనిపోయిన దానికి మా పార్టీ తరఫున వారి కుటుంబానికి సంతాపము తెలియజేస్తూన్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి:—అధ్యక్షా, ఏడు సంవత్సరములు శాసనసభ్యులుగా ఉన్నారని అన్నారు, మితభాషి అన్నారు మన ముఖ్యమంత్రిగారు. అంతే, నేను చేసినన్ని తప్పులు చేసి ఉండరు. మితభాషి కాబట్టి మరి, పట్టుదల గలిగిన వారు అన్నారు మన లచ్చన్నగారు. కాబట్టి ప్రతిపక్షానికి ఉన్నటువంటి పట్టుదల వారికి ఉండి ఉంటుంది, అని అభిప్రాయపడుతున్నాను. వారు ఏ పార్టీలో ఉన్నప్పటికీ, మంచి లక్షణాలు కలిగినటువంటివారు, మాజీ శాసన సభ్యులు కాబట్టి వారు చనిపోయిన దానికి కమ్యూనిస్టు పార్టీ తరఫున నేను నా సంతాపాన్ని తెలియ జేస్తున్నాను.

శ్రీ ఎం వీర రాఘవరావు:—అధ్యక్షా, స్వర్గీయ శ్రీ పర్వత గుర్రాజు గారి మరణం సందర్భంలో ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. శ్రీ గుర్రాజు గారు 1950లో పత్తిపాడు అసెంబ్లీ నియోజక వర్గంనుంచి శాసనసభకు ఎన్నికై 1962 వరకు సభ్యులుగా ఉన్నారు. కాకినాడ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డైరెక్టరుగా చాలా కాలం పనిచేసి వైస్ ప్రెసిడెంటుగా కూడ ఎన్నికై సేవ చేసినారు. 1962లో పత్తిపాడు లేండ్ మార్టుగేజు బ్యాంక్ అధ్యక్షులుగా ఎన్నికైనారు. వారు చాలా కాలం పి. సి సి. సభ్యులుగా ఉండినారు. వారి మరణం ఏ విధంగా సంభవించిందో కొద్దిగా చెప్పదలచుకొన్నాను. ఫిబ్రవరి 18వ తేది రాత్రి గాంగ్రెసు పార్టీ తరఫున పని చేస్తున్న కార్యకర్తలు కొందరు శంఖవరం హరిజన పేటలో ప్రవేశించగా వారిని హరిజన పేటలోకి రావద్దని ఆటంక పరచారనే కారణంతో హరిజనులను కొట్టి బాధపెట్టుతుండగా, ఇద్దరు, ఆడవాళ్లు

వెళ్లి చంపేస్తున్నారని గుర్రాజుగారితో చెప్పినందువల్ల ఆయన ఆవార్త వినగానే blood pressure down అయి అక్కడే కూలిపోయి తదుపరి డాక్టర్లువచ్చి చికిత్సచేసిన తర్వాత 19వ తేది ఉదయం గం. 7.30 లకు కన్నుమూశారు. వారు వారు చాలా ఉన్నత కుటుంబీకులు. వారియొక్క ప్రజాసేవ గురించి ముఖ్య మంత్రిగారు చెప్పినదానితో ఏకీభవిస్తున్నాను. వారి కుటుంబానికి నా సాను భూతి యీ సభ ద్వారా తెలియపరుచుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూర్చా లని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, శ్రీ గుర్రాజుగారితో కర్నూలు శాసనసభలోను విశాలాంధ్ర ఏర్పడిన తర్వాత హైదరాబాదు శాసన సభలోను, ఏడు సంవత్సరాలు కలసి ఉండటం తటస్థించింది. మంచి స్నేహ పాత్రులు సహృద్భావం కలిగినవారు మాల్లాకులోనే ఉండేవారు. ఎప్పుడూ కలుస్తూండేవారు. సామాన్య బీద జనుల పరిస్థితులు విచారించి సేవ చేయా లనే కుతూహలం కలిగిన మనిషి. వారి సేవలోనే రాఘవరావుగారు చెప్పినట్లు ఆదుర్దాతో మరణించినట్లు తెలుస్తోంది. వారి కుటుంబానికి సానుభూతి తెలు పుతూ వారి ఆత్మకు శాంతి చేకూర్చుగాక యని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు:— అధ్యక్షా, మరణించిన శాసన సభ్యుడు శ్రీ గుర్రాజుగారిని గురించి మాకు తెలియకపోయినా ఇక్కడవారిని ఎరిగిన గౌరవ సభ్యులు వారి గుణగణాలను గురించి తెలియజేశారు. జనసంఘం తరఫున కూడ మా సానుభూతిని తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన సంతాప తీర్మానమును బలపరుస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—గౌ. సభ్యులారా, ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్ష నాయకులు, యితర గౌ. సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయములతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. గుర్రాజుగారు నాతో కొంత సన్నిహితంగా ఉండేవారు. శాంతి స్వభావులు, ఎప్పుడు చిరునవ్వు ఆయన నవ్వుతూ ఆనం దంగా ఉండేవారు. ఎప్పుడూ విసుక్కున్నట్లుగాని లేక మరో విధంగా ఉన్నట్లు గాని కనిపించేవారుకారు. నాకు వారికి ఎలాంటి రాజకీయ సంబంధం లేకపో యినా వ్యక్తిగతంగా నా ఎడల వారికి భక్తి గౌరవాలు ఉండేవి. అప్పుడప్పుడూ కలుసుకొంటూ ఉండేవారు. 1962లో తిరిగి పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత హైదరాబాదు వచ్చినప్పుడల్లా కలుసుకొని మంచి చెడ్డలు విచారిస్తూండేవారు. వారికి 60 సంవత్సరములు పూర్తిగాకముందే మరణించడం వారి కుటుంబానికే గాక రాష్ట్రానికి నష్టం కలిగించవని భావిస్తున్నాను. వ్యక్తిగతంగా చాలా సంతాప కరమైన విషయం. భగవానుడు వారి ఆత్మకు శాంతి కలుగజేయుగాక యని ప్రార్థిస్తూ గౌ. సభ్యులందరూ ఒక నిమిషం లేచి నిలబడవలెనని కోరుతున్నాను.

Mr. Speaker :– The question is :

"That this House 'Places on record its deep sense of sorrow at the demise of Sri Parvatha Gurraju, a former member of the Andhra Pradesh Legislative Assembly, and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted *nem con*, all the members standing in silence for a minute)

ANNOUNCEMENT

re :– PANEL OF CHAIRMEN

Mr. Speaker :– I am to announce to the House that I have nominated the following members to be the Panel of Chairman :

Sri P. Gunnayya

Smt. Rama Kumari Devi

Sri V. Palavelli

Dr. T. S. Murthy

re :–PROGRAMME OF ELECTION TO THE POST OF DEPUTY SPEAKER :

Mr. Speaker :– I am to announce to the House that under Rule 8 of the Andhra Pradesh Legislative Assembly Rules, the election of the Deputy Speaker shall be held on the 29th March, 1967. The nomination paper for the election of the Deputy Speaker shall be delivered to the Secretary before 12 Noon on the 28th March, 1967 and such papers shall be delivered to the Secretary, in person, either by the proposer or by the seconder or the candidate nominated.

re :– Time limit for the receipt of amendments to the Motion of Thanks on the Governor's Address :

Mr. Speaker :– I am to announce to the House that the amendments to the Motion of Thanks to the Governor's address will be received by the Secretary upto 3 PM on 24–3–1967, i.e., tomorrow. The amendments given notice of will be taken up on 26–3–1967.

PAPERS LAID ON THE TABLE

ANDHRA PRADESH SUGARCANE (REGULATION OF SUPPLY AND PURCHASE) AMENDMENT ORDINANCE, 1967.

The Minister for Agriculture (Sri P. Thimma Reddy :– Sir, I beg to lay on the Table a copy of Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Ordinance, 1967. (Ordinance No. 1 of 1967) published in the Andhra Pradesh Gazette, Part IV B, Extraordinary dated the 4th February, 1967, as required under Article 213 (2) (a) of the Constitution.

Mr. Speaker :– Paper laid on the Table.

BUSINESS OF THE HOUSE

Sri P. Subbiah :– What happened to my adjournment motion Sir ? రాష్ట్ర వ్యాప్తంగా హౌస్ సర్జన్లు చేస్తున్న Strike గురించి —

Mr. Speaker :– Some notice under Rule 74 was given by several members and it was admitted. The names of the members who have given other notices can also be clubbed with that.

(శ్రీ) వావిలాల గోపాల కృష్ణయ్య:- ఆ సబ్జెక్ట్ మీద నేను కూడా నోటీసు ఇచ్చాను.

Mr. Speaker :- The same thing in your case also. Under Rule 74, it is admitted. Now Dr. T. V. S. Chalapathi Rao may move the motion.

MOTION ON ADDRESS BY THE GOVERNOR

Dr. T. V. S. Chalapathi Rao (Vijayawada-East) :- Sir I beg to move :

' That an Address be presented to the Governor as follows:

That the Members of the Andhra Pradesh Legislative Assembly assembled in this Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to both the Houses of the Legislature assembled together on the 20th March, 1967.

(At this stage, Smt. Rama Kumari Devi, member Panel of Chairman, was about to occupy the Chair)

Sri C. V. K. Rao :- I raise a point of order, Sir.

Mr. Speaker :- You are placing everybody in a delicate position when a lady member is about to occupy the Chair. For the first time, she is going to occupy the Chair and you cannot ask her to give a ruling.

Sri C. V. K. Rao :- I thought a member is discussing with you. Well, I will sit down and let the lady occupy the seat.

Mr. Speaker :- Let me hear your point of order.

శ్రీ సి. వి. కె. రావు:— ఇప్పుడు సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానంలో చిన్న అమెండ్ మెంట్ చేర్చి ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను-అందులో ఆ అడ్రెసు గవర్నరుగారు actual గా deliver చేయలేదు గనుక 'made to deliver' అని చేర్చాలి-

Mr. Speaker :- There is no point in requesting a member to make an amendment.

Sri C. V. K. Rao :- It will be better. That was discussed already.

Mr. Speaker :- He has got a right to move an amendment itself. Let him send notice of his amendments.

Sri C. V. K. Rao :- I am pointing out about the correctness, Sir.

శ్రీ ఎస్. వేమయ్య:—అధ్యక్షా, Amendments యివ్వడానికి తమరు time యిచ్చారు. ఇప్పుడు సి. వి. కె. రావుగారు చెప్పిన విధంగా amendment ఇస్తే బాగా వుంటుందనే ఉద్దేశ్యంతో ఉదయం రాగానే amendment యిచ్చాము. Through Speaker చదవబడింది. కాబట్టి అవిధంగానే దీనిని ప్రవేశపెట్ట చదవాలనే ఉద్దేశ్యంతో ఈ ఉదయం సవరణ యిచ్చాను. ఆ amendment ఏ విధంగా ఉండాలో early morning నేను, శివయ్యగారు కలిసి సి. వి. కె. రావు గారు చెప్పిన విధంగా ప్రవేశ పెట్టాలని amendment యిచ్చాము. ఇతర

amendments కు time యిచ్చారు. We have already given our amendment.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Correctness లేదు. Deliver అని ఉన్నది. For the Address of Governor to both Houses అని ఉంటే సరిపోయేది కాని అట్లాలేదు. "That the members of the Andhra Pradesh Legislative Assembly assembled in the Session are deeply grateful to the Governor for the Address" అన్న తరువాత "which he has been pleased to deliver" అనేది వుండకూడదు. అది తీసివేసి addressed to both the Houses అని వుంటే సరిపోతుంది.

Mr. Speaker :—Very good. That will be done.

[Smt. Ramakumari Devi in the Chair]

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు:—గౌరవ సభ్యులు వావిలాల గోపాల కృష్ణయ్యగారు raise చేసిన అభ్యంతరానికి దాదాపు రెండు గంటలసేపు చర్చ జరిగిన తరువాత అధ్యక్షులవారి final ruling కూడ వచ్చినది ఇప్పుడు మళ్ళీ 'that he has been pleased to deliver to both the Houses' అనేదానికి అభ్యంతరం చెబుతున్నారు. He has been pleased to deliver to both the Houses. Whether he has done it by himself or not, there is no further point in raising that issue. I hope the member would obey the ruling of the Chair

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇప్పుడు నేను point of order raise చేసిన తరువాత స్పీకరుగారు ruling యిచ్చారు. ఆ అక్షరాలు ఉంచడం బాగాలేదు అన్నారు. అది మీరు వినలేదు. అందువల్ల నేను దానిని మీ notice కు తీసుకువస్తున్నాను. Contradict చేస్తారు ఎందుకు? మిమ్మల్ని నేను మళ్ళీ contradict చేయడం ఇదంతా ఎందుకు ?

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—అధ్యక్షా, బ్రహ్మానంద భరితమైన మూడవ శాసనసభకు తమరు ఏకగ్రీవంగా సభాపతిగా ఎన్నికైన తరువాత తమరిని అభినందించే అవకాశం నాకు లభించినందువల్ల ఆ పని యిప్పుడు పూర్తి చేస్తున్నాను. తమయొక్క దేశభక్తి, త్యాగనిరతి, స్పీకరుగా తమ ప్రతిభ అన్నిటికంటె మీ నిష్పాక్షిక వ్యవహారణవల్ల తమరు మరొకసారి సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం కలిగినందుకు అభినందిస్తున్నాను. మిత్రులు నాగిరెడ్డిగారు మాట్లాడుతూ తమ ఆరోగ్యాన్ని జాగ్రత్త పెట్టుకోవలసిందని సలహా యిచ్చారు. ఇంగ్లండ్‌లో ఒక డాక్టరుగారికి ఈ విధమైన వ్యాధి ఉండేది. ఆ రోజులలో వైద్యం యింకా advance కాలేదు. డాక్టరుగారు ఏమి చెప్పారంటే—My life is in the hands of those who choose to worry me. అందువల్ల తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిందని సలహా యిచ్చిన సభ్యులు తమకు worry ని తగ్గించినట్లయితే తమ ఆరోగ్యం తప్పకుండా దాని జాగ్రత్త చే పడుతుందని మనవిచేస్తున్నాను. సభానాయకుల ఎన్నిక మన ఆంధ్రప్రదేశ్ శాసనసభ చరిత్ర తీసుకున్నట్లయితే 1956 నుండి జనరల్ ఎన్నికలముందు ఉన్న

నాయకులు, జనరల్ ఎన్నిక తరువాత వుండడ. లేక అటువంటప్పుడు ఈ పర్యాయము అందులో ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం కలిగింది, అదృష్టం ఈనాడు బ్రహ్మానందరెడ్డిగారికే లభించింది అని చెప్పడం అతిశయోక్తి కాదు. 61-62 సంవత్సరంలో ఎన్నికలు జరిగినప్పుడు 62 వ సంవత్సరంలో ఉన్నవారు ముఖ్య మంత్రిగాగాని, సభానాయకుడుగాగాని తిరిగి ఎన్నుకొనే అవకాశం అదృష్టం లభించలేదు. 1967 వ సంవత్సరం ఎన్నికల పూర్వం ఎవరైతే సభా నాయకులుగా ఉన్నారో తిరిగి వారినే అతి ప్రతిభతో ఏకగ్రీవంగా ఎన్నుకొనే అవకాశం లభించింది అంటే అందులో కొంత ప్రత్యేకత వున్నదని చెప్పక తప్పదు. కాంగ్రెసును తుక్కుగా ఓడించండి. సామాన్య ప్రజాజీవితాన్ని దుర్భరం చేసిన కాంగ్రెసు ప్రభుత్వం, ఎద్దుల రాజ్యం మాకు వద్దు అనే నినాదం దాదాపు రెండు మాసములుగా ప్రతి నియోజక వర్గంలో మారుమ్రోగిన తరువాతకూడ ఆ ప్రజా ప్రతినిధులు వచ్చిన శాసనసభలో తిరిగి ఏకగ్రీవంగా బ్రహ్మానందరెడ్డిగారినే నాయకులుగా ఎన్నుకున్నారు అంటే అందులో తప్పకుండా ప్రత్యేకత ఉన్నది. వారు సభాపతిగా ఎన్నికైన సందర్భంలో మాట్లాడుతూ చెప్పారు. ప్రశాంతంగా మనం ఈ కార్యక్రమం జరుపుకున్నాము. ప్రతిపక్షంవారితో తరచు కలుసుకొని వారి అభిప్రాయాలుకూడ తీసుకొని వారి దగ్గరకు ఉండేటట్లు ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఇదే ప్రజలుకూడ గుర్తించినందువల్ల వారికి యిలాటి అవకాశం లభించింది. వారు వెనువెంటనే మంచి అనుభవశాలురు, ప్రతిభాశాలురు, బుద్ధికుశలతగలవారిని మంత్రి మండలిగా ఎన్నుకొన్నారు. పార్టీలోపల, పార్టీబైట ఏకధాటిగా పోరాటం జరిపి తిరిగి రెండవసారి ఏకగ్రీవంగా సభా నాయకులుగా ఎన్నికయ్యే అదృష్టం లభించిన బ్రహ్మానందరెడ్డిగారిని హృదయ పూర్వకంగా అభినందించడం నా ధర్మం. మొట్టమొదటిసారిగా ఎన్నికలు అయిన తరువాత సమావేశం అయిన శాసన సభలో గవర్నరుగారు ప్రసంగించడం చాల సముచితంగా యున్నది. ఎన్నికల నిర్వహణ ఉద్యోగస్థులు చాల బాగా నిర్వహించారు అనేది నిర్వివాదాంశము. వారు అభినందనీయులుకూడ. Voters lists తయారీ ప్రారంభించినప్పటినుంచీ ఎన్నికల కార్యక్రమం ప్రారంభం అవుతుంది. పోల్ చాల శాంతియుతంగా జరిగింది. Law and Order situation బాగా వున్నది. ఎక్కడో అక్కడక్కడ పలచ పలచగా ఒకరు ఇద్దరు ఉద్యోగస్థులు తప్ప మిగతా ఉద్యోగస్థులు అంతా బాగా నిర్వహించారు. Voters' list తయారీ సమయంలో కొంత లోపం జరిగిందని చెప్పక తప్పదు. Representation of Peoples Act, లోని Rule 8 లో........" Information to be supplied by the occupants of dwelling houses · Registration officers may for the purpose of preparing the rolls send letters of request in Form IV to the occupants of dwelling houses in the constituency or any part thereof and every person receiving any such letter shall furnish information called for therein to the best of his ability." అని ఉన్నప్పుడు మిగతా నియోజక వర్గముల సంగతి నాకు తెలియదు. విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించినంతవరకు voter's list preparation చాల లోపభూయిష్టంగా ఉన్నది. కొన్ని ప్రాంతాలలో వీధులువీధులే voters' list లో include చేయలేదు. అలా జరిగి ఉన్నట్లయితే గవర్నరుగారి

ప్రసంగంలో చెప్పినట్లు 18 లక్షల మంది కాకుండా యింకా ఎక్కువ లక్షల voters 4వ జనరల్ ఎన్నికలలో పాల్గొనే అవకాశం లభించివుండేది. ఇకముందు యిలాంటి లోపం జరగకుండా ఉండేందుకు ఈ విషయం తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఒక కుర్రవాడు ఎన్నికల సమయంలో polling station కు వచ్చినప్పుడు నన్ను కలుసుకొని నా జీవితంలో మొట్టమొదటిసారిగా adult suffrage క్రింద voter నై vote యిచ్చే భాగ్యం లభించినందుకు చాల సంతోషించాను అని చెప్పాడు. అనేకమంది యువకులు, యువతులు వారియొక్క voting హక్కును కోల్పోయినారు. Electoral Registration Officer తమ యొక్క ధర్మం సరిగా నిర్వహించనందువల్ల వారు voting హక్కును కోల్పోయినారు. Preliminary rolls publish చేసిన తరువాత నెల రోజులు time ఉంది గదా ఎందుకు ఈ లోపం పూర్తి చేయడానికి ప్రయత్నించలేదు అని అడగవచ్చు. 1966, June 4వ తారీఖున ఈ preliminary voters' list publish చేయవలసి యున్నది. 4వ తారీఖున ప్రకటించలేదు. Sub-Collector's Office కు వెడితే notice board మీద ఒకటి పెట్టాము అన్నారు. మిగతా అన్నిచోట్ల పిన్నింగ్ పూర్తి కాలేదు. రాజకీయ పార్టీలకు ఒక్కొక్క పార్టీకి రెండేసి కాపీలు యివ్వవలసిన బాధ్యత statutory obligation, Registration Officer మీద వున్నది. అదికూడ చాల ఆలస్యంగా చేశారు. Pinning వగైరా సరిగా లేదని జూన్ 10, 12 తారీఖుల వరకు voters' list ఎవరికీ అందలేదు. ఓటర్సులిస్టు చూస్తే ఒక విషయం మనకు తెలుస్తుంది. అందులో వీధులకు వీధులు పోయినవి డోర్నకల్ మిషన్‌రోడ్, నరసింహారావుబాయుడు స్ట్రీట్ మొదలైన వీధులకు వీధులు అనేకం పోయనవి ఇది మేజర్ డిఫెక్ట్. అంతేగాకుండా, ఒక వీధిలో డాబా వుంటే, ఆ డాబాలోనివారి ఓట్లన్నీ గల్లంతు అయిపోయినవి. ఆ ప్రక్కన ఒక పాక వుంటే ఆ పాకలోనివారి ఓట్లన్నీ రిజిస్టర్ అయినవి. అంతే కాదు, ఆ పాకలో నలుగురు వుంటే దానికి రెండింతలు, మూడింతలు, నాలుగింతలు కూడా రిజిస్టర్ అయినవి. ఇవన్నీ పరిశీలించడానికిగాను ప్రజలకుగాని, రాజకీయ పార్టీలకగాని ఏమాత్రం అవకాశం లేకుండా యీ ప్రెలిమినరీ వోటర్సు లిస్టును చాలా ఆలస్యంగా సబ్మిట్ చేశారు.

Sri Ch. Rajeswara Rao :—On a point of order, Sir...

Dr. T. V. S. Chalapathi Rao :—I am not yielding, Sir. I think the mover of the Motion of Thanks is entitled to longer time than the other members.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు గవర్నరుగారి ప్రసంగమునకు అభినందన తీర్మానమును ప్రవేశపెడతారని అనుకున్నాం. కాని, ఆ విషయం యింకా మన స్మరణలోనికి రాలేదు. గౌరవ సభ్యులు తమ ప్రసంగాన్ని ఓటర్సులిస్టు తయారుచేయడం దగ్గరనుండి మొదలుపెట్టారు. అంతేగాక, వారు గవర్నరుగారి ప్రసంగాన్ని విమర్శ చేస్తున్నట్లుగాకూడా కనబడుతున్నది. గవర్నరుగారి ప్రసంగాన్ని అభినందిస్తూ తీర్మానమును ప్రవేశపెట్టడం యింతవరకూ జరగలేదు. ప్రొసీజర్‌కు భిన్నంగా జరుగుతున్నదని నేను అనుకుంటున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— వారు ఉభయసభల నుద్దేశించి ప్రసంగించినందుకు అభినందనగాని, అందులో చెప్పిన విషయాలపై విమర్శాపూర్వకంగా గౌరవసభ్యులేమీ చెప్పకూడదని ఎక్కడా లేదు. ఇందులో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమీ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు అపోజిషన్ ఉపన్యాసం యిస్తున్నట్లుగా వుండడంవలన. .....

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :— పాంతం విన్నతరువాత తెలుస్తుంది. అపోజిషన్ ఉపన్యాసమో, స్వపక్ష ఉపన్యాసమో. తొందరపడితే ఎట్లా? అందువలన, యీ ప్రెలిమినరీ లిస్టునుకూడా ఫైనల్ లిస్టువలె అమ్మడానికిగాను ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు చాలా సౌలభ్యంగా వుంటుంది. ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్‌కు యీ విషయాన్ని తెలియజేసి, ప్రెలిమినరీ లిస్టులను అమ్మకానికిగనుక ఏర్పాటు చేయించినట్లయితే ప్రజలు వాటిని కొనుక్కుని అందులో లోపాలను సరిచేయడానికి అవకాశముంటుంది. ప్రభుత్వమును యీ విషయాన్ని ఎలక్షన్ కమిషన్‌కు సూచించవలసినదిగా తమద్వారా కోరుతున్నాను. పొలిటికల్ పార్టీస్‌కు యివ్వనివ్వండి. యివ్వకపోనివ్వండి. గోపరాజు రామచంద్రరావుగారివంటి ఏ పార్టీకి చెందనివారు పరిశీలించడానికి నోటీసు బోర్డుపై లభించడం వుండదేమో కాబట్టి యీ ప్రెలిమినరీ వోటర్సు లిస్టును ఒక నామినల్ రేటుకు అమ్మించడానికిగనుక ప్రయత్నిస్తే నేను ఇందాక చెప్పినట్లుగా ఏవైనా ఒమిషన్స్ జరిగితే సకాలంలో వాటిని సెట్‌రైట్ చేయడానికి వీలవుతుందని నేనీ అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నాను. ఈ సందర్భంలోనే మరొక విషయంకూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావలసి వున్నది. ఇటీవల మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పనివారు—ఎంప్లాయీస్, వర్కర్సు—అంతా సమ్మె చేయవలసిన అవసరమేర్పడినది. కొన్ని వారాల తరువాత సమ్మెను విరమించడం జరిగింది. ఆ సందర్భంలోని టర్మ్స్ ఆఫ్ సెటిల్మెంటు ప్రకారం చాలావరకు ఫుల్‌ఫిల్ చేశారు. అయితే వారిపై కొన్ని కేసులు వున్నవి, ఆ కేసులను ఇంకా విత్‌డ్రా చేయలేదు విత్‌డ్రా చేయడానికికూడా యిది మంచి సమయం, ఎందుకంటే కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడు సాధారణంగా ఎమ్నెస్టీ చూపడం జరుగుతూ వుంటుంది. ఇది పెద్దగా కాకపోయినప్పటికి, ఎవరైనా కాపోశేజ్‌కు గురి అయినవారు అకారణంగా అరెస్టు గావింపబడినవారని తప్పకుండా వెమ వెంటనే విడుదల చేయవలసిన అవసరమున్నది. బెయిలుమీద విడుదల కాబడినవారుగాక, యింకా కొంతమందిపై కేసులు పెండింగుగా వున్నవి. ఆ కేసులను ఉపసంహరించవలసినదిగా తమద్వారా ముఖ్యమంత్రిగారికి విన్నవిస్తున్నాను. ఇంతవరకూ ఏమీ ఆ విషయంలో చేయకపోయినట్లయితే, యీ సమావేశం ముగిసేలోపల చేస్తారని ఆశిస్తున్నాను.

రెండవది—గవర్నరుగారి అడ్రెసుపై ఏమీ మాట్లాడలేదు అన్నారు. ఇది కూడా గవర్నరుగారి అడ్రెసులో భాగమే. వారు ముగిస్తూ ఒక చిన్న విషయం చెప్పారు. "Before I conclude, I should like to draw your attention to the great task before you to fulfil the wishes of the people to the

utmost extent possible... " ఆ పిస్పెస్ ఎట్లా ఫుల్‌ఫిల్ చేయడానికి వారి ప్రభుత్వం ఉద్దేశించినదో అనేక శీర్షికలక్రింద వారు చెప్పారు అయితే, యిది ఎన్నికలతరువాత జరుగుతున్న మొదటి సమావేశం కాబట్టి, ఎన్నికల సందర్భంలో నేను 50, 60 వేల మంది వోటర్సును కలుసుకునే అవకాశం కలిగింది. వారికి వున్న కోర్కెలను తీర్చడానికిగాను, అందులో మంచివని నేను అభిప్రాయపడే సూచనలను కొన్నింటిని నేను తమద్వారా ప్రభుత్వానికి అందజేయదలచుకున్నాను. ఈనాడు మన సమాజములో ఆస్తిగా ఏమీ లేనటువంటివారు నూటికి 60, 64 మంది వరకూ వున్నారు. మధ్యతరగతివారు—ఇంక్లూడింగ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్, ఫిక్సుడ్ ఇన్‌కం గలవారు—24, 25 మంది వరకూ వున్నారు. కలవారు నూటికి 11 మంది వున్నారు. ఈ నూటికి పదకొండుమందిపైన వున్న పన్నులభారం తగ్గించమని ఒక వాదం. దానినిగురించి యిప్పుడు నేను ప్రసంగించవలసిన అవసరం లేదు. ఇంక మధ్యతరగతివారు—ఇంక్లూడింగ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్—నూటికి 25 వరకూ వున్నవారి జీవితంకూడా కష్టంగా వుంది. దానికి కారణాలుకూడా తమకు తెలుసు. నేనిప్పుడు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. వారికి కొంత సౌకర్యం కలిగించాలంటే ధరలు తగ్గడానికి తగు చర్యలు తీసుకోవాలి. ఆ విషయం వచ్చినప్పుడు దానిపై నేను విపులంగా మాట్లాడతాను. ఇప్పుడు మనం ముఖ్యంగా ఆలోచించవలసినది నూటికి 65 మందికి పైగా వున్నటువంటి, ఏవిధమైన ఆధారమూ లేని పేదవారి గురించి. వారికి వున్న ఆధారం ఏమిటంటే—పైన ఆకాశం, క్రింద భూమి. వారి పరిస్థితిని మెరుగుపరచడానికే పంచవర్ష ప్రణాళికలు ఉద్దేశించబడినాయి. మూడు ప్రణాళికలు అయిపోయినవి, నాలుగవ ప్రణాళికలోకి పోతున్నాం. నాల్గవ ప్రణాళిక యొక్క రూపు గూర్చి గవర్నరుగారు తమ ప్రసంగంలో చెప్పారు. అయితే దీనివలననే వారి యొక్క భవిష్యత్తు నిర్ణయం అవుతుందంటే మాత్రం కాదని నేను అభిప్రాయపడుతున్నాను. అందువలన, యీ విషయాన్ని గూర్చి మనం ప్రత్యేకంగా ఆలోచించవలసిన అవసరమున్నది. అధ్యక్షా, వోట్ల నిమిత్తం వారివద్దకు వెళ్లినప్పుడు వారు చెప్పిన మాటలు చాలా హృదయవిదారకంగా వున్నాయి. చెట్టుపై పక్షికైనా ఆధారం వుందిగాని మాలాటి వారికి ఏమి ఆధారం వుంది? అని వాపోయారు వారు. అయిదేళ్లకొకసారి వస్తారు, ఆ తరువాత మా సంగతి ఏమవుతుందో పట్టించుకునేవారే లేరు అని వారు చెప్పిన విషయాలు హృదయాన్ని కదిలించేవిగా వున్నాయి అందుచేత, యీ పథకాలవలన 71 నాటికో 81 నాటికో వారి పరిస్థితులు బాగుపడతాయి అని సంతృప్తిపడి వూరుకోవడం కాకుండా, వెనువెంటనే వారికి కొంతవరకైనా సదుపాయం కలిగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసివున్నదని అధ్యక్షా, మీ ద్వారా నేను ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను. ఇది కేవలం హ్యుమనిటేరియన్ సమస్య అని కూడా చెప్పడంలో అతిశయోక్తి ఏమీలేదు. మన జాతిపిత మహాత్మాగాంధీ ఏమి చెప్పారు వారిగురించి—స్వరాజ్యం వచ్చిన కొద్దికాలంలోనే గనుక ఢిల్లీ మహానగరంలోని మహల్స్ అంతరించకపోయినట్లయితే ఢిల్లీ మహానగరం ఏమవుతుందో నేను వూహించడానికి వెనుకాడుతున్నాను అని జాతిపితచెప్పారు. అయితే యింత

కాలము తరువాత వారికేమైనా ప్రతిఫలం దొరికిందా అంటే ఇంతకుముందు రూపాయి కూలి దొరికితే యిప్పుడు రెండు రూపాయిలు దొరుకుతూ వుండ వచ్చు. అయితే సామాన్యవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంవలన దానిని కాస్త కూడా అనుభవించే అవకాశం ఏమాత్రం కూడా లేకపోతున్నది. అంతేకాదు, యింకొకటి వున్న యింకొక విషయం కూడా యీ సందర్భంలో మనం దృష్టిలోకి తీసుకోవాలి. 1928వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం లిన్‌లిత్‌గోగారి అధ్యక్షత క్రింద ఏర్పాటుచేసిన రాయల్‌కమిషన్ ఆన్‌అగ్రికల్చర్ 'దేరీజ్ సర్‌ప్లస్ ఆన్ లాండ్' అని చెప్పారు. ఈ విషయాన్ని చాలా మంది చెబుతున్నారు. అయితే ఎక్కడెక్కడ ఎంతెంత భూమి వుంది? అక్కడ ఆ భూమిపై ఎంత సర్‌ప్లస్ వుంది? ఆ భూమి ఆ గ్రామములోని ఎన్ని కుటుంబాలకు జీవనోపాధిని కల్పించగలదు? పంచాయితీరాజ్, వికేంద్రీకరణ తరువాత కూడా మన ప్రభుత్వం యీ పరిశీలన జరిపినట్లుగా లేదు. అందువలన నేను మనవిచేసేదేమంటే — ప్రప్రథమంగా పంచాయితీరాజ్ ఏజన్సీద్వారా యీ పరిశీలన చేయించండి, లేక మరొక మెషినరీనైనా ఏర్పాటుచేసి చేయించండి. ఏలాగైనాసరే. ప్రతి గ్రామంలోనూ లాండ్‌పై ప్రెషర్ ఎంత వుంది? లాండ్‌పై సర్‌ప్లస్ ఎంత వుంది? విపోఖాఖావేగారు, జయప్రకాశ్‌నారాయణ్‌గారు లాండ్‌హంగర్ అన్నారు. ఈ లాండ్ హంగర్ ఎంతమందికి వున్నది? భూమిపై జీవించేవారు ఎంతమంది వున్నారు? బంజరు భూమి ఎంతవుందో వెంటనే తెలుసుకుని దానిని లేనివారికి కేటాయించి ఆ బంజరు భూములను సేద్యం చేసునేవారికి కావలసిన ఆర్థికప్రోత్సాహం, యితర సౌకర్యాలన్నీ కల్పించాలి. ఒకసారి గవర్నగారు తమ అడ్రెస్‌లో బంజరు భూములు ఒక లక్ష ఎకరాలు కేటాయించామన్నారు. మొన్న అడ్రెస్‌లో 8 లక్షల ఎకరాలు అన్నారు. ఈనాడు చేసిన ప్రసంగంలో దాని కొరకు స్పెషల్ మెషినరీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. చాలా సంతోషం. వెనువెంటనే ఆ మెషినరీని ఏర్పాటు చేసి, నేను యిందాక చెప్పినట్లుగా ప్రతి గ్రామంలో లాండ్‌పై ప్రెషర్ ఎంతవుందో తెలుసుకుని, సర్‌ప్లస్ ఎంతవుందో ఏదయినా ఏజన్సీ ద్వారా తెలుసుకుని ఎంత వరకు బంజరు భూములు యివ్వడానికి అవకాశం వుంటుందో ఆలోచించి వారికి జీవనోపాధి కల్పించడం ఏదయినా ప్రయారిటీస్ వుంటే అందులో ప్రయారిటీ నెంబర్ వన్ గా దీనిని భావించి తప్పకుండా చేస్తారని ఆశిస్తున్నాను. ఇంక భూసంస్కరణలు వున్నాయి. సంజీవరెడ్డిగారు కర్నూలు నుండి హైదరాబాద్ వచ్చేటప్పుడు భూసంస్కరణలు తెస్తాం అన్నారు. వారికి మంచి పని తోచినవిధంగా తీసుకొచ్చారు. ఎంత వచ్చింది? సీలింగుపైన వున్న భూమి 54 వేల ఎకరాలో, 58 ఎకరాలో వచ్చింది. మా కృష్ణా జిల్లాలో 25 వేల ఎకరాలు వచ్చింది. ఈ 25 వేల ఎకరాలు ఎక్కడ వున్నదో నాకు తెలియదు. ప్రభుత్వానికి కూడా తెలుసో తెలియదో. దానిపై నేనొక ప్రశ్న పంపించాను ఇంత వరకూ రాలేదు. భూసంస్కరణలు ఏవిధంగాను ఎవరికి ఉపయోగపడలేదు. గవర్నరుగారు తమ ప్రసంగంలో చెప్పినట్లుగా బంజరు భూములు యివ్వడం ద్వారా ఆయిదవ ప్రణాళికలోనో, ఆరవ ప్రణాళికలోనో వెల్త్ ఇంక్రీజ్ అవుతుంది. అప్పుడు

అది అందరికీ డిస్ట్రిబ్యూట్ అవుతుంది అని అంటే అప్పటి వరకూ అంపశయ్యపై భీష్ముని వలె యీ పేద ప్రజానీకం వుండి, యీ మాటలను చెబితే నమ్ముతారని మాత్రం నేను అనుకోవడం లేదు.

అందువల్ల వారికి లో ప్రొడక్టివిటీ టెక్నిక్‌తో కూడినవి అయినాసరే— గాంధిగారు సూచించిన కాటేజి ఇండస్ట్రీస్ వారి యాప్టిట్యూడునుబట్టి —ఖద్దరు ఉత్పత్తి చేస్తామన్నవారికి, హాండ్ మేడ్ పేపర్ వుత్పత్తి చేస్తామన్నవారికి— ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు వారు గత మూడు ప్రణాళికలలోని చేయని పని వెనువెంటనే చేయడం ప్రయారిటీ నం. 2 గా తీసుకోవాలి ఈ మధ్య ఇండియాలో విజిటింగ్ ప్రొఫెసర్ టు ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ స్టాటిస్టిక్స్‌లో వుండే ఒక ఫ్రెంచి ఎకానమిస్ట్ ఫస్ట్ స్టేజ్ ఆఫ్ ప్లానింగులో లో ప్రొడక్షన్ టెక్నిక్స్‌కు కూడ ప్లేస్ వుందని చెప్పారు. ఖాదీ కమిషనువారు, ఖాదీ బోర్డు వారు యీ పనంతా చేస్తారనే సంతృప్తితో ఊరుకోకుండా ఖాదిబోర్డు అనే పేరు తీసేసి అనెంప్లాయిమెంట్ రిలీఫ్ సెంటర్స్‌గా పెట్టి లాండ్ మీద సర్‌ప్లస్‌గా వున్న గ్రామీణ ప్రజలందరికీ వారివారి యాప్టిట్యూడునుబట్టి కాటేజి ఇండస్ట్రీస్‌లో వృత్తి కల్పిస్తే మళ్లా 6 ఏండ్లకు ఎవరు వారి దగ్గరకు వెళ్లినప్పటికీ చెట్టుమీద పక్షికైనా ఆధారం వుందిగాని, మాకు అధారం లేదనే హృదయవిదారకమైన మాట వారి నోటి నుంచి రాకుండా చేసిన వారవుతారని వారికి మనవిచేస్తున్నాను. ఇది ప్లానింగు కమిషనువారికి గాని, ఇక్కడవుండే ఎక్స్‌పర్ట్స్‌కు గాని రిఫర్ చేసినట్లయితే ఇది కన్సిడర్ చేసి, నిరుపయోగమైన, పట్టితుక్కు, దీనిని నిరాకరించవలసిందే తప్ప అచరణ చేయడానికి వీలు లేదని అంటారు మన నాయకులకు, మంత్రివర్గంలో మేధావిగా పేరుపొందిన వి. బి. రాజుగారు యీ విషయం పరిశీలించి వెనువెంటనే చర్య తీసుకుంటారని మనవి చేస్తున్నాను. Too many cooks spoil the broth అన్నట్లుగా—6 మంది ఎకానమిస్ట్స్‌కు ఒక విషయం రిఫర్ చేస్తే 7 సలహాలు యిస్తారని ఒక ప్రముఖ ఆర్థికవేత్త చెప్పారు. Clemenceau once said: "War is too dangerous to be left to the Generals." From our experience of the last 15 years it would be equally apt to say that politics left to the politicians would be too dangerous and economics to the economists. అందువల్ల, లో ప్రొడక్షన్ టెక్నిక్స్ అని ఇదివరకు డిస్మిస్ చేసినట్లుగా కాకుండా చేయాలని మనవి చేస్తున్నాను. రూరల్ హౌసింగ్ స్కీము కూడా వెంకటరామయ్యగారు మంత్రిగా వున్నప్పుడు చాల జయప్రదంగా జరిగింది. పట్టణాలలో అనెంప్లాయ్డ్ పీపుల్ చాల దుర్భరంగా వున్నది. గ్రామాలలో హరిజనుల ఇళ్లస్థలాలకు 30 లక్షల రూపాయలు కేటాయించామని గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు. ఇదివరకు కొన్నికోట్లు ఖర్చు అయింది దీనిని గురించి ఒక బృహత్ ప్రణాళిక తయారు చేయాలని ఇదివరకు ఒక సందర్భంలో చెబితే అది జిల్లా పరిషత్తుకు యిచ్చాముఅన్నారు. జిల్లా పరిషత్తువారు పరిశీలిస్తున్నాము అన్నారు. మునిసిపల్ సరిహద్దులలో జీవించే వారికి—ఇందాక చెప్పినట్లు చెట్టుమీద పక్షికైనా ఆధారంవుంది, మాకు లేదు అనేవారు చాలమంది వున్నారు. విజయవాడ పట్టణంలో ప్రతి మగ్గరిలోను ఇద్దరు అలాంటివారే. ఇండ్లస్థలాలు లేక అవస్థపడుతున్నారు. భూస్వాములు

స్థలాలలో ఇళ్లు వేసుకుని జీవిస్తున్నారు. పట్టణం పెరిగిపోతున్నది. భూకామందులు వారి స్థలాలలోంచి లేచిపోమ్మంటున్నారు. రెండవ స్థలం లేదు. కాలవగట్టుకు వెడితే పి. డబ్లు. డి. వారు, రెవిన్యూ డిపార్టుమెంటువారు పీకేస్తారు. రోడ్ మార్జినులో వేసుకుంటే మునిసిపాలిటీవారు పీకేస్తారు. వారి పరిస్థితి యిట్లా వుండవలసిందేనా ? స్లం క్లియరెన్స్ స్కీములు పని చేస్తున్నాయి కదా అంటే— కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్లం క్లియరెన్స్ స్కీములు ఉపయోగపడుతున్న మాట నిజమే. వారు 75 పర్సెంటు యిస్తున్నారు, స్టేటు గవర్నమెంటును పన్నెండున్నర పర్సెంటు, మునిసిపాలిటీని పన్నెండున్నర పర్సెంటు యివ్వమన్నారు. అక్కడ స్థలం లేదు. ఇంకో స్థలం కొనాలంటే డబ్బు చాలదు. 1952 వ సంవత్సరంలో పూజ్యరాజాజీ కాంగ్రెసు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు స్లంక్లియరెన్స్ లెజిస్లేషను తీసుకవచ్చారు. అదే నమూనాలో 1956 లో ఆంధ్ర ప్రభుత్వం కూడా ఆంధ్ర స్లం క్లియరెన్సు ఆక్టు చేసింది. దాంట్లో 18 ప్రొవిజన్స్ వున్నాయి. ఈ నాటి సమస్యను పరిష్కారం చేసే ప్రొవిజన్సు అందులో లేనట్లుగా వున్నాయి. ముఖ్య మంత్రిగారు దీనిమీద ప్రత్యేక శ్రద్ధచూపాలని కోరుతున్నారు. ఇదివరకు కమ్యూనిస్టులను బలపరచిన, నిరుపేదలు 80 పర్సెంటు వరకు అందరూ యీసారి కాంగ్రెసును బలపరిచాలని ఒప్పుకుంటున్నందువల్ల వారియొక్క గృహనిర్మాణ సమస్యా పరిష్కారం కోసం మనం ఇంతవరకు చేసిన శాసనాలతో తృప్తి చెందకుండా, రేపు జులైలో వచ్చే సమావేశంలో స్లం క్లియరెన్సుకు, లాండ్ అక్విజిషనుకు సంబంధించి లెజిస్లేషను తేవాలని అభిప్రాయపడుతున్నాను. పేద ప్రజలు ఏ భూకామందు స్థలమును నెల అద్దెకు తీసుకొని వుంటున్నారో ఆ స్థలమును ప్రభుత్వం వెంటనే తీసుకొనే అధికారం వుండేటట్లు ముఖ్యమంత్రిగారు లెజిస్లేషను తేవాలి. ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, ఆ ఖరీదును డెఫర్డ్ పేమెంట్స్‌లో యిచ్చే అధికారంకూడ తీసుకోవాలి. ఇందులో ఫండమెంటల్ హక్కులు ఇన్వాల్వ్ అయినాయని ఎవరైనా కోర్టుకు వెడితే వెళ్లవచ్చు. ఏమైనప్పటికీ మన ధర్మం మనం చేశాము, నిరుపేదలుగా వుండి ఇళ్లు లేనివారికి, పురపాలక సంఘ హద్దులలో వుండేవారికి కనీస అవసరాలు తీర్చడానికి చేశామని సంతృప్తి చెందడానికి వీలుగా ఇపుడున్న స్లం క్లియరెన్స్ చట్టానికి సవరణగాని, లేక మరొక చట్టం తేవడం గాని చేయాలి తప్ప ఇప్పుడున్న లాండ్ అక్విజిషను ఆక్టు క్రింద పరిష్కారమవుతాయని ఊరుకోవడం ఏ మాత్రం కూడా మంచిది కాదని అభిప్రాయపడుతున్నాను.

Sri G. Sivayya :—He is not speaking on the motions, but he is speaking on the amendments without amendments.

Dr. T. V. S. Chalapathi Rao :—I am aware of it, Sir. అధిక ధరలు, సివిల్ సప్లయిల గురించివుంది. ప్రజల సమస్యలను పరిష్కారం చేయాలని గవర్నరుగారు కోరారు. హాట్ స్పాట్స్ గురించి, మధ్యతరగతి ప్రజలగురించి నేను చెప్పాను. ఇప్పుడు టాపిక్ ఆఫ్ ది డే - హై ప్రైసెస్, ఎందుకు ధరలు పెరుగుతాయో రిజర్వు బ్యాంకువారు తమ యాన్యువల్ నివేదికలో చక్కగా నిరూపించారు.

"Nearly 4/5ths of the rise in prices was on account of food articles and industrial raw materials." This is from the annual report for 1966 of the Reserve Bank of India.

మన స్టేటులో 20 జిల్లాలలో ఎన్ని జిల్లాలో ఆహారధాన్యం సర్‌ప్లస్‌గావుంది అని ఇదివరకు నేను వేసిన ప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు 9 జిల్లాలు సర్‌ప్లస్ అన్నారు; 4 జిల్లాలు స్వయం పోషకం అన్నారు. 7 జిల్లాలలో మాత్రం డెఫిసిట్ వుందన్నారు. మొత్తంమీద మన స్టేటు సర్‌ప్లస్‌గానేవుంది. 6 లక్షల టన్నులకుపైగా సేకరించి కేరళకు, మిగతా కొరత రాష్ట్రాలకు పంపిస్తున్నాము. మన స్టేటు అంతా ఒకజోన్ చేసి, డిస్ట్రిక్టు టు డిస్ట్రిక్ట్ కంట్రోల్స్ లేకుండా, ఫ్రీ ట్రేడ్ చేసినట్లయితే ఇపుడున్న కన్సూమర్స్‌కు అందరికీకూడ చౌక ధరలకు లభించడమే కాకుండా, బెటర్ క్వాలిటీ ఆఫ్ ఫుడ్ లభించడానికి అవకాశం వుంటుందని అభిప్రాయపడుతున్నాను. జిల్లాకు జిల్లాకు మధ్య, గ్రామానికి పట్టణానికి మధ్య వుండే చెక్ పోస్టులను రద్దుచేసి, బోర్డర్సును ఇదివరికు కంటే థిక్‌గా ఫోర్టిఫై చేసి, రాష్ట్రమంతా ఒకే జోనుగాచేసి, ఫ్రీ ట్రేడ్ పెట్టినట్లయితే కన్సూమర్సుకు మంచి ఆహారపదార్థాలు తక్కువ ధరలకు రావడానికి అవకాశం వుంటుందని, దీనిని సానుభూతితో పరిశీలించవలసిందని ముఖ్యమంత్రిగారికి, సివిల్ సప్లయి మంత్రిగారికి మనవి చేస్తున్నాను. నేను కూడా మంచి బియ్యం తినే కాలం ఎప్పటికి వస్తుందని ఒక ఓటరు అడిగారు. మిల్లరులనడిగితే ప్రభుత్వం ప్రొడ్యూసర్సు దగ్గర ధరలు నిర్ణయించారు, కాని ఏ రైతుకూడ క్వింటాలుకు 80 రూ. లు అని ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు యివ్వడంలేదని అభిప్రాయం చెబుతున్నారు.

[Mr. Speaker in the Chair]

వర్తకులను, మిల్లరులను కంట్రోలు చేసే శాసనలు వున్నాయి కాని ప్రొడ్యూసర్ ప్రభుత్వం ఫిక్స్ చేసిన ధరకు అమ్మడానికి నిరాకరించినట్లయితే ఏమీ చేయాలనేది—ఆ లెకూనా వుంది. ప్రొడ్యూసర్-కం-కన్సూమర్ కో ఆపరేటివ్ స్టోర్సు పెడతామనుకుంటే దానికి కొన్నిచిక్కులున్నాయని చేయలేదు. కో-ఆపరేటివ్ మార్కెటింగు ఫెడరేషను పెట్టి వారిద్వారా కొంటున్నారు. వారికికూడ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రొడ్యూసరు యివ్వకపోతే ఆ మార్కెటింగు ఫెడరేషనుకూడ చేయగలిగింది ఏమీ లేదు. ప్రొడ్యూసరును ఇండ్యూస్ చేయడానికి ధరను అధికం చేసినప్పటికి, వారు అమ్మడానికి ఒప్పుకోవడంలేదు. ఎక్కువ ధరకు వద్దుకొని, తక్కువ ధరకు ఎట్లా యివ్వాలని మిల్లరులు అంటున్నారు. అనుభవశాలులైన యీ మంత్రిమండలివారు ప్రత్యేక దృష్టితో మిల్లరులకు ప్రొడ్యూసర్స్ తమ ప్రొడ్యూస్‌ను గవర్నమెంటు నిర్ణయించిన రేటుకు యివ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఒకవిధంగా ఫుడ్ కార్పొరేషను ఫెయిల్ అయింది.

VOTE ON ACCOUNT (BUDGET) FOR THE YEAR 1967–68 PRESENTATION).

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి.—అధ్యక్షా, 1967–68 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ బడ్జెటును సమర్పిస్తున్నాను. ప్రస్తుతసభ స్వల్పకాలంపాటు సమావేశ

మవుతున్నందున ఇది కేవలం తాత్కాలిక బడ్జెటుమాత్రమే. నాలుగు నెలల కాలానికి అంటే 1967 ఏప్రిలు 1 వ తేదీనుండి 1967 జూలై ఆఖరువరకు 'ఓట్ ఆన్ ఎకౌంటు' పొందడం కోసం ఇది ఉద్దేశించబడింది. ఈ సభ సమక్షంలో ఉంచిన వార్షిక, ఆర్థిక వివరణలో చూపిన ఆదాయవ్యయ అంచనాలు ప్రస్తుత పన్ను రేట్లపైన, ఇతర ఆదాయ వనర్లపైన, ఇప్పుడున్న సిబ్బంది వగైరాలను నిర్వహించేందుకు, అమలులోవున్న పథకాలను కొనసాగించేందుకు అవసరమైన నిధులపైన ఆధారపడినట్టివి. ప్రస్తుత బడ్జెటులో క్రొత్త పన్నులకు గాని ఖర్చులకుగాని ప్రతిపాదన లేవీలేవు. అవి ఈ సభ మళ్ళీ సమావేశమైనపుడు మామూలు బడ్జెటుతోపాటు సమర్పించబడతాయి.

మొదట 1965–66 లెక్కలలోను, 1966–67 సవరించిన అంచనాలలోను ద్యోతకమయ్యే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని స్థూలంగా సూచించి ఆటుతరువాత 1967–68 బడ్జెటు అంచనాలను వివరిస్తాను.

1965–66 లెక్కలు

ఈ సంవత్సరం రెవిన్యూ వసూళ్లు రూ. 151.79 కోట్లు కాగా రెవిన్యూ ఖాతాపై వ్యయం రూ. 159.57 కోట్లు. ఈ విధంగా రూ. 7.78 కోట్ల లోటు కనిపిస్తుంది. పెట్టుబడి వినియోగం క్రింద రూ. 68.67 కోట్లు కాగా ప్రజాఋణం, డిపాజిట్లు, అప్పులు, అడ్వాన్సులు మొదలైనవాటి లావాదేవీల మూలంగా రూ. 71.98 కోట్ల నికరరాబడులు లభించినై. ఆ విధంగా రూ. 6.18 కోట్ల నగదు నిల్వతో ప్రారంభమైన సంవత్సరం రూ. 1.61 కోట్లు నగదు నిల్వతో అంతమైంది. ఈ రూ. 1.61 కోట్లు, భారత ప్రభుత్వం నుండి పొందిన 10 కోట్ల రూపాయల తాత్కాలిక ఋణాన్ని, రిజర్వు బ్యాంకు ఖాతాలో వున్న రూ. 44.48 కోట్ల నిల్వ బాకీని లెక్కలోకి తీసుకొన్నాక వచ్చినట్టివి. ఈ మొత్తాలు 'ఫ్లోటింగ్ ఋణం' శీర్షిక క్రింద చేర్చబడినై.

1966–67 సవరించిన అంచనాలు

రెవిన్యూ వసూళ్లు మొదట రూ. 174.24 కోట్లుగా అంచనా వేయబడగా ఇప్పుడవి రూ. 177.48 కోట్లు కాగలవని భావించబడుతున్నది. రెవిన్యూ వ్యయం బడ్జెటులో రూ. 178.98 కోట్లుగా చూపగా సవరించిన అంచనాలలో అది రూ. 185.84 కోట్లకు పెరిగింది. దీనివల్ల రూ. 8.41 కోట్ల లోటు ఏర్పడుతుంది. దీనికి ప్రధానంగా సంవత్సరారంభంలోను, 1967 జనవరి 1 నుండి మరొకసారి కరువుభత్యం పెంచడం, నాగార్జునసాగరు ప్రాజెక్టుకు కేంద్రం ఇచ్చిన ఋణాలపై వడ్డీ బకాయి చెల్లించడం, వర్షాభావంవల్ల గత సంవత్సరం తీసుకొన్న సహాయచర్యలకైన వ్యయం కారణాలు. రాష్ట్ర ఆబ్కారీ సుంకాలు, బండ్లపన్నులు, అమ్మకపుపన్ను, కేంద్ర పన్నుల రాబడులు అధికమైనందున పై వ్యయం కొంతవరకు పూడుకుపోయింది.

1966–67 బడ్జెటు అంచనాలలో పెట్టుబడి వినియోగానికి రూ. 39.98 కోట్లు కేటాయించబడింది. సవరించిన అంచనాలలో అది రూ. 49.21 కోట్లకు పెరగగలదని భావించబడుతున్నది.

బహిరంగ ఋణాలమూలంగా రూ. 9.50 కోట్లు, చిన్న మొత్తాల పొదుపు వల్ల రూ. 8 కోట్లు నికరంగా లభించగలవని మొదట అంచనావేయబడగా ఇప్పుడవి రూ. 8.28 కోట్లు. రూ. 1.50 కోట్లు అయినవి. డిపాజిట్లు, అప్పులు, అడ్వాన్సులు మొదలైనవాటి లావాదేలవీవల్ల నికరంగా రూ. 18.86 కోట్లు ఖర్చు కాగలవని భావించబడుతున్నది.

1966 మార్చి ఆఖరున కేంద్రప్రభుత్వం మంజూరుచేసిన రూ. 10 కోట్ల ఋణం గురించి ఇదివరకే ప్రస్తావించివున్నాను. 1966 జూన్ ఆఖరున కేంద్రం మళ్ళీ రూ. 34.35 కోట్ల తాత్కాలిక ఋణం అందజేసింది. దానితో మనం ఆనాటికున్న రిజర్వు బ్యాంకు ఓవర్ డ్రాఫ్టును తీర్చుకోగలిగాం. ఆ విధంగా కేంద్రం ఇచ్చిన తాత్కాలిక సహాయం రూ. 44.35 కోట్లు అయింది. అందులో యీ ఏడు రూ. 13.35 కోట్లు తిరిగి చెల్లించాం. మిగిలిన రూ. 31 కోట్ల మొత్తాన్ని రానున్న నాలుగు సంవత్సరాలలో వాయిదాలపై తీర్చవలసివున్నది. రూ. 64.48 కోట్ల నిల్వ బాకీతో ప్రారంభమైన 1966–67 సంవత్సరం రూ. 27.41 కోట్ల నిల్వ బాకీతో అంతం కాగలదని భావించబడుతున్నది. కేంద్రం తాత్కాలికంగా ఇచ్చిన ఋణాలే యీ అభివృద్ధికి ముఖ్య కారణం.

1967 మార్చి ఆఖరునాటికి తరుగులో ఉన్న నగదు నిల్వను పూర్తిచేసేటందుకు వీలుగా మరికొంత సొమ్ము అప్పుగా ఇవ్వవలసిందని మనం కేంద్రాన్ని కోరాం. దీనివల్ల బడ్జెటు సంవత్సరాన్ని మిగులు తరుగులేవీ లేకుండా ప్రారంభించుకోవచ్చు. రిజర్వుబ్యాంక్ ఓవర్ డ్రాఫ్టు విషయంలో అవలంభిస్తున్న వైఖరి మూలంగా ఇలా చేయడం అవసరమౌతుంది. సాధన సదుపాయాల అడ్వాన్సు, సెక్యూరిటీ ఋణాల రూపంలో కలుగజేయబడే బ్యాంకింగు సదుపాయాల పట్ల రిజర్వు బ్యాంకు కొంత ఉదారవైఖరి అవలంభిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయింపబడ్డ పరిమితులకంటే ఎక్కువ మొత్తాన్ని తీసికోవటానికి వీలులేదనీ, ఏ రాష్ట్రమైనా ఇక ముందు ఆ విధంగా తీసికున్నట్లయితే బ్యాంకు చెల్లింపులను నిరాకరించే అవకాశం ఉన్నదని ఇప్పుడు తెలియజేసింది.

1967-68 బడ్జెటు అంచనాలు

ఇక 1967–68 సంవత్సరానికి బడ్జెటు అంచనాలను గురించి స్థూలంగా వివరిస్తాను.

రెవిన్యూ వసూళ్లు :—ఈ సంవత్సరం మొత్తం రెవిన్యూ వసూళ్లు రూ. 179.40 కోట్ల వరకు ఉండవచ్చునని ఆశిస్తున్నాం. ఇందులో మామూలు రెవిన్యూ రూ. 174.90 కోట్లు, ప్రణాళికా పథకాలకోసం ఆశిస్తున్న కేంద్ర గ్రాంట్లు రూ. 4.50 కోట్లు చేరి ఉంటాయి.

ఈ వ్యత్యాసాలకు గల కారణాలను గురించి ఆర్థికశాఖ కార్యదర్శి సవివరంగా తమ వివరణలో తెలియజేశారు. అయితే ఆంధ్రప్రదేశ్ అదనపు భూమిశిస్తు చట్టం విషయంలో సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును గురించి ఈ సందర్భంలో ప్రస్తావించదలుస్తున్నాను. ఈ తీర్పు ఫలితంగా 1967–68 లో భూమి శిస్తు వసూళ్లు చాలవరకు తగ్గే అవకాశం ఉంది.

రెవిన్యూ ఖర్చు : సవరించిన అంచనాలో రూ. 185.84 కోట్ల వినియోగానికి కేటాయింపు వుండగా వచ్చే సంవత్సరం ఖర్చు అంచనాలో రూ. 182.11 కోట్ల మొత్తం మాత్రమే ఉంది. ఆయా పద్దుల క్రింద తేడాలు ఆర్థికశాఖ కార్యదర్శి వివరణలో వివరించబడినై. ఈ రూ. 3.73 కోట్ల తగ్గుదలకు స్థూలంగా ఈ దిగువ తెలిపిన లావాదేవీలే కారణం:—

		(రూ. కోట్లు)
(1)	రాష్ట్ర ఆదాయానికి ఖర్చు వ్రాయబడే ప్రభుత్వోద్యోగులకు, స్థానిక సంస్థలఉద్యోగులకు ఇచ్చే కరువుభత్యం పెంచడంమూలంగా రూ. 10 కోట్లు కేటాయించబడినై. అయితే సవరించిన అంచనాలో ఉన్న అంచనా ఖర్చు రూ. 2.00 కోట్లుమాత్రమే.	8.00
(2)	వచ్చే సంవత్సరం కేంద్ర ప్రతిపాదిత పథకాలతో సహా ప్రణాళికా వ్యయంలో రెవిన్యూ భాగం, సవరించిన అంచనాలతో రూ. 20.13 కోట్లు ఉండగా దీనిని రూ. 13.45 కోట్లకు తగ్గించడం జరిగింది.	(—) 6.68
(3)	నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై వడ్డీ బకాయిల మూలంగా రూ. 7.45 కోట్ల ఖర్చుకోసం సవరించిన అంచనాలలో కేటాయింపు జరిగింది. ఇది వచ్చే సంవత్సరం బడ్జెటు నుండి తీసివేయబడింది.	(-) 7.45
(4)	ఇతర పద్దులక్రింద వ్యత్యాసాలు	2.40

రెవిన్యూ ఖాతా లావాదేవీల మూలంగా 1967–68 లో రూ. 2.71 కోట్లు తరుగు రాగలదని భావిస్తున్నాం.

పెట్టుబడి ఖర్చు :—ప్రణాళికా పథకాలతో ముఖ్యంగా సంబంధించి ఉండే పెట్టుబడి వినియోగం కోసం రూ. 89.77 కోట్ల కేటాయింపు జరిగింది.

ప్రజా ఋణం, చిన్నమొత్తాల పొదుపు : వచ్చే సంవత్సరం మార్కెటు పరిస్థితులలో కొంత అభివృద్ధి కనిపించవచ్చుని తలంచబడుతున్నది. బహిరంగ ఋణంక్రింద రూ. 12.65 కోట్లు, రాష్ట్ర ప్రణాళికకోసం కేంద్ర ఋణ సహాయం

క్రింద రూ. 45.94 కోట్లు జమలోకి తీసికోవడం జరిగింది. అదేవిధంగా చిన్న మొత్తాల పొదుపు విషయంలో తీవ్రంగా కృషి జరిపి రాష్ట్ర ఖజానాకు రూ. 4 కోట్లు సమకూరే విధంగా వసూళ్లను అధికం చేయవలసి ఉంది.

డిపాజిట్లు, ఋణాలు వగైరా వాటి క్రింద 1967-68లో నికరంగా రూ. 28.26 కోట్లు ఖర్చు అవుతాయని ఆశింపబడుతున్నది.

ఇప్పుడు అనుకున్నదాని ప్రకారం 1967-68 లో మొత్తంమీద ఆదాయ వ్యయాల పరిస్థితినిబట్టి చూస్తే రూ. 2.16 కోట్లు లోటు ఉంటుంది. ఈ లోటును పొదుపు చర్యల ద్వారా ముఖ్యంగా అభివృద్ధికి సంబంధించని వ్యయంలో పొదుపు చేసి భర్తీ చేయాలి.

ప్రణాళికా వినియోగం

అత్యవసర అభివృద్ధి కార్యక్రమాలనూ, లభ్యంకాగల ఆదాయ వనరులనూ పరిశీలించిన మీదట రాష్ట్ర నాలుగవ పంచవర్ష ప్రణాళిక పరిమాణాన్ని రూ. 522 కోట్లకు నిర్ణయించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ సహాయం రూ. 280 కోట్లు ఉంటుందనీ, ప్రస్తుత మిగుళ్లు, క్రొత్త పన్నులు, అప్పులు, చిన్న మొత్తాల పొదుపు వగైరా వాటిద్వారా రాష్ట్రప్రభుత్వం రూ. 242 కోట్లు సేకరించగలదనే ఉద్దేశంతో ఇది రూపొందించడం జరిగింది. ప్రభుత్వోద్యోగుల, స్థానిక సంస్థలు, పబ్లికు సంస్థలు వగైరా వాటి ఉద్యోగుల కరువు భత్యంలో ఇటీవల జరిగిన పెరుగుదలమూలంగా రాష్ట్రప్రణాళిక వనరులలో సుమారు రూ. 64 కోట్లు తగ్గుతాయి. ప్రస్తుత ప్రణాళికా పరిమాణాన్ని రూ. 522 కోట్లనుండి తగ్గింపు చేసే సమస్యే లేదు. కనుక రాష్ట్రం సమకూర్చుకోవలసిన రు. 242 కోట్ల మొత్తాన్ని ఎట్టి పరిస్థితులలోనైనా సమకూర్చుకొనేందుకు చర్యలు తీసుకోవలసి వున్నది.

మొదట రూపొందించిన 1966-67 వార్షిక ప్రణాళికలో రూ. 79.25 కోట్ల మొత్తం కేటాయించ బడింది. కాని నాగార్జున సాగరు ప్రాజెక్టు, పోచంపాడు ప్రాజెక్టు, విద్యుచ్ఛక్తి పథకాలు మొదలైనవాటిపై అదనపు వినియోగాన్ని చేర్పడంకోసం పై మొత్తం రూ. 94.88 కోట్లకు సవరించబడింది. ఐనాకా రూ. 61.25 కోట్లమేరకు కేంద్ర సహాయం లభించవచ్చు. 1967-68 కు సంబంధించి, ప్రస్తుత సూచనల ప్రకారం కేంద్ర సహాయం రూ. 50 కోట్లకు మాత్రమే పరిమితమై వుంటుంది. రాష్ట్రరంగంలోని వనరు సంవత్సరం ఆఖరున ఓవర్ డ్రాఫ్టును తీర్చడంకోసం కేంద్రప్రభుత్వం ఇచ్చే సహాయంపై ఆధారపడివుంటాయి. ఈ విషయం పరిష్కారమయ్యేలోగా, ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వుండడంవల్ల 1967-68 వార్షిక ప్రణాళికలో నీటి పారుదల, విద్యుచ్ఛక్తి పథకాలపై వినియోగానికి ప్రస్తుత సంవత్సరానికి మొదట రూపొందించిన ప్రణాళికలో కేటాయించిన మొత్తాన్నే ఏర్పాటుచేయాలని, ఇతర పథకాలకు 1966-67 కు మొదట అనుకున్న ప్రణాళికలో చేసిన కేటాయింపులలో 75 శాతం చొప్పున ఏర్పాటు చేయాలని నిశ్చయించబడింది. ప్రస్తుతసంవత్సరానికి, వచ్చే సంవత్స

రానికి ఆయా రంగాలకు సంబంధించిన కేటాయింపులు ఈ క్రింది విధంగా వున్నాయి:

(రూపాయలు కోట్లు)

	1966-67 కు ప్రణాళికా వినియోగం		1967-68 ప్రణాళికా వినియోగం
	మొదట కేటాయించినది.	సవరించిన ప్రకారం	
1. వ్యవసాయం, పశుసంవర్ధన, మత్స్య పరిశ్రమ, సమాజాభివృద్ధి, చిన్నతరహా నీటిపారుదల	17.78	19.28	18.16
2. నీటి పారుదల	18.25	22.26	18 55
3. విద్యుచ్ఛక్తి	82.00	37.50	82 00
4. గనులు, పరిశ్రమలు	3.00	2 97	2.18
5. రవాణా, కమ్యూనికేషన్లు	4.16	3.16	2 87
6. విద్య	3.37	3.21	2.58
7. వైద్యం, ప్రజారోగ్యం, గృహనిర్మాణం, వివిధ సంక్షేమ పథకాలు వగైరా	5.74	6.00	4.48
మొత్తం.	79.25	94.38	70.26

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి క్రింద ప్రధాన పద్దులు

నీటిపారుదల :

(రూ. కోట్లు)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు	...	...	8.50
పోచంపాడు ప్రాజెక్టు	...	...	1.20
తుంగభద్ర ఎగువ కాల్వ	...	...	0.71
పంపా రిజర్వాయరు	...	...	0.27
నల్లవాగు ప్రాజెక్టు	...	...	0.25
వట్టిగడ్డ ప్రాజెక్టు	...	...	0.25
తాండవ రిజర్వాయరు	...	...	0.60
కనుపూర్ కాల్వ పథకం	...	...	0.20
లంక సాగరుప్రాజెక్టు	...	...	0.20

విద్యుచ్ఛక్తి

ఎగువ సీలేరు జలవిద్యుత్ పథకం	....	....	1.46
శ్రీశైలం జలవిద్యుత్ పథకం	....	....	4.20
జలిమెల డాం	....	....	2.79

పీటికిలోడు విద్యుచ్ఛక్తి బోర్డు, కొత్తగూడెం థర్మల్ పథకం, రామగుండం థర్మల్ పథకం, దిగువ సీలేరు జల విద్యుత్ పథకాలను నిర్వహిస్తున్నది.

పొదుపు చర్యలు

నేను ఇంతకు ముందే పేర్కొన్నట్లు, నాలుగవ పంచవర్ష ప్రణాళికలో, ముఖ్యంగా ఈబడ్జెటు సంవత్సరంలో ఖర్చు బాగా పొదుపు చేయడం తప్పనిసరి అయింది. ఖర్చులను అదుపులో పెట్టేందుకు, సాధ్యమైన చోట పొదుపు చేసేందుకు అనేక చర్యలు ప్రవేశపెట్టబడుతున్నాయి. ఆ చర్యలలో కొన్నిటిని ఇక్కడ పేర్కొంటాను:—

(1) పరిపాలన ఖర్చులలో 10 శాతం తగ్గింపు చేయాలని సంకల్పించబడింది.

(2) క్రొత్త ఖర్చులన్నీ నివారించబడతాయి.

(3) భర్తీ చేయని ఉద్యోగాలన్నింటి గురించి వివిధశాఖలలో ఇటీవలి సంవత్సరాలలో మంజూరు చేయబడిన తాత్కాలిక ఉద్యోగాలను గురించి జాగ్రత్తగా పరిశీలన జరిపి వాటిని ఎంతమేరకు తగ్గించడం సాధ్యమో కనుగొనబడుతుంది.

(4) అదేవిధంగా వాహనాలు, సరంజామా మొదలైనవాటి కొనుగోలుకు సంబంధించిన ప్రతిపాదనలన్నీ మరింత జాగ్రత్తగా పరిశీలించబడతాయి.

(5) పబ్లికువర్క్సు, నీటిపారుదల వగైరా శాఖలలో సిబ్బంది పరిమాణాన్ని కొన్ని సంవత్సరాల క్రిందట అప్పటి ధరల ప్రకారం పనినిబట్టి నిర్ణయించడం జరిగింది. నిర్మాణాలకయ్యే ఖర్చు ఇటీవల సంవత్సరాలలో ఎంతగానో పెరగగా ఒక సర్కిలుకు లేదా డివిజనుకు అప్పజెప్పినపని అదే దామాషాలో సవరించబడలేదు. అందుచేత ఈ విషయాన్ని సమీక్షించి క్రొత్త ప్రమాణాన్ని నిర్ణయించడానికి సంకల్పించబడింది.

(6) ఇకముందు నిర్మించబోయే క్రొత్తభవనాలకు చవకగాను, పొదుపుగాను వుండే డిజైన్లు రూపొందించవలసిందిగా చీఫ్ ఇంజనీర్లను కోరడం జరిగింది.

(7) ఏవో తప్పనిసరి అయిన సందర్భాలలో తప్ప, భవనాల నిర్వహణ పని ఒక సంవత్సరంపాటు నిలిపివేయబడుతుంది.

(8) జిల్లాస్థాయిలో నిధుల కేటాయింపుమీద ప్రస్తుతం 'ప్రీ ఆడిటు' జరగడంలేదు. ఖర్చు ఏ సమయంలోను బడ్జెటులో మంజూరైన మొత్తానికి మించకుండా ఉండేటట్లు చూసే నిమిత్తం, జిల్లా బడ్జెట్ల పద్ధతిని, జిల్లాలకు కేటాయించిన మొత్తాలపై జిల్లా ట్రెజరీ ఆఫీసరుచే కట్టుదిట్టమైన తనిఖీని ప్రవేశపెట్టడానికి సంకల్పించబడింది.

ఇవిగాక, పన్నులు వసూలు చేయడానికి, ఋణాలు, అడ్వాన్సులు రాబట్టడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఈ చర్యలన్నింటి మూలంగా మన ఆర్థికస్థితి ఎంతగానో అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడుతుందని భావిస్తున్నాను.

ముగింపు

మన దేశం ఇప్పుడు క్లిష్టపరిస్థితిలో వుంది. మనను ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారంకోసం తక్షణమే ఏకోన్ముఖ కృషిసల్పడం ఎంతైనా అవసరం. అయితే మన ప్రయత్నాలు జయప్రదం కావడమన్నది గౌరవసభ్యులు, అన్నివర్గాల ప్రజలు అందజేసే సహకారం పై ఆధారపడి వుంటుంది. ఇదివరకటిలాగే ప్రభుత్వానికి అన్ని వైపులనుంచి హృదయపూర్వక సహకారం లభించగలదని విశ్వసిస్తున్నాను. ముఖ్యమైన సమస్త సమస్యల పైన సాధ్యమైన సకల సందర్భాలలోను మీ అందరి అభీష్టాలను తెలుసుకోవడానికి ప్రభుత్వం కృషిచేయగలదని గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను.

జై హింద్.

Mr. Speaker :— I am to announce to the House that the latest hour for receipt of cut motions on the Budget for 1967-68, i.e., Vote on Account is 5 p.m. on 24-3-1967, that is, to-morrow. Cut motions received after that hour will not be accepted.

శ్రీ టి. నాగిరెడ్డి :— మనం దీనిమీద డిస్కషను ప్రారంభించేది 27 వ తేదీని అనుకుంటాను. 27 వ తేదీన డిస్కషన్ చేసేదానికి రేపటిలోగానే కట్ మోషన్సు యివ్వడానికి సభ్యులకు అవకాశం సరిపోదని భావిస్తున్నాను.

Mr. Speaker :— Instead of 5 p.m. on the 24th, we will have it as 26th evening. That will be all right. Now Sri T. V. S. Chalapathi Rao will continue his speech.

MOTION ON ADDRESS BY THE GOVERNOR

శ్రీ డాక్టర్. టి. వి. యస్. చలపతిరావు :— అధ్యక్షా, సివిలు సప్లయిస్ గురించి మాట్లాడుతూ ఉండగా విరమించడం జరిగింది. గవర్నరుగారి యడ్రసులో యేమి చెప్పారంటే యేదో ఫుడ్ కార్పొరేషను మాదిరిగా ప్రత్యేక సంస్థను యేర్పాటు చేయబోతున్నాము. వారే సివిలు సప్లయి విషయాన్ని చూస్తారనే అర్థం వచ్చేటట్లుగా ఉంది. విస్పష్టంగా లేకపోయినప్పటికీ, యేది యెట్లా ఉన్నప్పటికి నేను మనవిచేసేది యీరోజు ప్రభుత్వం క్రొత్తగా వచ్చింది కాదు. మూడు—నెలల క్రిందటివరకు మూడు నెలలో జరిగిన విషయాలను బట్టి చూస్తే ప్రజలకు కావలసిన సివిలు సప్లయిలలో ప్రధానమైనది బియ్యం. దాని గురించి మనవిచేశాను. బియ్యం తరువాత గోధుమలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇటీవల ఫెడరేషనువారు ముఖ్యమంత్రిగారికి విందు సందర్భంలో కూడా అదే విషయం మనవిచేశారు. అనేక పిండిమరలు క్రొత్తవి నిర్మించ బడ్డాయి. పిండిమరలకు కావలసిన గోధుమలు అంతాచూస్తే సరియైన సప్లయి లేదు. అందుచేత పిండి ధర పెరిగింది. సరసమైన ధరకి లభించనటువంటి పరిస్థితిలో ఉన్నాయి. అయితే సూపర్ బజారు పెట్టాము కదా అన్నారు. మనం అధిక ధరలనుంచి మధ్య తరగతివారికి బీదవారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో మొదట చీప్ గ్రెయిన్ డిపోస్ పెట్టాము. Cheap grain depots నుంచి Super Bazar వరకు వెళ్లాము. సూపరు బజారు బాగానే పనిచేస్తున్నది

అని నేను తిలకించినప్పుడు అర్థం అయినది. అయితే కొన్ని క్లాసెస్ వారికే లాభం దొరుకుతుందిగాని మాసెస్‌కు లాభం వచ్చే అవకాశం యెక్కడ ఉంది. అందువల్ల మాసెస్‌కు కావలసిన నిత్య అవసరంతో ఉన్న బియ్యం లభించాలంటే బియ్యం విథిన్ ది స్టేట్ ఫ్రీట్రేడ్ అనుమతిస్తే బాగా లభిస్తాయి. గోధుమలు, శనగపప్పు మొదలైన రాష్ట్ర అవసరాలగురించి యిదివరకు బ్యూరో ఆఫ్ యెకనామిక్స్ యిచ్చిన అంకెలద్వారా తెలుస్తున్నది. అవి యే రాష్ట్రంలో పండుతాయో తెలుస్తున్నది. అందువల్ల ఒక సంస్థను నిర్మాణం చేసేలోగా — ఆ సంస్థ బేరాలు మొదలు పెట్టేలోగా ప్రజల యిబ్బంది చాలా అధికం అవడానికి అవకాశం ఉంది. అందుచేత కన్సప్షను, డిమాండు ఫిగర్సు దృష్టిలో పెట్టుకొని వెనువెంటనే కార్పొరేషను వచ్చినా రాకపోయినా కూడా పంజాబునుంచి వచ్చే శనగపప్పును యితర రాష్ట్రాలనుంచి గోధుమలను కూడా సక్రమమైన ధరలకు సామాన్య ప్రజలకు అందజేసేటట్లుగా చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని తమద్వారా మనవిచేస్తున్నాను. కాటన్ విషయంలో ఫెడరేషను వారు చెప్పారు. అనేకమైన స్పిన్నింగు మిల్సు మన రాష్ట్రంలో నెలకొల్పబడ్డాయి. దానికి కావలసిన రా మెటీరియల్ కాటన్ యెక్కువగా లభించడం లేదు. కారణం కాటన్ మీద మన రాష్ట్రంలో అమ్మకం పన్ను యెక్కువగా ఉంది. ప్రక్కన మైసూరు రాష్ట్రంలో అమ్మకం పన్ను చాలా తక్కువగా ఉంది. ఆ కారణం చేత ఉన్నటువంటి కాటన్ లభించడం లేదు అని వారి విజ్ఞప్తిలో విన్నవించారు. కనుక అవన్నీ దృష్టిలో పెట్టుకుని మినిస్టరుగారు వెనువెంటనే చర్యలు తీసుకొని ప్రజల మన్ననలను పొందుతారని ఆశిస్తున్నాను. మరొక విషయం చెరకు ప్రొడక్షను గనుక చూస్తే రిజర్వు బ్యాంకు యాన్యువల్ రిపోర్టు ప్రకారం మిగతా పంటలు తగ్గినప్పటికి చెరకుపంట తగ్గినదని రిపోర్టులేదు. చెరకు ఫ్యాక్టరీలు మూతపడే ప్రమాదం ఉంది అని పత్రికలద్వారా చూస్తున్నాము. అందుకు కారణం బెల్లానికి డిమాండు యెక్కువగా ఉంది అని ఉత్పత్తి చేసే రైతులు బెల్లంకోసం చెరకు అమ్ముతూ ఫ్యాక్టరీలకు అందచేయడం లేదని చెబుతున్నారు. ప్రతి కేన్‌గ్రోయింగ్ యేరియాలో కేన్‌గ్రోయర్సు అగ్రిమెంటుకు విరుద్ధముగా బెల్లానికి యెట్లాయిస్తారు Locking the stable after the horses are stolen మాదిరి కాకుండా వెనువెంటనే ఉత్పత్తిఅయిన కేనును వారుచేసుకున్న అగ్రిమెంటు ప్రకారం షుగరు ఫ్యాక్టరీసుకు డెలివరీ చేయడానికి తీసుకోవాలని మనవి చేస్తున్నాను. సూపర్ బజార్ నిన్న చూశాను. చాలా చక్కగా నిర్మాణం జరిగింది కూరకాడి నుండి బాగానే అమ్ముతున్నారు. ప్రజలకు సంతృప్తికరంగా ఉన్నట్లుగా ఉంది. సికిందరాబాదులో విశాఖపట్టణంలో కూడా యీ మాదిరి సూపర్ బజార్ యేర్పాటు చేస్తామని ప్రసంగంలో చెప్పారు. జంట నగరాల తరువాత విజయవాడ రాజకీయంగా ప్రాముఖ్యం వహించింది, కమర్షియల సెంటర్, రైల్వే జంక్షను, అది యెందువల్ల గవర్నరుగారి దృష్టిలోంచి పోయిందో అగ్ని భయంవల్ల పోయిందేమో, ఇక అగ్ని భయాలు కావని నేను కూడా నమ్ముతున్నాను. విశాఖపట్టణం, సికిందరాబాదులో ప్రారంభించే సమయంలో విజయవాడ పట్టణంలో సూపర్ బజారును యేర్పాటు చేసి కొంతవరకైనా ధరలు అందుబాటులో ఉండేటట్లు చేయాలని తమద్వారా

ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. ఇదే సందర్భంలో మొక్కజొన్న బాగా పండిస్తున్న రైతుల దగ్గర వర్తకులు కొంటారు. బెంగాలు మహారాష్ట్రాలలో మొక్కజొన్న డిమాండుఉంది. ఆ డిమాండు కోసం వేగన్ను కావాలని పర్మిషను అడిగితే మన ప్రభుత్వం నిరాకరించారు. ఎందుకు నిరాకరించారంటే యెక్కువ ధర్లకు అమ్ముతారు. కన్స్యూమర్సుకు రేటు యెక్కువ అవుతుంది అని ప్రభుత్వం కోఆపరేటివు ఫెడరేషను ద్వారా యెగుమతి చేయాలని అనుకున్నారు. అదే సమూనాలో బెంగాలునుంచి పంజాబునుంచి వస్తుంది. మన రాష్ట్రానికి 25 వ స్థానం తీసుకున్నది పంట తగ్గిపోతున్నది. రైతులు పండించడం తగ్గిపోతున్నది. సికిందరాబాదు, హైదరాబాదు నగరాలలో యీ రోజులలో శనగ కంకులుతో చాలమందిని చూస్తూంటాము మన కన్స్యూమరుకు కావలసిన శనగపప్పు తక్కువ ధరలకు వచ్చేటట్లుగా పంజాబు రాష్ట్రము యితర రాష్ట్రాలు ఆసక్తి చూపించేటట్లు యిప్పుడే చర్యలు తీసుకోవాలని తమద్వారా మనవి చేస్తున్నాను. విషయము చిన్నది అయినా తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసి వచ్చింది అంటే యెన్నికల సమయంలో సంక్రాంతి పండుగ క్యాండిడేట్సు దురదృష్టవశాత్తు వచ్చింది. శనగపప్పు దొరకలేదు. కోఆపరేటివు కన్స్యూమరు స్టోర్సులో కూడా దొరకలేదు. విషయం చిన్నదిగా కనిపించినప్పటికీ ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసి వచ్చింది. వచ్చే సంక్రాంతికి అయినా శనగపప్పుకి లోటు లేకుండా సివిల్ సప్లయిస్ వారు చేస్తారని నేను ఆశిస్తున్నాను. మిల్లర్స్‌కి, retail dealersకి ఒక చిన్న తగాదా వుంది అమ్మకపు పన్ను విషయములో. వారి దగ్గర నుంచి అమ్మకపు పన్ను 2% వసూలు చేశారు. వసూలు చేయవలసిన హక్కు అమ్మకపు పన్ను చట్టము క్రింద వారికి లేదు. గత సమావేశములో ఆర్థిక మంత్రి అయిన చెన్నారెడ్డిగారు దానిని అంగీకరించారు, మిల్లర్సు వారి assessment ఇంకా పూర్తికాలేదని అంటున్నారు. కనుక Commercial Tax Officers మిల్లర్సు assessments త్వరగా పూర్తి చేస్తే వారు ఈ అఫిడవిట్స్ ఇస్తారు. అప్పుడు చిల్లర వర్తకులకు బాధ లేకుండా పోతుంది.

Food Adulteration Act పట్టణములో వున్న వర్తకులకు చాల బాధ పెడుతున్నది. చట్టము పార్లమెంటులో చేయబడుతుంది అమలు చేసేది రాష్ట్రాలు. ఉత్పత్తి అయ్యే కందిపప్పు, శనగపప్పు వగైరాలు ఇతర రాష్ట్రాలలో వుంటుంది. అక్కడ వాటికి రంగు వేయబడుతుంది, ఆ రంగు వేసిన wholesale producers పైన ఆ రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకొంటారో లేదో కాని ఆ రంగు వేసిన శనగపప్పు, కందిపప్పులను తెచ్చి ఇక్కడ అమ్మే చిల్లర వర్తకులకు రూ. 500/-లు, రూ. 1000/- జరిమానా వేయడమే కాకుండా కొన్ని చోట్ల 6 నెలలు శిక్ష విధించడం జరుగుతున్నది. " మేము రంగు వేస్తే మమ్ములను శిక్షించండి " అని ఇక్కడ చిల్లర వర్తకులు తెలుపుతున్నారు, అసలు రంగు వేసిన వారు ఇతర రాష్ట్రాలలో వుంటే వారిని విడిచిపెట్టి, వారు scot freeగా వున్నారు. మమ్ములను శిక్షిస్తున్నారు, ఇది అన్యాయము అని చిల్లర వర్తకులు చెబుతున్నారు. ఇది చాలా న్యాయమైన విషయము. నేను నిన్న సూపర్ బజారులో చూశాను, పెసరపప్పు.

కందిపప్పు, వేరుసెనగపప్పు, ఇవన్నీ ప్లాస్టిక్ కవర్సులో పెట్టి అమ్ముతున్నారు అలాగే producers దగ్గర నుంచి కూడ ఇలాంటి కవర్సులో పెట్టి పంపితే ఇక్కడ Food Adulteration Act క్రింద వీరు నేరము చేశారని శిక్షించే అవకాశము లేకుండా పోతుంది. కనుక కనీసము మన ప్రభుత్వము కేంద్రానికి తెలియ చేసి ఉత్పత్తిదారులు రంగు వేసి పంపినా ఇలాంటి sealed covers ద్వారా పంపిస్తే ఇక్కడ వీరు నేరము చేశారు అనే ఇబ్బంది లేకుండా పోతుందిఅని మనవిచేస్తున్నాను.

4వ ప్రణాళిక గురించి ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటు ప్రసంగములో చెప్పారు. గవర్నరుగారు చేసిన ప్రసంగములో చెప్పారు. ప్రణాళికలన్నీ మంచివే. మొదటి 3 ప్రణాళికల కాలములో మన రాష్ట్రము అన్నిరంగాలలోనూ కూడా ముందంజ వేసినద నేది నిర్వివాదాంశము. వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఒక సందర్భములో మాట్లాడుతూ అదే అభిప్రాయము వెలి బుచ్చారు కాని ఇప్పుడు ఒప్పుకొంటారో లేదో నాకు తెలియదు. Wastage చాల ఎక్కువగా జరుగుతున్నది. దానిని తగ్గించడానికి ముఖ్యమంత్రిగారు చాల శ్రద్ధ పడుతున్నట్లు తెలుస్తున్నది. ఇటీవలనే ఒక ఆర్థిక శాస్త్ర వేత్త చెప్పారు Advanced Country ఏమిటో, economically backward country ఏమిటనేది. A developed Country is one that produces wealth out of wealth. An undeveloped country is one that wastes wealth. ఇక్కడున్న వెల్తు man power. Unutilised man power in the country side. Townsలో వుంది. ఇది అంతా వెల్తు కాదని అనడానికి వీలు లేదు. ఈ వెల్తును ఉపయోగించుకోడానికి labour intensive schemes మనవి చేశాను ప్లానింగు, కమీషను ఎప్పటికప్పుడు Capital scarceగా వుంది. Capital intensive schemes, labour intensive schemes కావాలని చెబుతున్నారు. కాని ఆ చరణలో అది ఎక్కడా కన్పించడము లేదు. ప్రతి ఫామిలీకి రెండురకాలైన ప్లాన్సు ప్రభుత్వము ఇవ్వాలని మనవి చేస్తున్నాను. production plan. కుటుంబములో వున్న సభ్యులు కూలికి నాలికి పోగా. గుమాస్తా పనులకు పోగా మిగతా సభ్యులు దుర్గాబాయి దేశముఖ్ గారు పెట్టించిన అగ్గి పెట్టెల ఫ్యాక్టరీలలో రోజుకు 40 పైసలు అయినా సంపాదించుకొనవచ్చు తెనాలి దగ్గర బుర్ర పాలెం అనే గ్రామము వుంది. అక్కడున్న రైతులు ఖాదీ బోర్డు ద్వారా వున్న సావకాశాన్ని ఉపయోగించుకొని ఖద్దరు ఉత్పత్తి ద్వారా సంవత్సరానికి 4 వేల రూపాయలు సంపాదిస్తున్నట్లువుంది. అందువల్ల ప్రతి ఫామిలీకి పంచాయతీ రాజ్ ఏజన్సీ ద్వారా ఇవ్వండి. మరొక ఏజన్సీ ద్వారా ఇవ్వండి. ఫామిలీ ప్రొడక్షను ప్లాను లేకుండా రీప్రొడక్షను ప్లాను అమలు జరిగిపోతున్నది. ఒక్కొక్క నిముషానికి 22 మంది ఉద్భవిస్తున్నారు 3వ ప్రణాళికనాటికి ఆహార ధాన్యాలను 8 కోట్ల టన్నుల నుంచి 10 కోట్ల టన్నులకు పెంచుకోగల్గినా ఫలితము కన్పించడము లేదు. రష్యా దేశములో 40 సంవత్సరాలలో జరిగిన అభ్యాశా మన దేశములో 10 సంవత్సరాలలో జరిగినదని అందరూ ఒప్పుకొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వముగాని కేంద్ర

ప్రభుత్వముగాని అవలంభించిన family planning programmes అన్నీ fail అయినవని చెప్పడానికి విచారిస్తున్నాను. Family Planning Clinics, Family Planning Centres అని పెట్టారు వాటి వల్ల వచ్చేది ఏమీ లేదు. ఇప్పుడు 'లూప్' అని పెట్టారు. నేను ఇటీవల పెద్దటిచింగ హాస్పిటల్సుకు వెళ్లాను. 'లూప్' వేసుకొన్న తరువాత కూడా కొంత మంది స్త్రీలకు గర్భిణీ వచ్చినదని, ఆ స్త్రీ ప్రసవమయినప్పుడు శిశువు అయినా బయటకు వచ్చినది కాని ఆ లూప్ బయటకురాలేదని ఇది ఎక్స్‌రేద్వారా తెలుసుకొన్న విషయమని హాస్పిటల్స్‌లోని లేడీ డాక్టర్సు చెప్పడము జరిగింది. ఈ స్త్రీలకు నడుములో నొప్పివస్తున్నది. కొందరికి రక్తస్రావము ఎక్కువ అవుతున్నది. వీటి పెర్సెంటేజి తక్కువ కావచ్చు. కాని మన దేశములో విద్య తక్కువగా వున్న ఈ రోజులలో ఫలానా వారికి కడుపువచ్చి సంతానము కల్గినది అన్నా, రక్తస్రావం అవుతుతోంది అన్నా మిగతా స్త్రీలు భయపడి లూప్ ఉపయోగించుటకు అంత విరివిగా రావడములేదు. కేవలము లూప్ మీద ఆధార పడకూడదు. గుంటూరు జిల్లాలోని డాక్టర్లు ఏమిచెప్పారు అంటే పురుషులు వేసక్టమీ ఆపరేషన్ చేయించుకోడానికి ముందుకు రావడములేదని, స్త్రీలను ఆపరేషన్ చేయించుకోమని అంటున్నారని చెప్పారు. అసలు ప్రభుత్వము చేస్తున్న అభివృద్ధిని అంతా వమ్ముచేస్తున్నది. రాణింపు లేకుండా చేస్తున్నది. కడుపులో వున్న శిశువుకు మునుగు ఎలా అడ్డము వస్తున్నదో అద్దముమీదవున్న కాంతికి దుమ్ము ఎలా అడ్డమువస్తున్నదో, fire కి smoke ఎలా అడ్డము వస్తున్నదో అలా మన రాష్ట్రము దేశము మొత్తమీద అన్నిరంగాలలో ముందడుగువేసికూడ increased production ను ప్రజలు appreciate చేయలేకుండా పోయారుఅంటే population explosion అని అంటున్నారు. ఎస్టిమేటు కమిటీవారు సిఫార్సుచేశారు. స్ఫోటకం రాకుండా టీకాలు వేయించుకొనడము statutory obligation ఎలా వున్నదో అలాగే ఒకరు, ఇద్దరు సంతానము కల్గిన తరువాత స్త్రీ గాని, పురుషుడుగాని compulsory గా operation చేయించుకోవాలని పెట్టాలి. అది కనుక fail అయితే చేసిన డాక్టరుకు, చేయించుకొన్న వారికి శిక్ష విధించే ఏర్పాటుచేస్తేనే ఇది effective అవుతుంది. మద్రాసు రాష్ట్రములో ఇటీవల ప్రభుత్వదృష్టికి వచ్చినది, ఆపరేషన్ చేసినట్లుగా చేశారు. కాని నిజముగా ఆపరేషను జరగలేదు. దానివల్ల misunderstanding వస్తున్నది Family Planning operation సందర్భంలో ఒక deterrent punishment provide చేయకపోతే wastage of wealth క్రింద పోతుందని మనవిచేస్తున్నాను. ప్రతి ఫామిలీకి production plan, repoduction plan అని వుండాలి. ఇద్దరో, ముగ్గురో సంతానము కల్గిన తరువాత విధిగా ఆపరేషన్ చేయించుకోవాలనేది వుండాలి. కాని ఇప్పుడు నడుపుతున్న family planning clinics కి పోయి loop పెట్టుకోవాలన్నా ఇంకొక సాధనం ఉపయోగించాలన్నప్పటికి అది ఆచరణసాధ్యమైన విషయముకాదు అని మనవిచేస్తున్నాను. ఇదివరకు ఈ family planning programme కి కోట్ల రూపాయలు ఎట్లా దుర్వినియోగము అయిపోయినదో అట్లాగే ఇప్పుడుకూడ దుర్వినియోగమయ్యే ప్రమాదమువుంది. ఇప్పుడే 50 కోట్లకు ఆనాశావచ్చినది. 60 కోట్లు అయితే చైనా సరిహద్దులకు మనము వెళ్లే ప్రమాదమైన పరిస్థితి వస్తుందికనుక నేను ఇంతాక

మనవిచేసినట్లు statutory obligation చేస్తే ఇటువంటి ప్రమాదమునుంచి బయట ప్రమాదమునుంచి బయట పడడానికి అవకాశము వుంటుంది. Vasectomy ని అమెరికాలో 70 ఏళ్ల క్రిందట ఒక డాక్టరు కనుక్కొన్నాడు. ఆయన ఈ vasectomy operations చేస్తూవుంటే రోమన్ కేథలిక్ మిషనరీస్ వారిని excommunicate చేశారు. ఇది religion కి విరుద్ధము. చేయకూడదు అన్నప్పటికి ఆయన persist చేశారు. రాను రాను ప్రజలు దాని ఉపయోగము గుర్తించారు. అక్కడ శాసనముగా చేసినందువల్ల ఇవాళ అమెరికాలో 1 చ. మైలుకు జనాభా 12 మంది వున్నారు. మనదేశములో 1 చ. మైలుకు 875 మంది వున్నారు. ఈ family planning కొరకు 500 కోట్లు మన రాష్ట్రములో ఖర్చు అయినది. ఇంకొక 42 వేల కోట్లు ఖర్చుఅయినా నిమిషానికి 22 మంది పుడుతూవుంటే దీనిఫలితము ఏమి వుంటుంది అనివాకువున్న భాషా జ్ఞానముతో ఇంత forcible గా చెప్పవలసిన అవసరము ఏర్పడినదని మనవిచేస్తున్నాను. రష్యాలో చ॥ మైలుకు జనాభా 20 మంది. వారు అన్నిరంగాలలో సాధించిన అభివృద్ధిని అనుభవించడానికి అవకాశము కల్గినది. అదేమార్గాన బ్రహ్మానంద రెడ్డిగారి ప్రభుత్వము సత్వరచర్యలు తీసుకొంటుం దని ఆశిస్తున్నాను. ఇక, ప్రణాళికలు అమలుజరిపే విషయంలో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నాము. అందులో తప్పేమీలేదు. మనది వ్యవసాయిక రాష్ట్రం అయితే ఏతీరున నడుస్తున్నది ? వ్యవసాయానికి మొదటి step improved seeds. Seeds farms చరిత్ర చూస్తే-నాకు తెలిసిన ప్రకారం నిజం అయితే ముందు 25 ఎకరాల చొప్పున కౌలుకు తీసుకొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కౌలు రేటుకు ఏ రైతుకూడా 15 ఎకరాలుకూడా ఇవ్వలేదు. హై లెవెల్ లాండ్స్, సలైన్ లాండ్స్ తీసికొన్నారు. తీసికొని seed farms పెట్టారు. నాకు తెలిసినంతవరకు అవేవీ జయప్రదం కాలేదు. బంజరు భూములు సాగుచేస్తే నీటి వనరులులేవు. మొదటి మూడు పంచవర్ష ప్రణాళికల్లో improved seeds కోసం 8 కోట్లు ఖర్చు చేసినట్లువుంది. నేను ఎగ్జాజిరేట్ చేస్తున్నానని అభిప్రాయం కలగవచ్చు కాని 8 కోట్లకు 8 కోట్ల విత్తనాలుకూడా వాడారోలేదో నాకు అనుమానంగావుంది. Seed Farm Corporation అని పెట్టారు. R. T. C., Electricity Board లాగే ఇదికూడా వుంది. వ్యవసాయోత్పత్తి ఏ విధంగా వుందో నేను మనవిచేయవలసిన అవసరంలేదు. ఆదర్శఫార్మర్స్ అని ప్రతి బ్లాకులో ఎన్నుకొంటున్నారు. అటువంటి వారికి ఆర్థిక స్తోమతు కలుగచేసి మంచి మంచి విత్తనాలు ఇస్తే ఎక్కువ వ్యవసాయోత్పత్తి అవుతుంది. ఈ seed farms మీద ఆధారపడితే ఏదీ కాదు. నేను Chairman గా వున్న కమిటీలో కొందరు సభ్యులు రైతులుగా వున్నవారు వున్నారు. ఈ విషయం వచ్చినప్పుడు వారు వ్యవసాయ డిపార్టుమెంటు వారుఇచ్చే విత్తనాలపై ఏ రైతుకూ విశ్వాసంలేదు. అవి మొలకెత్తవు. ఎరువులకు వెళ్ళినప్పుడు వీటిని అంటగడు తున్నారు అని చెప్పినప్పుడు బాధ్యతగల సభ్యులు చెప్పినదానిని మనం ఎలా కాదనగలం ? 4వ ప్రణాళికలో వ్యవసాయానికి బ్రహ్మాండమైన ప్రాధాన్యం ఇస్తున్నారు. లోకనాథన్‌గారి టీక్నో ఎకనమిక్ సర్వే చూస్తే సర్కార్ జిల్లాలలోవుండే వ్యవసాయోత్పత్తి maximum level లోకి వచ్చింది, 17,00 lbs

to 2,700 lbs వరకు వచ్చిందన్నారు. ఎగ్రికల్చరల్ యూనివర్శిటి రిసెర్చి వర్కర్స్ చేసిన ఫలితాలుచూసే ఇదివరకటికంటే maximum వచ్చే అవకాశం లేదని వారు చెబుతున్నారు. జబ్బు మనిషికి మందు ఎంత జాగ్రత్తగా వాడాలో భూమికి ఎరువు అంత జాగ్రత్తగా వాడాలి. నైట్రోజన్ లోపం అంటున్నారు. Soil పరిశోధన ఎక్కడ జరుగుతున్నదో నాకు తెలియదు కాని బస్తాలకు బస్తాలు దుర్వినియోగం అవుతున్నదో, సద్వినియోగం అవుతున్నదో పరిశీలించాలి. కొత్తగా సాగులోనికి వచ్చిన భూములకు మళ్ళీ ఎరువు వేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది ? ఎరువుల పంపకం విషయంలో ముఖ్యమంత్రిగారు చాల జాగ్రత్తగా వారే స్వయంగా దానిని చేపడతారని హామీ ఇచ్చారు కనుక వారు దానినికూడ దృష్టిలో వుంచుకోవాలి. ఎక్కడ భూమి బీదగా వుంటుందో అక్కడ ఎరువులు సప్లయి చేయండి. ఎక్కడ సాయిల్ ఫెర్టిలిటి బాగావుండి, ఎక్కడ మాగ్జిమమ్ ప్రొడక్షన్ వచ్చిందో అక్కడకు ఎరువులు ఇస్తే అవి ఎక్కడకు పోతాయో నేను చెప్పవలసిన పనిలేదు. ఇదే సందర్భంలో హైదరాబాదు నగర ప్రాంతంలోని ద్రాక్షతోటల గురించి మనవిచేస్తున్నాను. మనదేశస్థులే కాకుండా వెస్ట్ ఆఫ్రికామండికూడా ధనవంతులు వచ్చి ఇక్కడి ద్రాక్షతోటలు కొంటున్నారు. Uneconomic holdings వున్న చిన్న చిన్న రైతులందరకూ మన ప్రభుత్వమే వారికి కావలసిన ఆర్థిక స్తోమత కలుగచేసి వారిచే ద్రాక్ష వేసుకొనే అవకాశం కల్పిస్తే ఎకరానికి 10 వేల రూపాయలు 2,8 సంవత్సరాల్లో వస్తుంది. సంవత్సరానికి ఒక బీదరైతుకు 5 వేలు ద్రాక్షతోటలవల్ల లాభంవస్తే అతని ఆనందానికి అంతు వుంటుందా? వారు గ్రామాల్లో కూలీలుగా వుంటున్నారు. Uneconomic holdings చరిత్రచూస్తే అనంతరామన్ కమిటి రిపోర్టులో 52 % అని, లోకనాథన్ కమిటి రిపోర్టులో 58% అని అన్నారు. మొన్న బెజవాడలో జరిగిన పశు ప్రదర్శనంలో ఎక్స్టెన్షన్ కమీషనర్ మాట్లాడుతూ 60% పెరిగిందన్నారు. అన్నాదురైగారు మద్రాసులో మాట్లాడుతూ pat the poor and squeeze the rich అంటే 90% are already uneconomic holders కనుక patting ఎక్కువ అవుతుంది కాని squeezing లేదని హిందూ పత్రిక వ్రాసింది. మన రాష్ట్రంలోని రైతుల సంతానం పెరిగి పంచుకొంటూ పోతూవుండటంవల్ల uneconomic holdings ఎక్కువ అవుతున్నాయి హైద్రాబాదు పరిసరాల్లోని రైతులు తమ భూములను ద్రాక్షతోటలకు అమ్ము కొంటున్నారు. అందువల్ల ఎగ్రికల్చరల్ డిపార్టుమెంటు వారు అటువంటి వారికి ఆర్థికస్తోమత కలుగచేసి వారే గ్రేప్స్ పెంచుకొనే అవకాశం ఎందుకు కలిగించ కూడదు ? ఎడిషనల్ ఎసెస్మెంట్ విషయంలో కోర్టుకు వెళ్ళారు. కోర్టు తీర్పు యింకా నేను చూడలేదు. కర్నూలులో ప్రకాశంగారు 10 రూపాయల లోపు శిస్తును మాఫి చేయాలనుకొంటే, ప్లానింగ్ కమీషన్నుండి చీఫ్ సెక్రటరి వరకు ప్రొటెస్ట్ చేశారు. డెవలప్మెంట్ ఎకానమిలో రిసోర్సెస్ పెంచే మార్గం చూడాలి. ఈ రోజు లాండ్ ఎసెస్మెంటు తీసేయాలని రాజగోపాలా చారిగారు చెబుతున్నారు. ఎన్నికల టైమ్లో వాడార్గారు ఆదేశిడ్ ఇచ్చారు. అందుచేత మొత్తం తీసేయబోతున్నాం అంటున్నారు. అటువంటి extreme step మన శాస్త్రంలో అవసరంవున్నదో లేదో నేను చెప్పలేను.

రీసెటిల్‌మెంట్ చేయబోతున్నారని ఏదో పత్రికలో చూశాను. పన్నులు లేకుండా ఏ ప్రభుత్వము పరిపాలనచేయలేదు. Uneconomic holdings 62% 65% అయినవి. 5 ఎకరాలువుంటే వారికి శిస్తులేకుండాచేసి uneconomic holdings లేకుండా చేయాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక పరిశ్రమల విషయంవుంది. గవర్నరుగారి ప్రసంగం 4,5 సంవత్సరాల క్రిందవి చూశాను. అప్పటి చివరి వాఖ్యాలే ఇప్పటికీ కనిపిస్తున్నాయి. పరిశ్రమల రంగంలో దురదృష్టవశాత్తూ మనం ముందుకు పోవటంలేదు. సింగరేణి కాలరీస్ తప్ప మిగిలిన పరిశ్రమల balance sheet చేస్తే నష్టం తప్ప మరొకటి కన్పించటం లేదు. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలలో కోటి 60 లక్షల రూపాయల నష్టం వచ్చిందని ఇదివరకు శాసన సభలో చెప్పటం జరిగింది. వీటన్నింటిపై drastic steps తీసుకొని వేస్టేజ్ ప్రివెంట్ చేస్తే స్టాఫ్‌ను రిట్రెంచ్‌చేసే అవకాశంలేదు. 80 కోట్ల over draft ఎందుకు అయినది? ప్రొవిజన్ లేకపోయినా ఎస్టిమేట్స్ లేకపోయినా లక్షలు, కోట్లు ఖరీదుగల స్కీములు అమలుచేస్తున్నందువల్ల over draft ఎక్కువైనదని నేను అభిప్రాయపడుతున్నాను.

నా అభిప్రాయం తప్పు అయితే కావచ్చు. Over draft విషయం వచ్చేటప్పటికి N.G.O's, class IV వారిని రిట్రెంచ్ చేస్తామనటం కంటే వ్యవసాయ రంగంలో పరిశ్రమ రంగంలో, తదితర రంగాలలో జరుగుతున్న వేస్టేజ్‌ను అరికట్టితే రిట్రెంచ్‌మెంట్ లేకుండా, overdraft పరిస్థితిని ఎదుర్కోటానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను. N.D.C. లో decide అయిన తరువాత ఫేజ్డ్ పాలసీ, మీరు నిర్ణయించుకొంటే తరుచు సమ్మెలు లేకుండా పోతాయి. హౌస్ సర్జన్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్ సమ్మె చేయటం విచారకరం. వారు మామూలు వారు కారు, చదువుకొన్నవారు. ఉబ్బుగా వున్న వారిని రక్షించటానికి వున్న సిబ్బంది. వారిని రెండు రోజుల క్రితం నేను కలుసుకొన్నాను. మీరు సమ్మె చేయవద్దు. ఆర్థిక పరిస్థితి చిక్కుల్లో వుంది. ప్రభుత్వం వెంటనే చేయలేదు. కనుక మీరు సమ్మె చేయవద్దు అని చెప్పాను. వారు యువకులు కనుక సమ్మెకుదిగారు. N.G.O. ల విషయంలో మేమందరం చాలా ఆందోళన చెందాము. ఎన్నికల ముందు వారు సమ్మె చేయటం దానిని మీరు టాక్ట్‌ఫుల్‌గా మానేజ్‌చేసి నివారించారు. హౌస్ సర్జన్స్ చదువుకొన్నారు. ఉడుకు రక్తంతో వున్న యువకులు సమ్మె చేశారు అనే అభిప్రాయం మనసులో పెట్టుకోకుండా వారి విషయం సానుభూతితో పరిశీలించాలి. N.G.O. ల మాదిరే వీరి సమస్యను పరిష్కరించాలని మనవి చేస్తున్నాను. 57వ సంవత్సరంలో మీరు మునిసిపల్ మంత్రిగా వున్నారు. మీ అధ్యక్షత క్రింద ఎకానమి కమిటి వేశారు. 18 డిపార్టుమెంట్స్ 808 సెక్షన్స్ 14 లక్షలులో వుందని మీరు రిపోర్టు తయారు చేశారు. ఆ 14 లక్షలు అమలు జరిగిందా? ఈ పది సంవత్సరాలలో యింకో లక్ష పెరిగింది. నాకు తెలిసిన లోగట్టా గనుక correct అయినట్లయితే, Departments లో చాలా inadequate staff ఉంది. ఉదాహరణకు పంచాయితీరాజ్ తీసుకోండి. సమితులు పెట్టాం. పంచాయితీలు పెట్టాం. జిల్లా పరిషత్తులు పెట్టాం. 1959 లో 18 కోట్లతో ప్రారంభించి, ఈనాడు వీటి క్రింద 41 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. Accounts Branches చాలా weak గా ఉన్నాయి. కర్నూలు జిల్లా పరిషత్తులో

6 సంవత్సరాల నుంచి audit లేదు. కృష్ణా జిల్లా పరిషత్తు 8 సంవత్సరముల నుంచి audit లేదు. సమితులు పని చెప్పవలసిన పనేలేదు. వారికి ఇచ్చే గ్రాంట్లు వారికే చేరటంలేదు ఎందుకు చేరటంలేదంటే, utilization certificates లేవు అంటున్నారు. వాటిని Local Fund Examiner ఇవ్వాలి. ఈ Local Fund Examiner utilization certificates ఇవ్వందే D.M.S. గారు మందులు ఇవ్వరు. Agriculture వారు ఎరువులు ఇవ్వరు. ఏ Department వారు కూడా గ్రాంట్లు release చేయరు. ఎందుకు చేయటంలేదు. ఈ సంగతి Local Fund Examinerని అడిగితే, నా దగ్గర సిబ్బంది చాలా తక్కువగా ఉంది May 15 వ తారీఖుకల్లా అంతాకూడా annual account for audit పంపించాలి. కానివారుపంపటంలేదు. పంపినప్పటికి నా దగ్గర సిబ్బంది లేవని అంటున్నారు. ఈ రోజు వరకు కూడా పరిస్థితి అట్లాగే ఉంది. అలాంటప్పుడు సమితుల్లో accounts staff లేకుండా ఏమిచేస్తారు ఒక్కొక్కరు 72 registers maintain చేయాలి. ఎందుకు ఈ 72 register లో నాకు అర్థం కావటంలేదు. ఇవన్నీ పరిశీలించి, సిబ్బంది తక్కువ ఉన్న చోట గనుక మీరు సిబ్బందిని retrench చేస్తే, ఇంకా చాలా అసంతృప్తికరమైన ఫలితాలు వస్తాయి అని చెబుతున్నాను. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని retrenchment start చేసే ముందు—selective గా— ఎక్కడ staff కి deficiency ఉంటే అక్కడ ఇవ్వండి ఎక్కడ ఎక్కువ ఉంటే అక్కడ retrenchment చేసి, తీసివేయండి. ఒక్కటే road roller policy పెట్టుకొని, 10% cut ముఖ్యంగా N.G.O's ని తీసివేస్తే ఏమి ఉపయోగం ఉండదని మనవిచేస్తున్నాను. Secretariat level లో surplus staff ఉంది. పంచాయితీరాజ్‌ను Estimates Committee examine చేసినప్పుడు అక్కడ ముగ్గురు Deputy Secretaries surplus అని నివేదికలో ఇచ్చాం. ఆనివేదికకూడా Assembly కి ప్రభుత్వానికివచ్చిదాదాపుసంవత్సరం పైగా అయింది. ఆ surplus గా ఉన్నఆముగ్గురు Deputy Secretariesని ఇంతవరకు తొలగించినట్లులేదు. అందుచేత Secretariat level లో retrenchment లేకుండా N. G. Os. level లోనే retrenchment ఉండటం ఏమాత్రంవాంఛనీయంకాదని మనవి చేస్తున్నాను. మరొక విషయం ఏమిటంటే శాసన సభలో Public Accounts Committee, Estimates Committee వేస్తున్నారు. ఒక్కొక్క కమిటీకి సంవత్సరానికి లక్ష, 2 లక్షలు రూపాయలు ఖర్చు అవుతోంది వారు చాలా శ్రమ తీసుకొని, కూలంకషంగా నివేదికలు తయారుచేస్తున్నారు. ఆ నివేదికలు తయారు చేయడానికి reporters లేరు. Report dictate చేయాలని, ఈ Assembly ఏ Chamber లోనే కూర్చొని ఉంటే— ఈ Chairmen కు నగదులు లేకపోగా, ఆ Chief Reporter గారి దయఉండి, మాకు ఒక Reporter ను ఇచ్చేంతవరకు కూడా, మేము చేతులు కట్టుకొని కూర్చోవలసి ఉంటోంది. లేకపోతే కలం, పెన్సిలు తీసుకొని longhand లో వ్రాసుకోవాలి. Reporters సంఖ్య ఈ శాసన సభలో కూడా చాలా తక్కువగా ఉంది. ఈ retrenchment చేసేముందు ఉన్న reporters ను తీసివేస్తే— అసలు ఈ reports కూడా తయారు కావని భయం వేస్తోంది. ఈ కమిటీలకు సరిఅయినటువంటి equipment ఒక్కటీలేదు ఆ Committee వారు కష్టపడి చాలా evidence collect చేసి report ఇచ్చినప్పటికీ— economise చేసు

దానికి ఆ reports ను ఎప్పటికప్పుడు పరిశీలన చేసినట్లయితే ఇదంతా ఉండేది కాదు. కాని ఒక్కసారి Over Draft వచ్చినప్పుడు, ఆర్థిక లోపం వచ్చినప్పుడు retrench చేసి మిగతా రోజులలో surplus staff ఉండే పరిస్థితి చూడాలి, అప్పుడు staff surplus లేకుండా ఉంటుంది. అసెంబ్లీ కమిటీ సిఫార్సులును అమలు చేయటంలో కూడా తప్పక శ్రద్ధ పూనాలని మనవి చేస్తూ ఇంకో విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎక్స్ఫశేగారు Estimates Committee కి Chairmanగా ఉండేవారు. ఆయన ఇప్పుడు High Court Judge అయినారు. అందరి మన్ననలు పొందిన శ్రీ చెన్నారెడ్డిగారు-ఈనాడు Civil Supplies Minister అయిన మహామేధావి శ్రీ V. B. రాజుగారు Chairmanగా ఉన్న Estimates Committee Reports అన్నీ కూడా ఈనాడు ఉన్నాయి. ఆ సిఫార్సులన్నీ ప్రభుత్వంవారు ఆమోదించడానికి చర్య తీసుకొన్నారా అంటే ఇంతవరకు ఏమీ లేదు. ఇప్పుడు వచ్చినటువంటి Estimats Commitee Reports ఎట్లా ఉంటాయో మీకు తెలును. ఇంకో statutory obligation కూడా ఉంది. ప్రభుత్వం ఆ recommendation పరిశీలించి, అందులో అంగీకరించిన recommen-dation ఎందుకు అంగీకరించారో, అంగీకరించనిచోట ఎందుకు అంగీకరించలేదో reasons అసెంబ్లీకి కూడా తెలుపవలసిఉంది. ఆ provision మన Assembly conduct of Business Rules లోనే ఉంది. గనుక మీరు 5 సంవత్సరాలలో శ్రద్ధపూని మీ నాయకత్వం క్రింద ఆదర్శవంతమైన ప్రభుత్వాన్ని రూపొందించి వ్యాతిగడిస్తారని ఆశిస్తూ— నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

Sri. P. Narasa Reddy (Nirmal) :—Mr. Speaker, Sir, I second the motion proposed by Mr. Chalapathi Rao giving thanks to the address of the Governor. At this juncture, we will have to congratulrate the people of Andhra Pradesh for not only returning the Congress again to power but also for having great confidence in Mr. Brahamananda Reddy for leading the State. During the last session, various times, the Opposition parties had tabled non-confidence motions on one point or the other, saying that the Congress had lost confidence among the people and their policies have carried the country into ruin and the persons at the help of affairs were not implementing the schemes that were formulated, so on and so forth and their motions were thrashed out here. Their propaganda did not at all appeal to the public at large and they have once again shown greater confidence in the Congress Party. The unfortunate part of it is, none of the recognised parties could atleast have a majority to be the leading opposition parties in the State Assembly. We do not want to be proud over these achievements. However, the schemes and the plans that have been formulated and that are to be formulated, the problems that are facing, not only of the State but the Nation at large, have to be faced at all levels. We have to strive towards perfection and see that not only our State progress but also we should give our own hand in helping the nation in all the activities that are to be put forward.

So far as the Andhra Pradesh is concerned, the statistics that are available go to show that in spite of the short falls so far as the resources and money is concerned, we have implemented the first

three Five-Year Plans to the utmost. We have not only tried to maintain the resources that are available with us, but we have been successful in getting as many grants as possible from the Central Government, inspite of the apathy of the Central Government towards our State in giving adequate funds to the gigantic projects that are on hand but also to the common problems that are increasing, like the pays of the N. G. Os and other incidental matters.

I submit Sir, that in the last three years of the III plan, it is quite evident from the progress that we have made that what we could not have achieved in the II Plan and the first two years of the III Plan, we have been able to turn a new page and we have given a good account of ourselves before the public. Because of this, we have been able to get not only the approval but also a word of confidence from the public.

So far as the Plan economy is concerned, time and again the opposition parties have put up varied propositions before the public. One of the parties has said that "we will scrap all the planning", and some of the other parties have said "Let Planning be there, but we will do away with the taxes." Now, if anybody could just think over the present things and want our country to progress, democracy to succeed and the toiling millions of poor agriculturalists and the labourers working in the rural areas to come up, it is only the Planned economy and the planning method by which we could achieve the goals which our leaders at the State and Central levels are visualising. To do away with taxes, is a very easy thing to catch the eye of voter. To say that we have to pay nothing for all the amenities the State is providing is to become very popular—that we will have abolished the Land Revenue Tax, Sales tax and we can do away with all the taxes and then say let the Congress or anybody at the helm of affairs appreciate the progress of the State and the contry. These diametrically opposite ideas naturally could not have appealed to the public and the consequences have been quite evident to any casual observer.

So far as the progress of our State is concerned, we have made endeavours during the past three Plans to get as many resources as possible for the State in trying to carry out the Plans and the programmes that are on hand. So far as the IV Five-Year Plan is concerned, in the first year from the statistics that are available it is clear that we have done much more than the visualised Plan and what we originally envisaged. We can get something more for the colossal project, the Nagarjuna Sagar, which is the bane of our developmental activities in the State, from the Centre in order to quicken its pace. Apart from that, we have been able to get a crore and some more amount for the minor irrigations and soil conservation schemes. We have tried to put them into effect.

So far as the second yar of the IV Plan is concerned, apart from what the Chief Minister has suggested, there seems to be a cut not only from the amount that we are likely to get from the Central Government, but also from our resources due to certain decisions of the Court. We are not able to step up our resources. Inspite of that, we should congratulate our Government, for sticking to its proposal of not cutting the irrigation and power schemes that are on

hand, and to spend as much as we can inspite of the shortfalls that are likely to be confronted. We should see that the IV Plan comes up. Inspite of the maximum taxation that we have enforced, the people have very kindly borne it and co-operated with the Government in putting it forward. It is quite necessary that the Central Government should come to the aid of the State Government in all matters and take over the big projects of Nagarjuna Sagar and Pochampad and other projects as Central Projects It should also see that under income-tax and other Central taxes, we get the due more than what they have been extending. In the memorandum submitted by our Government to the IV Finance Commission, we have said that in order that our resources may improve it should see such avenues by which we could increase our resources. The State has already taxed its subjects to the maximum. We have said that in the distribution of the division pool of the Income-tax, the basis of distribution should be on the basis of population and not on the basis of collections, for the simple reason that Andhra Pradesh has been very backward industrially. And so far as the imports and trade with other states and countries are concerned we have nothing except growing food-grains. We have not progressed industrially and that is due to the fact that the Central Government had not given us any adequate help in locating the indusries in our State. So, in order that our resources are stepped up and stability under economic front may be good, I would suggest that our Government should put up with the Central Government very forcefully to do away with this collection business, in which 10 percent or 20 percent from the Division pool is being taken away by the Central Government and distributed to Such states which are already economically forward and which are taking the bulk of the Central Revenues. The State Government which is determined to put forward the IV Five-Year Plan to confront all the ills, it is necessary that we have to augment the resources. The Central Government, on its part will have to be more generous and come forward with the necessary funds and resources. In spite of the very bad position in our State our Chief Minister has always tried to allocate as much foodgrains as possible that we grow to the neighbouring States where the need is great. In the fourth year of the III Plan we have been able to give away about 5 lakhs and odd tons to other States. Last year, inspite of the difficulties that were confronted we have been able to keep up the assistance that we have been able to give to the other States. So, in order that the State should come up agriculturally, the Central Government should not only give more funds under Minor irrigation but also give more funds to tap the underground waters that are available in vast scales throughout the Andhra Pradesh, In order that the agricultural production may go up and the prices may come down, it is necessary that the food production should increase. The prices that are rising, it is a simple economic factor, where more money is spent on projects and schemes and consumer goods are not relatively produced, as the money is spent, the prices are bound to rise. In order that there has to be a curb on prices, it is necessary that we should very minutely study the point and appoint a Commission to study as to what are causes that lead to the price rise and in what manner we can try to curb the price rise. Then only, we will be able to grapple with this problem. Merely to have a Super Bazar at Hyderabad or one or two places, is nothing. Madras Government

is having these types of bazars all the disticts. I think with these talks of bazars we will not be able to curb the price line and these agitations of the Non-gazetted Officers and other low-paid employees would always be there.

Mr. Speaker :— The member is requested to close his speech.

Sri P. Narasa Reddi :— I am seconding the motion and I should have atleast half-an-hour.

Mr. Speaker :—Only ten minutes are allowed to you.

Sri P. Narasa Reddy :— So far as the prices are concerned, my submission is that in order that the prices should be controlled the Government should go into it very minutely. Although the Governor has made a reference to the point in his address, the members are very much concerned that steps have not been indicated to curb them. There has to be scientific approach in regard to the increase of daily allowances to the employees who are affected by the price-line so that their constant agitation with regard to the high prices should not be there. In a developing nation, if it wants to go up it is necessary that its personnel should be satisfied with their living conditions and working conditions, so that they may give their utmost.

Coming to the existing Administrative Reforms Committee Report that has been submitted by the Committee, I would suggest that endeavours should be made by the State Government to curb delay and fight corruption at all levels. It is a patent fact that where delay is caused in administrative matters, it is bound to give rise to corruption. So, there should be as less delay as possible in the administration in disposing of things which are confronted by the people to avoid scope for corruption. Although it was announced that we are trying to curb corruption by following Santhanam Committee's report, as various State Governments have said, unfortunately the administrative set up that is in our State is the same as that is in existence since the days of the British Government. This has been said by our State leaders time and again. So far as that bureaucratic system is concerned though it may be said that in some ways it is good, as the statement goes that less one is accustomed to the corrupt ways it is better. We should always have a change and change this type of bureaucratic administration not only at the State level but also at the district and taluk levels. It is time that we have drastic reforms not only at the State level but also at the district and taluk levels in order to give the maximum benefit to the people and give impetus in implementing the schemes that are formulated by the Government from time to time. As regards the Zilla Parishads and Taluk level administration I would submit that the Zilla Parishads inspite of the dual system of administrative agencies such as Zilla Parishad and other district heads of various departments, it is all very well evolved. It is pointed out by the Administrative Reforms Committee that all the allied departments like the Excise, Agriculture, Information and everything should be brought under the purview of the Zilla Parishad and not be independent of the Collector. It is a taboo for the Collector to be the Secretary of the Zilla Parishad or the Chief Executive Officer of the Zilla Parishad. He should be set apart

as a person in charge of Law and order. An I. A. S. Officer should be the Chief Executive Officer of the Zilla Parishad having all the departments under him in orders that the Plans and programmes that are to be implemented should be properly envisaged.

So far as the Agricultural production is concerned, the most important factor that is confronted is the distribution of fertilisers. There has not been proper distribution of fertilisers throughtout theState due to various reasons- i.e., the allotment received from theCentral Government has not been in time for various reasons and the distribution at the district and samithi levels is not without any defect. Drastic changes have to be brought in order that whatever we receive from the Central Government is brought to the door of the agriculturists. These are not the days of bureaucracy where the agriculturists or the other persoqs will have to hunt after the Government officers for their daily necessary needs It is necessary that steps should be taken by the Government to see that their daily needs, of the agriculturists, are brought to their houses. I thank you.

ఒక గౌరవ సభ్యుడు:— అధ్యక్షా! ప్రతి సమస్య మీద కూడా ప్రతిపక్షాల నుండి లచ్చన్నగారు, తరువాత నాగిరెడ్డిగారు వగైరా సభ్యులు మాట్లాడం జరుగుతోంది. స్పీకరుగారు ఫలానా పార్టీ ప్రతిపక్ష పార్టీ అని నిర్ణయం చేశారా? ఆమధ్య పేపరులో చూశాను— జనకాంగ్రెసు అని 30 మందితోనూ యు.డి.ఎఫ్ అని కొరి మందితోనూ పార్టీలు form అయినట్లు తెలుస్తోంది. వారు తమను ప్రతిపక్షంగా గుర్తించమని స్పీకరుగారిని కోరారా? లేక అట్లా కోరనప్పటికీ వున్నటువంటి opposition లో క్రమబద్ధమైన పార్టీ అనే ఉద్దేశ్యంతోనో లేక మరొక ఉద్దేశ్యంతోనో లచ్చన్నగార్ని Leader of the Oppositionగా చేశారా అనేది తెలుసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి.— అధ్యక్షా! మనకు వున్న సాంప్రదాయం ప్రకారం House లో largest పార్టీ ప్రతిపక్షంగా వుంటుంది. దానికి కావలసిన సంఖ్యాబలం వున్నదా లేదా అనేది స్పీకరుగారు చర్చించి నిర్ణయించే సమస్య. అయితే బయట ఎన్నికల్లో ఒక పార్టీగా పోటీ చేసి ఎక్కువ సంఖ్య కలిగిన పార్టీకి automatic గా స్థానం లభిస్తుంది. ఇప్పటికి రెండు మూడు రూలింగ్సు దానిమీద అయిపోయినాయి. ఇంతకు ముందువున్న స్పీకరిగారి రూలింగ్సు అయినాయి. సాంప్రదాయ సిద్ధంగా, natural గా మొదట లచ్చన్నగారు, తరువాత వేమయ్యగారు తప్పనిసరిగా Order of Procedence లో వస్తారు. దాన్ని గురించి పెద్ద చర్చ అవసరం లేదని నేననుకుంటున్నాను.

ఒక గౌరవ సభ్యుడు: — Leader of the Opposition గా recognise చేసే right Speaker గారికే వుంది. ఇప్పుడు స్వతంత్ర పార్టీ largest single Party గా వుండవచ్చు. అదినేను కాదను. ఒక Group of persons ఒక పార్టీగా ఏర్పడి నోటీసు యిచ్చినట్లయితే వారిని recognise చేయడమా లేదా అనేది స్పీకరుగారు నిర్ణయం చేయవలసి వుంటాది. అట్లా చేశారా. అని అడుగుతున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :— ఇంతకు ముందు రూలింగ్సు వున్నాయి. పది మంది కలిసి బయట ఒక పార్టీగా లేక పోయినా, లోపలకు వచ్చిన తరువాత మేము 50 మందో 60 మందో, నూరు మందో వున్నాము కాబట్టి మమ్మల్ని, opposition గా recognise చేయండి అని అడిగినప్పటికీ recognition యివ్వ లేదు అనేది మనకు రూలింగ్సులో వున్నాయి. అయినా అటువంటి ప్రశ్న ఏదైనా వస్తే స్పీకరుగారు దీన్ని గురించి చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. For the present the order continues as it has been till such a question is taken up by the leaders of the Parties who have formed the Parties. కాంగ్రెసు పార్టీ నుండి ఆ ప్రశ్న వేయడం ఎందుకు ; మేము అవుచూ, కాదూ అని చెప్పడం ఎందుకు ; వాళ్లను త్వరగా అందులో చేర్చుకుంటే మాకు ఆ బాధ తప్పిపోతుందని నేను భావిస్తున్నాను ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా — చేరదలచుకున్న వారిని కాంగ్రెసులో చేర్చుకుంటే మంచిది. National Democrats ఎవరో వున్నారని పత్రికల్లో చదువుతున్నాము. దానికి బ్రహ్మానంద రెడ్డిగారి ఆశీర్వాదం వుందంటున్నారు. వారి ఆశీర్వాద ఫలితంగా వారు త్వరత్వరగా వెళ్లిపోతే We will be saved of a very precarious situation.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :— ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు జరిగిన ఉప ఎన్నికలో కమ్యూనిష్టు పార్టీ, సోషలిష్టులు వచ్చాయి. ఇక్కడకు వచ్చిన తరువాత National Democrats అని ఒకదాన్ని రామకృష్ణరాజుగారు ఏర్పరిచారు 19 మందితో. అప్పుడు స్పీకరుగా వున్నరొక్కం లక్ష్మీనరసింహం దొరగారు, బయట రాజకీయ పార్టీగా వుండి యిక్కడకు వచ్చిన వాళ్లలో అధిక సంఖ్యలో ఎవరు వుంటేవారు మొదటి ప్రతి పక్షం అవుతారు; ఆ తరువాత మిగతా వారంతా ప్రతి పక్షంగానే వుంటారు అని నిర్ణయం చేసినారు. కనుక బయట కూడా పార్టీగా వున్నవారికి యిక్కడ మొదటి స్థానం వస్తుందని యిది వరకటి రూలింగు.

Mr. Speaker :– It will be decided when the occasion arises.

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా! ప్రధాన ప్రతి పక్షంగా గుర్తింపబడవలె నంటే మొత్తం సభా సంఖ్యలో 10 వ వంతు వుండాలనేది పద్ధతి. బయట ఒక రాజకీయ పార్టీగా వుండి, పోటీ చేసి శాసన సభకు ఎన్నుకోబడిన వారిలో ఎవరు మొదటి ప్రతి పక్షంగా వుంటేవారు మొదటి ప్రతి పక్షం, తరువాత వారు రెండవ ప్రతి పక్షంగా వుంటారు. ఇది మొదటి నుండీ వస్తున్న సాంప్రదాయం ఇకపోతే—గవర్నరుగారి సందేశానికి సంబంధించి—ఈ ఎన్నికల ఫలితాల గురించి గవర్నరుగారు చెప్పినది— The Elections once again demonstrated the peoples' faith in the democratic system, their Political awareness and their maturity of judgement అని. దీన్ని గురించి చెప్పాలంటే చాలా గ్రంథం వుంటుంది. అది మనకందరకూ తెలిసిన నగ్న సత్యమే. సాధారణంగా ఎన్నికల్లో జరిగేది—ఒక ప్రక్క డబ్బు, ఒక ప్రక్క కల్లూ, సారాయి పోటీలు పడిన సందర్భాలు మనకందరకూ తెలిసిన నగ్న సత్యం, ఈ విధంగా జరుగుతున్నా దీనిమీద ప్రజలు కొన్నిచోట్ల—మద్రాసు పరిస్థితి చూస్తే అది ఒక చిత్రమైన పరిస్థితి. కాంగ్రెసుకు మద్రాసు కంచుకోట అనుకున్నప్పటికీ.

కాంగ్రెసు ప్రభుత్వం అనేక రకాలైన అభివృద్ధి సాధించిందనీ—భారతదేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాల కంటే ఎక్కువగా ప్రతిష్ఠా, పరపతీ సంపాదించుకున్నప్పటికీ, అజేయమైన నాయకులు కామరాజునాడరు లాంటివారు అక్కడ వున్నప్పటికీ కాంగ్రెసు నామరూపాలు లేకుండా ఊడ్చుకుపోయింది ఇక్కడ మన ఆంధ్ర రాష్ట్రం పరిస్థితి చూస్తే—ముఖ్యంగా కోస్తాడెల్టా జిల్లాలలో గత ఎన్నికల ఫలితాల దృష్ట్యా అక్కడ కాంగ్రెసుకు స్థానంలేదు అనిపించినా, ఈ నాడు ఎన్నికల ఫలితాలు అక్కడ కాంగ్రెసుదే అగ్ర స్థానం అనిపించాయి. ఆయా ప్రాంతాల వాతావరణం, అక్కడ పోటీచేస్తున్న పార్టీలు, వ్యక్తుల ప్రభావాలను బట్టి, వారి శక్తి సామర్థ్యాలను బట్టి కూడా ఆ ఫలితాలు వస్తాయి. ఈ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం జరగలేదని ముఖ్యమంత్రిగారు కూడా గట్టిగా చెప్పలేదని నేను భావిస్తున్నాను. పంచాయతీరాజ్, జిల్లా పరిషత్తు జీపులు, P. W D జీపులుగాని మంత్రులు పోటీ చేసిన చోట పనిచేయలేదు అనేది వారు కూడా గుండెలమీద చేయివేసుకొని చెప్పడానికి ఆస్కారంలేదు. వారు చెప్పగలం అనిఅంటే అది వాదనకు అనవచ్చు. నిజం తెలుసుకోవాలంటే Public enquiry పెడితే అధికార దుర్వినియోగం జరిగిందాలేదా అనేది ఋజువు అవుతుంది. మేము మామాటలను ఉపసంహరించుకోము. అవసరమైతే ఎటువంటి క్రిమినలు చర్యకైనా సిద్ధపడ్డానికి మాకు అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను. మొన్న స్పీకరుగారిని అభినందించిన సందర్భంలో మిత్రులు గౌరవ మంత్రులు తిమ్మారెడ్డిగారు ప్రతి పక్షంగా కూడా మా ఓట్లు వున్నాయన్నారు. అసలు వారిలోనే ప్రతి పక్షం ఓట్లు ఎన్నివున్నాయనేది కూడవారు గమనించాల్సి వుంటుంది. ప్రతి పక్షంలో కూడా వారి ఓట్లు వున్నాయనేది వారు చెప్పనక్కరలేదు. మంత్రులు అందరినీ కూర్చోబెట్టి డిన్నర్లు యిచ్చి నేషనల్ డెమొక్రేట్సు పార్టీ నిర్మాణంలోనే ఎంతవరకూ అధికార పక్షానికి, ప్రతి పక్షానికి—కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లను, కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఓటు చేయాలనుకున్న ప్రజలను అధికారంలో వున్న వర్గంవారు ఏ విధంగా వేరు వేరు వర్గాలుగా ఏర్పడి స్వతంత్రులను నిలబెట్టి కాంగ్రెసు వ్యతిరేక ఓట్లను భిన్నా భిన్నాంగా చీలదీయ గలిగామనే సంతృప్తితో వారు ఈ మాట యిప్పుడు చెప్పారు. ఎన్నికలు అయిన వెంటనే కాంగ్రెసు అధ్యక్షులుగా వారు ఒక స్టేటుమెంటు యిచ్చివున్నారు. కాంగ్రెసు ప్రతిపక్షాల అనైక్యతవల్లనే కాంగ్రెస్‌కు మెజారిటీ వచ్చిందని లేకపోతే వచ్చేదికాదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు statement కూడా యిచ్చారు. మనం పత్రికల్లోకూడా చూచినాం. మొన్ననే నిర్మాణంచేసుకున్న 'హరియానా మంత్రి వర్గం రాజీనామా యివ్వవలసిన పరిస్థితి ఏర్పడ్డది. ప్రజాస్వామిక ధర్మాన్ని మీరు ఏ విధంగా అమలుపరుస్తారు అని భారతజాతి యావత్తుకు పరీక్ష పెడుతున్నాను అని దేవుడు అన్నట్లుగా ఈనాడు భారత దేశంలో 8 రాష్ట్రాల్లో కాంగ్రెసు మెజారిటీ లేకుండా పోయింది. కేంద్రంలో సుమారు 40 ఓట్ల మెజారిటీతో కాంగ్రెసు ప్రభుత్వం యేర్పాటు చేయడం జరిగింది. ఈ పరిస్థితిలో కేంద్రంలోవున్న కాంగ్రెసు ప్రభుత్వం రాష్ట్రాల్లోవున్న కాంగ్రెసేతర ప్రభుత్వాలలో ప్రజాస్వామిక పద్ధతులను సాంప్రదాయాలను అమలు చేయడంలో యే విధంగా తమ ధర్మాన్ని కర్తవ్యాన్ని అమలు జరుపగలరో అనేది నిరూపణ చేసు

కోడానికి భగవంతుడు ఒక పరీక్ష పెట్టాడని మనందరకు తెలిసిందే. దేశాన్ని పరిపాలించే అధికారం కాంగ్రెసుదేనని, దేశాన్ని పరిపాలించే గుత్తాధికారం కాంగ్రెసుదే, దేశాన్ని పరిపాలించుట మరొకరికి చేతకాదు, సాధ్యం కాదు. కాంగ్రెసు లేకపోతే అరాచకం వచ్చేస్తూందని కామరాజుగారు అయితేనేమి, దేశంలో వున్న ముఖ్యమంత్రులు అయితేనేమి భూమి ఆకాశం పగిలేటట్లు ప్రకటనలు చేయడం జరిగింది. అయితే యీ రోజు ఎన్నికలు ప్రజాస్వామ్యంలో పరిపాలించే అధికారం ఒకరి గుత్తాధికారం కాదని, అది ఒకరి property కాదని, ప్రజలు ఎవరిని కోరుకుంటే ఎవరిని బలపరిస్తే వారికి పరిపాలించే అధికారం వున్నదని ఈ ఎన్నికలు రుజువు చేసినవి. కాంగ్రెసును ఓడించలేము. కాంగ్రెసు ఓడిపోతే దిక్కు లేదు అని కొంతమందిలో వున్న దురభిప్రాయం తప్పు అని యీ ఎన్నికల ఫలితాలు నిరూపణ చేసినవని మనవి చేస్తున్నాను. యికపోతే ప్లానింగు విషయంలో అధికార పార్టీలో వున్నటువంటివారు కావాలని స్వతంత్రపార్టీ ప్లానింగుకు వ్యతిరేకమని అంటున్నారు. మేము ప్రణాళికకు కాము వ్యతిరేకం మీరు తయారుచేసేటువంటి పద్ధతికి వ్యతిరేకం. గతంలో అఖిలభారత స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ మసానీ plan. Holiday ప్రకటించండి వెంటనే 4వ ప్రణాళికకు వెడితే దేశం దివాళా తీస్తుందని చెప్పారు. కాని యిప్పుడు దేశంలో అప్పు యిచ్చేవాడు లేదు. దివాళాకోరు పద్ధతి అయిపోయిందని, అట్లాగే మీ రూపాయి విలువ పడిపోతుందని జాగ్రత్త పడండి అని మొదటి పంచవర్ష ప్రణాళికనుంచి రాజాజీ చెప్పుతూ వచ్చారు. అది లక్ష్యపెట్టకుండా plans నడిపించి ఆఖరుకు రూపాయి విలువ పడిపోయిందని చెప్పక తప్పిందికాదు. Plan holiday ప్రకటించమంటే holiday ప్రకటించం ఏమైనాసరే plan అమలుజరిపితీరుతామన్నారు. కాని, యీనాడు 64 ఏప్రిల్లో ప్రారంభం అయిన 4వ ప్రణాళిక 67 ఏప్రిల్ వచ్చినప్పటికి దాని స్వరూపం దిద్దుకోడానికి వీలులేని దౌర్భాగ్య స్థితి దేశంలో యేర్పడ్డదా లేదా అని అడుగుతున్నాను. Holiday ప్రకటించండి అంటే holiday అనడానికి వీలులేదు యథాతథంగా జరిపించి తీరుతామని ప్రతిష్ట కోసం ప్రాకులాడారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—4వ ప్రణాళిక 1966 మార్చితో మొదలు పెట్టారండి.

శ్రీ జి. లచ్చన్న :—యుక్తివాదనచేసుకుంటే లాభంలేదు. యుక్తివాదన అని ఎందుకంటున్నానంటే 64 లో తాత్కాలికంగా యిది ఒక vote of budget లాగా ఒక కాగితంమీదపెట్టి 4వ ప్రణాళిక నడిపిస్తున్నామని చెప్పుకున్నారు. కాని ఈ రోజున మీరే అక్షరాల ఒప్పుకుంటున్నారు. మొట్టమొదట మన రాష్ట్రానికి 4వ ప్రణాళికలో 700 కోట్లు propose చేసినదానిని, యిప్పుడు మీరు యిచ్చిన budget proposa's లో 522 కోట్లకు 4వ ప్రణాళిక తగ్గ పరిస్థితి వుందని అంటున్నారు. క్రిందటిసారి మీరు 4వ ప్రణాళికలో మన రాష్ట్రానికి రు. 700 కోట్లకు ఎట్టి పరిస్థితిలోనో తగ్గేది లేదని 9 సార్లు బల్ల బద్దలుకొట్టేటట్లు ఉపన్యాసం యిచ్చినప్పటికీ ఈ రోజున 525 కోట్లకు budget ను తగ్గించడం తప్పిందికాదు. 4వ ప్రణాళిక స్వరూపం సంపూర్తి కాలేదని మీరే ఒప్పుకుంటున్నారు. అందువల్ల

టెక్నికల్‌గా యుక్తివాదన చేసుకుంటే లాభంలేదు. గవర్నరు చెప్పిన సందేశం ప్రకారంగా వారు స్పష్టంగా చెప్పారు Hon'ble Members are aware that the physical targets for the Third Plan have not been fully achieved in certain important sectors. This is partly due to the fact that we had taken up a rather ambitious programme and partly due to the factors affecting the economy of the whole country, such as rise in price level అని అన్నారు. Price level అనేది ambitious programme అని వ్రాసుకోక తప్పిందికాదు. ప్రణాళిక అంటే పిండి కొలది రొట్టె తయారు చేసేటట్లుగా వుండాలి. అంతేగాని సేరు పిండిలేకుండా 8 వీశెలు పూరీలు చేయమని పొయ్యి మీద పెనంపెట్టితే మీకు ఏగతిపడుతుందో ఆదేగతి పట్టింది యీ వేళ దేశానికి. స్వతంత్రపార్టీ మొదటినుంచీ అదే చెప్పుతున్నది. ఎంత ఆదాయము వుంటుందో దానికి సంబంధించి ఖర్చులు చేయండి. యిప్పుడు అప్పులు చేస్తున్నందు వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతున్నది. దానివల్ల ధరలు పెరుగుతున్నాయి. ఈ సత్యాన్ని ఒకప్రక్క ఒప్పుకుంటునే మరొక ప్రక్క లేదులేదు ప్రణాళికను అమలు పెడుతున్నా మన్నంత మాత్రాన యిది యుక్తి వాదన అవుతుంది. ఇది సరియైన వాదన కాదు, అందువల్ల మనం యిప్పటికైనా ఆలోచించాలి. మన రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలను పరిష్కారం చేయాలంటే ప్రణాళికలో అత్యవసరమైన సమస్యలకు ప్రాధాన్యం యిచ్చి చేయాలి. వ్యవసాయానికి ప్రాధాన్యత యిచ్చామన్నారు. సంతోషమే. అయితే యిది క్రొత్త Slogan కాదు. ప్రణాళిక పుట్టినప్పటి నుంచి అంతకు ముందునుంచీకూడా వున్నది. గత యుద్ధంలో బ్రిటిషు ప్రభుత్వం వారు అధిక ఆహార ఉత్పత్తికి అనేక ప్రణాళికలు పెట్టారు. అప్పటినుంచి ఆహార ఉత్పత్తికి, వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యత యివ్వడం అనే Slogan వున్నది. యిది చాలా పురాతనమైనది. ఇంతకుముందు గౌరవ సభ్యులు డాక్టరు చలపతిరావుగారు thanks giving motion ప్రతిపాదిస్తూ వారు చాలా చక్కగా చెప్పారు. మన Schemes అన్నీ ఏ విధంగా అమలు అవుతున్నాయని, ఆహార అభివృద్ధిని గురించి, విత్తనాల గురించి చాలా స్పష్టంగా చెప్పారు, Estimates Committee Chairman గా వుండి వారు అనేకం పరిశీలించి వున్నారు. ఆఖరుకు ప్రణాళిక ఫలహారం పంచుకొని తినడంలాగా తయారైంది. ప్రణాళిక అనిపేరుపెట్టి అదనపు పన్నులు వసూలుచేసి అధికారాన్ని ఆశ్రయించుకుని వున్న వారికి ఫలహారం పంచిపెట్టడానికి సరిపోతున్నది. మీరు విచారించండి కావా లంటే అనేక రిపోర్టులు మన ఎదుట వున్నాయి. ఖాదీబోర్డువల్లగాని, Small Industries Corporation వల్లగాని, Finance Corporation వల్లగాని, Industrial Finance Corporation వల్లగాని, State Financial Corporation వల్లగాని, ఎవరికి మీరు అప్పులు యిస్తున్నారు. పరిశ్రమల అభివృద్ధిగాని, వ్యవసాయ అభివృద్ధిగాని జరుగుతున్నదా? Irrigation కు ఖర్చుపెట్టే డబ్బు అధికారంలో వున్నవారి స్నేహితులు, బంధువులకు పనికి రాని భూములు బాగుచేసుకోడానికి వినియోగించబడుతున్నవి యివి అన్నారు. ఋజువు కావాలంటే enquiry పెడితే ఋజువు చేస్తాము. అందువల్ల నేను మనవి చేసేది ఏమిటి అంటే అంకెలు గారడీచేసి వ్యవహారం చేసుకునే దానికంటే యదార్థంగా

ఈ రోజున ఏ విధంగా ప్రణాళిక అనేది ప్రజలకు పనికివచ్చేదిగా వుంది. ప్రణాళిక ద్వారా ఎంత మందికి నిరుద్యోగ సమస్య నివారణ చేయగలిగారు. సామాన్య మానవుని జీవితమును ఎంతవరకూ పెంచ గలిగారు చెప్పగలరా ? ఈ ప్రణాళిక వల్ల ఏమి సాధించగల్గారు. అప్పులపాలైనాము. దేశాన్ని దివాళా పెట్టాము. మన ముఖం చూసేవారు ఈ రోజున ప్రపంచంలో ఎవరూ లేరు మన పరపతి పోగొట్టుకునే దౌర్భాగ్యస్థితి వచ్చింది. అందుకని పూరుకునే ప్రతిష్టకోసం ప్రాకులాడే పద్ధతిలో ప్రణాళికలు నడిపించుకోవడం మాత్రం సరియైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. యికపోతే ఆహార సమస్య గురించి అధికార పక్షంనుంచి డాక్టరు చలపతిరావుగారు చేసిన ఉపన్యాసం చాలా సత్యం. అది ఏదో ప్రతిపక్షంలో కూర్చుని చెపితే బాగుంటుందని నేను అనడంకాదు. ఏ పక్షంలోవున్నా సత్యాన్ని ప్రభుత్వం ముందు పెట్టారు. ఈ రోజున ఎందుకు ధరలు పెరుగుతున్నాయి. ధరలు పెరగడానికి కారణం బ్లాకు మార్కెట్టుదారులు, ఆహారోత్పత్తి చేసిన రైతులు తాము పండించిన ఆహారాన్ని దాస్తున్నారని వ్యాపారస్థులు దొంగ వ్యాపారంచేసి ధరలు పెంచుతున్నారని. మనం లోకానికి చెప్పినంత మాత్రంలో మనం చేసిన తప్పులను, మనంచేసిన అక్రమాలను జరుగుతున్నటువంటి అన్యాయాన్ని మనం కప్పిపెట్టగలమా అని మనవి చేస్తున్నాను. పన్నులు ప్రతినిత్యమూ పెంచతూఉంటే. ధరలు పెరగవా ! పన్నులు అదేపనిగా పెడుతూఉంటే, ధరలు పెరుగుతున్నాయి. ధరలు పెరగడం అన్యాయం కాబట్టి, కంట్రోలు పెడుతామని కంట్రోల్ పెడతున్నారు. Control కు ఒక Department పెడుతున్నారు. Control అనే తలంపు మీ Secretariat లో, మీ మనస్సులో పుట్టిన మరుక్షణమే black-market అనే భూతము బజారులో వచ్చి కూర్చొంటుంది. ఇది కాదని చెప్పగలరా ? Black-market ఎప్పుడు వస్తుంది ? Control వస్తే black-market వస్తుంది. ఈరోజు మేము రెండు కంపెనీలు తీసివేస్తాము, ఒకే కంపెనీ పెడతాము అంటున్నారు. కేంద్ర ప్రభుత్వము Food Corporation పెట్టారు వాస్తవానికి, అధ్యక్షా, గత ఏడాది మన ఆంధ్రరాష్ట్రములోనే, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని వర్తకుల విషయం నేను పత్రికలలో చదివి ఉన్నాను. వారు అన్నారు—ఇప్పుడు Food Corporation వారు supply చేసిన ధరకంటె తక్కువ ధరకు మేము బియ్యం బస్తాకు 1? రూ. లు, 12 రూ. లు తక్కువగా supply చేస్తాము. ఆ ధాన్యం కొని మేము ప్రభుత్వానికి ఇవ్వడానికి మాకు అవకాశం ఇవ్వండి, మేము పూచీ పడతాము అని ఒక memorandum వర్తకులు ఇచ్చుకొన్నట్టుగా నేను పత్రికలలో చదివి ఉన్నాను. అది నిజమే అయితే, ప్రభుత్వము మరి control కు ఒక Department పెట్టడం, దానికొరకు కోట్ల రూపాయలు ప్రజల డబ్బు పెట్టుబడి పెట్టి ఇండియా గవర్నమెంటు Food Corporation ఒకటి పెడుతూ, దానికి agent గా Civil Supplies Department ఒకటి పెట్టినట్లయితే వారి జీతాలు, బత్యాలు సామాన్యమైన వ్యక్తులయొక్క కొనుగోలుమీద పడడంలేదని మీరు చెప్పగలరా ? మన శాసనసభలోనే అన్నారు, ఎ. సి. సుబ్బారెడ్డిగారు—ఆహారశాఖామంత్రిగా ఉన్నప్పుడు లెక్కలు చెప్పారు—18 రూపాయలు బస్తాకు పెంచక తప్పదని. అది మామూలుగా administrative costs అని. .? black-market చేసుకొనే వర్తకుడైనా తాను కొనేటటువంటి

సరుకు, బస్తా 50 రూపాయలకు కొంటె. ఒక అయిదు రూపాయలు తేడా దొరికితే, 2 రూపాయలు వెంకటేశ్వర డబ్బీలో వేస్తానని మొక్కుకుంటాడు. మరి 18 రూపాయలు పెంచేవని మీరు చేస్తున్నారు. ఇది ప్రజలకు ఉపయోగకరమని అంటున్నారు. అటువంటప్పుడు, ఏమిటి మీరు ఇందులో సాధించినటువంటిది ? ఇప్పుడు చలపతి రావుగారు చెప్పినట్లుగా, రాష్ట్రములో, సనాతనంనుంచి మన దేశములో ఉంటున్నా స్వేచ్ఛా వ్యాపారము ఇస్తే—అది దోచుకొని తినడం అని మీరు అర్థం చేస్తున్నారు. స్వేచ్ఛా వ్యాపారంలో ప్రతి ఊరిలోకూడా రెండు వేల రూపాయలు పెట్టుబడి వ్యాపారస్థుడుకూడా, రెండు వేలే కాదు, రెండు లక్షలే కాదు. 20 లక్షల వ్యాపారస్తులు ఉన్నా పోటీలుపడి ఎక్కడ సరుకు ఉంటె అక్కడికి వెళ్ళి పోటీలుపడి కొంటారు, పోటీలుపడి అమ్ముతారు. తొందరగా తెస్తారు. తొందరగా అమ్ముతారు. ఇప్పుడు గవర్నమెంటు తెచ్చి godown లో వేయడం. ఆ వేసేటపుడేమో ధాన్యం వేస్తే. అది తీసేటపుడేమో ఊకే మిగులు తుంది మనకు. ఈ godowns అన్నీ water proof, fire proof, అన్ని proofs అని అంటారుగాని. రెండుకాళ్ల పందికొక్కుకు ఏమీ proof ఉండదు. అందులో ఈ godowns యొక్క చరిత్ర నాకంటె మీకు ఎక్కువగా తెలుసు. మీ ఎరువుల godowns లో ఎంత పోయి, ఎన్ని బస్తాలు మిగులుతున్నాయి ? ఈ control వల్ల మనము corruption ను పోషిస్తున్నాము, పెంచుతున్నాము. స్వేచ్ఛా వ్యాపారములోనె దానిని తగ్గించగలుగుతాముగాని మరొకవిధంగా తగ్గించలేము అని మనవిచేస్తున్నాను. అందుచేత ఈ food problem విషయం మీరు పరిశీలించవలసిందని. సరిహద్దు ప్రాంతాలలో దీనిని సానుభూతితో పరిశీలించవలసి యుంటుందని మాత్రం నేను మనవి చేస్తున్నాను. సరిహద్దులలో మీరు restrictions పెడుతున్నందువలన, ఈ రోజున వారికి సరళంగా అందుతున్నటువంటి ఆహార పదార్థాలు వారికి అందకుండా వారు బాధపడవలసివస్తుంది. ఈరోజు ఒరిస్సాకు సంబంధించి నేను మనవి చేయాలంటే, శ్రీకాకుళంజిల్లా surplus జిల్లా అయినప్పటికి, శ్రీకాకుళం జిల్లాలో ఆరు తాలూకాలలో ఉన్నవారు సామాన్య పేదప్రజలు. ఒరిస్సా సరిహద్దులలో నివసిస్తున్నటువంటి నిరుపేదలు అయినటువంటి. కొంకి దంచుకొని బ్రతుకుతున్నటువంటి వేలాది కుటుంబాలవల్ల వారు నివసిస్తున్నారు. ఆహారపదార్థాల విషయంలో, వేలాది కుటుంబాలు నిరుపేదలు. వాళ్లు ఏ పదిరూపాయలో పెట్టుబడి పెట్టి ఒక ధాన్యంబస్తా తెచ్చుకొని ఒకరోజు ఆరవెసుకొని, రెండవరోజు దంపుకొని మెట్టప్రాంతాలకు పోయి అక్కడ అమ్ముకొంటున్నారు. అమ్ముకొంటె వాళ్లకు మిగిలేది రెండు రూపాయలు. ఆ విధంగా వారు తెచ్చిస్తున్నారు ఆహార పదార్థము, food supply. మీరు తెచ్చింది ఒక గింజ లేదని చెప్పుతున్నాను. వారివల్ల బ్రతుకుతున్నారు ఈనాడు అక్కడ ఉన్నటువంటి ప్రజలందరూకూడా. అదేవిధంగా చిత్తూరు, అనంతపురము, అక్కడ belt areas లో మీరు restrictions పెట్టినవాళ్లకు సరళంగా న్యాయంగా దొరుకుతున్నటువంటి తిండిగింజలుకూడా లేకుండా చేస్తున్నారు అని నేను మనవి చేస్తున్నాను. వారివిషయం మీరు కొంత సానుభూతితో, దయతో పరిశీలించాలి. రెవిన్యూకు, ఆహారానికి ఒకేమంత్రి వచ్చారు. కాబట్టి ఈ revenue సంపాదించడం ఎలాగని చూస్తారో లేకపోతే ఆహారం సరఫరా ఎట్లాగని పరిశీలిస్తారో తెల్పు

ప్రొద్దున ఈ విషయాలన్నీ మీరు కొంత దీర్ఘంగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు చిత్రమైన పరిస్థితి ఏమిటంటె. ప్రభుత్వము High Court, Supreme Court Judgments కూడా వారికి అనుకూలంగా అయినట్లుగా వ్యాఖ్యానాలు ఇచ్చి సర్దుకొందామని ప్రయత్నం చేయడం, ఇది సరియైన పద్ధతి కాదని మీకు మనవి చేస్తున్నాను. మీకు High Court, Supreme Court adjustment చేయమన్నారు. దేన్నిగురించి చేయమన్నారు? Payable taxation గురించి చేయమన్నారు. ఈరోజు payable taxation ఎంత ఉన్నదని అడుగుతున్నాను? మీరు అది కొంచెము జాగ్రత్తగా పరిశీలించాలి. Payable taxation అనేది ఉన్నదా? మీరు ఈ High Court judgment, Supreme Court judgment మీరు విచారిస్తే, payable land revenue as such, there is nothing. There is no such taxation. ఇప్పుడు మేము వ్యాజ్యము వేసిన 63 నుంచి వచ్చిన తగాదా కాదు. 60 నుంచి ఈనాడు taxation లేదు మాకు. Land revenue as such వసూలు చేసేందుకు చట్టబద్ధమైన అధికారం ఈనాడు ప్రభుత్వందగ్గర లేదని గౌతు లచ్చన్న చెప్పడం కాదు, High Court చెప్పుతున్నది. అది కాస్త ఆలోచించండి. అది observation మాత్రమేనని మీరు వ్యాఖ్యానించవచ్చు. అదే observation కు రేపు ఒక decision కావలసివస్తే తెస్తాము. మీరేదైనా Court కు వెళ్ళి తెచ్చుకోండిగాని మాదగ్గర మీరు న్యాయము పొందలేరు అనేటటువంటి పద్ధతి ఒక మొండితనాన్ని అవలంబించేటటువంటిది అవుతుంది. ఇది చాలా విచారకరమైన దురదృష్టమైన విషయం. మీకు కావాలంటె కోర్టుకు వెళ్ళి తెచ్చుకోండి. మాకు ఇక్కడ చేతులెత్తేవాళ్లు ఉన్నారుకాబట్టి, మా ఇష్టానుసారం సాగాలని అనేటటువంటి పద్ధతి ఇది సరియైన పద్ధతి కాదని మీకు మనవిచేస్తున్నాను. అందువల్ల నేను ముఖ్యంగా మనవిచేసేది Supreme Court final గా ఇచ్చినటువంటి direction—"Having regard to the circumstances of this case, we think the proper course is to direct the appellant to set off the excess amounts collected towards the tax payable for the subsequent year or years." పాతదానికేమీ వ్యవహారం లేదు. రాబోయే కాలములో చెల్లించవలసినటువంటి శిస్తులు ఏదైనా ఉంటె, వాటిక్రింద set off చేయమని అన్నారు. అసలు, ఇప్పుడు మంత్రిగారుగాని, కలెక్టరుగాని, Revenue Inspectors గాని, గ్రామ మునసబులుగాని, ఎవరైనాగాని వసూలు చేసినదానిలో, ఉదాహరణకు 40 రూపాయలు వసూలు చేస్తే అందులో రు. 10-4-0 లు అదనపు శిస్తు అని చెప్పగలిగినవారు ఎవరైనా ఉన్నారా? అసలు Supreme Court మీకు ఇచ్చిన stay order లో, మీకు ఇచ్చిన condition ఈ గవర్నమెంటు ధర్మముగా న్యాయంగా అమలు జరిపించదని చెప్పగలదా? అదనపు శిస్తుకు ఒక రశీదు, పాత శిస్తుకు ఒక రశీదు ఇవ్వమని అన్నారు. తెలంగాణాలోను, మరికొన్ని చోట్ల, ఇచ్చి ఉన్నారు అనుకోండి. వారికి ఏలాగు తోస్తే ఆలాగు. ఏదో 40 రూపాయలు వసూలు చేస్తే, అదనపు శిస్తు 10 రూపాయలు అని రసీదు ఇచ్చివేసినారు. రసీదు యివ్వమని అన్నారు. కాబట్టి ఇచ్చినారు. అసలు ఈ అదనపు శిస్తు చట్టము ప్రకారంగా ఎంత పెరిగింది ఒక పట్టా మీద అని చెప్పగలరా? అసలు Supreme Court వారు తీర్పు ఇచ్చారు, దాని మీద నా విమర్శ చేయడం కాదు. Set off అన్నారు, ఈ రోజు

వరకు నా దగ్గర మీరు అక్రమంగా ఏనూలు చేశారు, నా అవసరం కొద్దీ నేను ఈ రోజు నాభూమిని అమ్మివేశాను నా డబ్బు నాకు మీరు తిరిగి వాపసు ఇస్తారా, ఇవ్వరా, నాకు భూమే లేదు, నాకు బాధవచ్చింది, నేను అమ్ముకొన్నాను అంటాడు అసలు అమ్ముకొన్నవారు దేశములో లేరంటూరా మీరు? వారి దగ్గర అక్రమంగా నాలుగు సంవత్సరాలు మన private property లాగా పంచుకొని తిన్నామే plan క్రింద. ఇప్పుడు ఆ డబ్బు వారికి చెల్లిస్తున్నారా? ఇవన్నీ చాలా సూక్ష్మమైన విషయాలు, ఏదో Ordinance ప్రకటించ బోతున్నారని తెలుస్తున్నది. ఈ Act అయిన వెంటనే, అదంతా చాలా తగాదాలకు దారి తీస్తుందని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి గారికి కూడా విజ్ఞప్తి చేయదలచు కొన్నాను. అధ్యక్షా, వారు నేను ఎవరికి హామీలు ఇవ్వలేదు భూమి శిస్తు గురించి అంటున్నారు. హైదరాబాదు పత్రికా విలేఖరుల Conference లో ఆ నాడు భక్తవత్సలంగారు, మద్రాసు ముఖ్యమంత్రి గారు మేము భూమిశిస్తు రద్దుచేయడానికి తీర్మానం చేస్తున్నాం అని ప్రకటించి తరువాత చేయడం కూడా జరిగింది. అది మంచిది, నేను కూడా చేస్తానని చెప్పి నిజ లింగప్పగారు ప్రకటించారు. ఇది న్యాయమైన పని అని కామరాజ నాడార్ గారు statement ఇచ్చారు. ఆ వెంటనే హైదరాబాదులో ఉన్న పత్రికా విలేఖరులందరు ముఖ్యమంత్రి గారిని దర్శించి, అయ్యా వారంతా భూమిశిస్తు రద్దు చేస్తున్నారు. మీరేమంటారు అని అడిగితే ముఖ్యమంత్రి గారు ఎన్నికలైన తరువాత దీన్ని గురించి ఆలోచిస్తామని అనలేదని ముఖ్యమంత్రి గారు చెప్పగలరా అని నేను అడుగుతున్నాను. అది పత్రికా వార్తలు. ఆధార రహితమైనవి, అర్థంలేనివి, అబద్ధమని చెప్పుతారా? చెప్పితే, చెప్పండి. అయితే, దాన్ని గురించి నేను వ్యాఖ్యానించి అడిగితే హక్కు నాకు లేదు, భూమి శిస్తు రద్దు గురించి మీరు ఏమంటారు అంటె ఎన్నికలు అయిన తరువాత ఆలోచిస్తామని అన్నమాటలలో పరిశీలన చేయడం అనే సంకల్పం అందులో ఉన్నదంటూరా, లేదంటారా? అది రద్దు చేయడానికి వీలుంటె రద్దు చేస్తామనే భావము అందులో ఇమిడి లేదాంటారా?

ఈ రోజున, ఎవరికీ వాగ్దానాలు యివ్వలేదనీ దానితో సంబంధం లేదనీ అంటున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— మద్రాసులో భూమిశిస్తు రద్దు చేస్తామని ఎన్నికల ముందు చెప్పినట్లు పత్రికలలో వచ్చింది. ఇంకా దానిని కొంతమంది ఆశీర్వదించారని కూడ వచ్చింది. ఏమి విషయం ఏమిటి " అని నన్ను అడిగితే నేను చెప్పాను :- ఎన్నికల ముందు ఇటువంటి మాటలు చెబితే వోట్ల కొరకు చెప్పామంటారు. భూమిశిస్తు land problems వగైరా చాలా చిక్కు సమస్యలు. ఏదైనా ఎన్నికలు అయిన తర్వాత కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడు సమగ్రంగా వారు పరిశీలించ వలసిన విషయం అని నేను చెప్పాను. దానిలో ఇప్పుడు ఎవరూ బాధపడం లేదు. ఎన్నికల ముందు చెబితే-మద్రాసులో చెప్పారు కదా-వోట్ల కొరకు చెప్పారంటారు. అటువంటి నిందకు గురికాకుండా ఎన్నికలు అయిన తర్వాత land tax problems అనండి. యింకొకరకమైన tax అనండి-intricate problems ఎన్నికలు అయిన తర్వాత వచ్చే ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పాను, తప్పకుండా, ఇప్పుడుకూడా పరిశీలిస్తాము.

శ్రీ జి లచ్చన్న :—నేను చెప్పిందికూడా ఎన్నికలు అయిన తర్వాత పరిశీలిస్తామని అన్నమాట మీదనే చెప్పాను. రద్దు చేస్తామని వారు అన్నారని నేను చెప్పలేదు.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :— అందుకనే ఇప్పుడు పరిశీలించే పద్ధతికి దోహదంచేసే విధంగా ఏమైనా సూచనలు యివ్వండి. తప్పు ఏమి ఉన్నది? నేను కాదనలేదు.

శ్రీ జి లచ్చన్న :— నేను సూచనలు యిచ్చేవరకు మీరు ఆగలేదు. ఎన్నికల ముందు ఎన్ని చెప్పిననా ఎన్నికల వాగ్దానం అవుతుందంటే అవి ఎన్నికల తరువాత అమలు పెట్టుతామనే భావం దానిలో ఇమిడి ఉన్నది. ఆ విధంగా అర్థం అయినది. నేను అర్థం చేసుకొనటలో పొరపాటు అని మీరు అనుకోండి గాని సాధారణ ప్రజలు ఆ విధంగానే అర్థం చేసుకొంటారని నాగాఢ విశ్వాసం. ఎన్నికల ముందు ఇటువంటి వాగ్దానాలు చేయడం అంటే ఎన్నికలలో గెలిపిస్తే తప్పకుండా మీ సంగతి చూస్తానని, కాని ఏమి చూస్తున్నారు. ఈ ఆర్థి నెమ్ములు వగైరాలలో ఏమి జరుగుతుంతో అది వేరే విషయం. ఈ నాటి బడ్జెటులో కూడా చాలా చిత్రమైన విషయం కనబడుతోంది. సుప్రీంకోర్టు రూలింగ్ యిచ్చిన తరువాత, అదనపు భూమిశిస్తు వసూలుచేసే హక్కు లేదని చెప్పిన తరువాత అదే జడ్జిమెంటులో అసలు 265 ఆర్టికల్ ప్రకారం చట్టబద్ధమయిన శిస్తు ఈ నాడు మనదేశంలో లేదని కోర్టు అబ్జర్వేషన్ చేసిన తరువాత కూడా యీ బడ్జెటులో పాత లెక్కల ప్రకారం మీకు 179 కోట్లు ఎట్లా వస్తుందని లెక్కవేశారో నాకు ఆశ్చర్యంగా ఉన్నది; ఇది figures jugglery చేసే పద్ధతిగా ఉన్నది. ఈ నాడు వాస్తవంగా మీరు చెప్పిన లెక్కలు తీసుకుంటే 4 సంవత్సరాలకు 4 × 20 = 80 కోట్ల రూపాయలు refund యివ్వాలి. Payable tax అనేది యిప్పుడు లేదు మీరు (ముఖ్యమంత్రిగారు) నవ్వేస్తే పోయేదికాదు. ఆనాడుకూడా మీకంటే పొడుగైన వారు-రెవెన్యూమినిస్టరు ఉండేవారు. ఆయన కూడా అలాగే నవ్వేశారు-చూసుకుందాములే కోర్టుకు వెళ్లినప్పుడు-అని ముఖ్యమంత్రి గారు రైతులకు న్యాయం చేస్తామని చెప్పి హైకోర్టు తీర్పునుకూడా గౌరవించడానికి మనసు అంగీకరించక, తిరిగి ప్రజల సొమ్ముతోనే సుప్రీంకోర్టుకు వెళ్లి 'స్టే' తెచ్చారు. అది విచారణ అయినది. ఫిబ్రవరి 7వ తేదిన ఆర్గుమెంట్సు అయిపోయినవి - సుప్రీం కోర్టులో. అప్పటికి కూడ హైము-ఎంత వీలైతే అంత వేగంగా చేద్దామని - దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని; మరొక మోటు సామెత ఉన్నది. విసిరి వస్తుకు దొక్కిందే దక్కిందని-ఆ విధంగా "స్టే" ఆర్గుమెంట్సు అయిన తరువాత కూడ శిస్తులు పూర్తిగావసూలుచేయాలని డైరెక్షన్సు ఇక్కడినుంచి పంపారు. కోర్టులో న్యాయమ్ము మీరు గెలిస్తే రైతుల వద్ద శిస్తువసూలు చేయుతేశారా? ఆయన భూమిని లాక్కునే హక్కు ఉన్నదిగదా? మరి ఇప్పుడు భూములు అమ్ముకొన్న రైతులు వారికి refund గురించి మీ మీద దావా తేవాలా? మీరు శిస్తు వసూలు చేసిన తరువాత భూమిని అమ్ముకొన్నవారు లేరని చెప్పగలరా? సాధారణంగా చిన్నచిన్న రైతులు నిత్యం రిజిస్ట్రేషన్ ఆఫీసు వద్ద పడి ఉంటారు.— అవసరాలకు, బాధలకు తట్టుకోలేక భూములను అమ్ముకొన్నటువంటివారు. వారందరివద్ద శిస్తు

వసూలు చేశారు. ఈ పెద్దలందరూ ఒకప్పుడు 1932 సంవత్సరములో స్వతంత్ర పార్టీ అధికారమునకు వస్తే భూమిశిస్తు రద్దు చేస్తామంటే ప్రకటన చేసినవారే. కాని దానినే కాంగ్రెసు పెద్దలు యీ రోజున స్లోగన్‌గా తీసుకువచ్చింది. మమ్ములను అనుకరించారని చెప్పముగాని దానిలో ధర్మం ఉన్నది. సంపాదించుకొనేవాని మీద పన్ను వేయ వచ్చును. ఏ విధంగా వృత్తులు. వ్యాపారాల మీద పన్నులు వేస్తున్నారో అదేవిధంగా వీరికి వేయవచ్చు. భూమియున్నకొనడం ఒక జీవనవిధానం. దానికి కూడా ఆ సూత్రం మీద పన్ను ఉండాలిగాని సెంటు భూమి ఉన్నదని పండినా, పండక పోయినా పన్ను వేయడం అధర్మం. ఈ నాడు 100 కి 69 వంతుల వోట్లతో మెజారిటీ సంపాదించుకున్న యీ ప్రభుత్వం, సామాన్య ప్రజలమెప్పును సానుభూతిని సంపాదించాలంటే భూమిశిస్తును రద్దు చేయడం కనీస ధర్మం. అయితే పరిపాలన ఎట్లు నడపాలంటారు ? ఇప్పుడు మీరే చెప్పారు—179 కోట్లు ఆదాయమని: అందులో భూమిశిస్తువల్ల 20 కోట్లు. ఈ 20 కోట్లలో administration ఖర్చులు 5 కోట్లు పెట్టుతున్నారు; నికరాదాయం 15 కోట్లు మాత్రమే. ఈ 15 కోట్లు పోతే ప్రభుత్వం దివాలా కొట్టుతుందా, స్తంభించి పోతుందా అంటేలేదు. ఈనాడు దేశంలో అంతా కాంగ్రెసు పార్టి సహితంగా సంతకాలు పెట్టారు—ఈ ప్రొహిబిషన్ అరాచకమైనదని, లాభం లేదని, ఇది సమాజాన్ని సర్వవిధాలా నాశనం చేస్తోందని ఈ సభనుంచి, అసహ్యించుకొంటున్నారు. ఇప్పుడు రెండేళ్లలో నీరాసొసైటీలు—తీపికల్లు అని పేరుపెట్టి వేలంవేస్తే నాలుగుకోట్లు సంపాదించుకున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— లేదు, రెండు కోట్లు.

శ్రీ జి. లచ్చన్న :— గత సంవత్సరం యిచ్చిన లెక్కనుబట్టి చెప్పాను. ఈనాడు ప్రొహిబిషన్‌ను రద్దుచేస్తే తక్కువలో తక్కువ 10 కోట్ల ఆదాయం రాదని మీరు చెప్పగలరా ? కనుక ఇది ఎందుకు వచ్చిన ప్రొహిబిషన్ ? ఎవరిని పోషిస్తోంది ? గవర్నమెంటుకు లాభం లేకుండ ఉన్నది. ఒక్క తాలూకాలో ఉన్న సబ్‌ఇన్స్‌పెక్టరు ప్రైవేటు ఆదాయం తీస్తే రెండు రాష్ట్రపతులను కంట్రాక్టరీలుగా పెట్టుకునే అవకాశం ఆయనకు ఉంటుంది. మన వారంతా భాగస్తులని మనందరికి తెలుసు. ఇది మన నగ్న సత్యం. ఈ అరాచకం ఎందుకు ఇంకా కొనసాగించడం: రద్దుచేసుకుంటే ప్రభుత్వానికి ఆదాయంరాదా ? ప్రతిపక్షం ఎప్పుడూ అల్లరి పెట్టాలని చెబుతుందని అంటారు గాని యీ ఉపయోగమైన మాటలు చెబితే మీరు అంగీకరించడం లేదు. ప్రొహిబిషన్‌ను రద్దు చేయండి; భూమిశిస్తుకు రద్దుచేస్తే ఆ కీర్తిని మీరే సంపాదించుకుంటారని బ్రహ్మానందరెడ్డి గారికి వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఈనాడు మన ప్రక్కరాష్ట్రం ఒరిస్సా రద్దుచేస్తున్నది. కొంతవరకు డి. యమ్. కె. ప్రభుత్వంకూడ 10 ఎకరాల లోపువరకు శిస్తు రద్దుచేయడానికి చర్యలు తీసుకొంటున్నారని వింటున్నాము. అక్కడ మైసూరులో నిజలింగప్పగారు మళ్లీ వచ్చారు. వారి లోగడ వాగ్దానాల ప్రకారం రద్దుచేయక తప్పదు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉండిన తిమ్మారెడ్డిగారు యీనాడు మంత్రిగా వచ్చిన తరువాత యింకా భూమిశిస్తు ఉండాలండీ దేశంలో ! ఆయన 'రైతులు' 'రైతులు' అని రంగాగారి కంఠశోష,

ఎక్కువగా రైతులపాట పాడుతూంటారు. ఆయన ఇప్పుడు మంత్రి అయిన తరువాత రైతులమీద యింకా పన్నులు ఉండటం న్యాయమా? శిస్తులు ఉంటే ఇంకా మంత్రిగా ఉండగలడా? నేను మనవి చేసేది ఇది సీరియస్ విషయం; తమాషాకు చెప్పింది కాదు. ఆలోచించండి. కోర్టు నిర్ణయాలు గౌరవించి అమలు జరుపకపోతే న్యాయస్థానాల తీర్పుకు మర్యాద ఏమి ఉంటుంది? అమలు పరుస్తున్నామని వాఖ్యానం చెప్పవచ్చును. తప్పని సరిగా మళ్లీ వాఖ్యానానికి వెళ్లుతాము. విడిచిపెట్టును; దీని అంతు చూడ దలచుకున్నామని మనవి చేస్తున్నాను. లోగడ దీనిని గురించి సత్యాగ్రహం సాగుతున్న రోజులలో చైనా వారి దురాక్రమణ వచ్చినందువలన దేశంలో సత్యాగ్రహ పరిస్థితులుండటం బాగుండదని వదులుకున్నా స్వతంత్రపార్టీ పక్షంగా విడిచిపెట్టలేదు. రైతులు న్యాయం సాధించాలని కోర్టులో 6 వేల మంది రైతులు వ్యాజ్యం వేశారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :— అచ్చన్నగారు మాట్లాడుతూ— నన్ను రెండుసార్లు కోట్ చేశారు. నేను స్వతంత్రపార్టీ మనస్తత్వంతో ఆ సూచనలు చేయలేదు. వాస్తవపరిస్థితులు చెప్పాను. భూమిశిస్తు రద్దు చేస్తే 20 కోట్లు పోతుంది. ఈ 20 కోట్లు పూడ్చే మార్గం నిర్మాణాత్మకంగా అచ్చన్న గారు సూచించిఉంటే, బాగుంటుంది,

